Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 128 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శుక్రవారం 16-05-2025 పేజీలు :12 వెల : 2/-

# పాక్ నుంచి అణ్వాయుధాలను స్వాధీనం చేసుకోవలసిందే

## అంతర్జాతీయ అణుశక్తి సంస్థను కోరిన రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్



శ్రీనగర్ -బాధ్యాతారాహిత్యంగా ఉండే పాకిస్థాన్ వద్ద ఉన్న అణ్వాయుధాలు భద్రంగా ఉన్నాయా..? అని కేంద్ర రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రపంచాన్ని ప్రశ్నించారు. అంతర్జాతీయ అణుశక్తి సంస్థ పాక్ నుంచి అణ్వాయుధాలను తీసుకొని పర్యవేక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. నేటి ఉదయం జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్‌లో రాజ్ నాథ్ పర్యటించారు. ఆయనకు ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది స్వాగతం పలికారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత దళాలు నిర్వహించిన "ఆపరేషన్ సిందూర్" అనంతరం ఆయన చేపట్టిన తొలి పర్యటన ఇది. ఈ పర్యటనలో రక్షణ మంత్రి భారత సాయుధ దళాల సిద్ధతను సమీక్షించారు. పాక్ సరిహద్దుల్లో పడిన షెల్స్‌ను పరిశీలించారు. అనంతరం శ్రీనగర్ లోని ఆర్మీ 15 కార్ప్స్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి జవాన్లతో ముచ్చటించారు.ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఉగ్ర శిబిరాలు ఎక్కడ ఉన్నా నాశనం చేస్తామని చెప్పారు. టెర్రరిస్టులతో పోరాడి ప్రాణత్యాగాలు చేసిన జవాన్లకు శిరస్సు వంచి నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ అనేది కేవలం ఒక పేరు మాత్రమే కాదని.. అదొక కమిట్మెంట్ అని పేర్కొన్నారు.



# పుష్కర స్నానంతో మహా పుణ్యం : సీఎం రేవంత్ రెడ్డి

- రూ.200 కోట్లతో కాళేశ్వరం పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి
- ప్రకృతి ఆశీర్వాదంగా గోదావరి నది
- గోదావరి పుష్కరాల వరకు మాస్టర్ ప్లాన్ అమలు చేస్తా..

**భూపాలపల్లి :** పుష్కరాల లో పుణ్య స్నానం చేస్తే పుణ్యం లభిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సరస్వతి పుష్కరాలకు 4.12 నిమిషాలకు కాళేశ్వరం విచ్చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన టెంట్ సిటీని పరిశీలించారు.జ్ఞాన సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాటు చేరిన 17 అడుగుల ఏక శిలా సరస్వతి మాతా విగ్రహాన్ని ఆవిష్కరించి సరస్వతి ఘాట్ ను ప్రజలకు అంకితం చేశారు. అనంతరం అంతర్వాహిని సరస్వతి నదిలో పుష్కర స్నానం ఆచరించి కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని, శుభానందదేవిని, ప్రౌఢ సరస్వతి మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనతరం సరస్వతి ఘాట్ లో పుష్కరాలపై భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నా హయంలో ఇలాంటి గొప్ప కార్యక్రమం నిర్వహించడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.రాష్ట్రంలో అయినా, దేశంలో అయిన నదులను పూజించడం మన సంస్కృతి, సంప్రదాయమని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని కోరడం జరిగిందని, మంథని

మిగతా 2లో



# అప్పటి వరకు.. పాక్ కు నీళ్లు బంద్: జైశంకర్

న్యూఢిల్లీ: సింధూ జలాల నిలిపివేతపై యథాతథస్థితి కొనసాగుతుందని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ చెప్పారు. భారత్-పాక్ మధ్య సమస్యల పరిష్కారానికి థర్డ్‌పార్టీ జోక్యం అవసరంలేదని ఆయన అన్నారు.ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని ఆపే వరకు సింధూ నదీజలాల ఒప్పందం రద్దు కొనసాగుతుందన్నారు. కాల్పుల విరమణ ఎవరు కోరుకున్నారో అందరికి తెలుసన్నారు. భారత్ కేవలం పీవోకే, టెర్రరిజం గురించి మాత్రమే మాట్లాడుతోందని తెలిపారు. పాక్ ఉగ్రవాదులను భారత్‌కు అప్పగించాల్సిందేనని.. టెర్రర్ క్యాంప్స్‌ను మూసివేయాల్సిందేనని అయన చెప్పారు. పాకిస్తాన్‌తో భవిష్యత్తులో జరిగే ఏ ఒప్పందమైనా ఉగ్రవాదంపై చర్చలకే పరిమితం అవుతుందని జై శంకర్ అన్నారు. "పాకిస్తాన్‌తో మా సంబంధాలు, వ్యవహారాలు పూర్తిగా ద్వైపాక్షికంగా ఉంటాయి. అది సంవత్సరాలుగా జాతీయ ఏకాభిప్రాయం.. దానిలో ఎటువంటి మార్పు లేదు. పాకిస్తాన్‌తో చర్చలు ఉగ్రవాదంపై మాత్రమే ఉంటాయని ప్రధానమంత్రి చాలా స్పష్టంగా చెప్పారు" అని ఆయన అన్నారు.



# భారత్‌పై దాడి చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

దేశంలో గత యూపీఏ హయాంలో ఉగ్రవాద కార్యకలాపాలు అనేకంగా జరిగాయని, అప్పుడు సంఘటనలు జరిగినప్పుడు కేవలం సంతాపాలు ప్రకటించి మరిచిపోయే వారని కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రధానిగా మోడీ అధికారం చేపట్టిన తరువాత భారత సైన్యం పాకిస్తాన్ ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసి, ఐఎస్ఐ నెట్‌వర్క్‌ను అంతం చేసి నూతన అధ్యాయానికి నాంది పలికిందన్నా రు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మహిళా మోర్చా సమావేశంలో మాట్లాడుతూ భారత్‌పై దాడి చేస్తే తాము క్యాండిల్ లైట్స్ వెలిగిం చం, బ్రహ్మోస్ ప్రయోగిస్తాం అనే ధైర్యాన్ని కనబర్చారని, పుల్వామా తర్వాత ఎయిర్ స్ట్రైక్స్, పఠాన్ కో ట్ తర్వాత సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించారని చె ప్పారు.పహల్గామ్లో భార్యల కళ్లముందే భర్తలను ఉగ్రవాదులు క్రూరంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పాకిస్తాన్ ఉగ్రవాద చర్యలను ప్రో త్సహించినా, భారత సౌభ్రాతృత్వాన్ని దెబ్బతీసే ప్ర యత్నం చేసినా ఊరుకునే ప్రసక్తేలేదని స్పష్టం చే శారు. ఈనెల 17న ట్యాంక్ బండ్‌పై నిర్వహించే తి ంగా ర్యాలీలో ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా పాల్గొనాలని కోరారు. ర్యాలీని విజయవంతం చేయడానికి మహిళా మోర్చా ఆధ్వర్యంలో స్వయం సహాయక బృందాలు, ఎన్జీవోలు, అన్ని వర్గాల

మిగతా 2లో

# జవాన్ పూర్ణం కుమార్ కు చిత్ర హింసలు



పాక్ దుశ్చర్యలపై ఆర్మీ నోట్ విడుదల

21 రోజుల పాటు చిత్ర హింసలు పెట్టినట్లు వెల్లడి

నిద్రపోనివ్వకుండా మాటల యుద్ధం

భోజన సమయంలో మినహా కళ్లకు గంతలు విప్పని వైనం



# టర్కీలో 5.2 తీవ్రతతో భారీ భూకంపం

# దక్షిణ గాజా నగరంపై వైమానిక దాడులు: 54 మంది మృతి



దక్షిణ గాజా నగరం ఖాన్ యూనిస్‌పై వరుసగా రెండో రోజు రాత్రిపూట కూడా అనేక వైమానిక దాడులు జరగడంతో 54 మంది మరణించారు. ఖాన్ యూనిస్‌లో అసోసియేటెడ్ ప్రెస్ కెమరామ్యాన్ గణించినదాన్ని బట్టి గురువారం రాత్రి 10 వైమానిక దాడులు జరిగాయి. మృతుల భౌతిక కాయాలను నగరంలోని నాస్సర్ హాస్పిటల్‌కు తరలించారు. మరణించిన వారిలో ఖతార్ టెలివిజన్ నెట్‌వర్క్ 'అల్ అరబీ టివి'కి పనిచేస్తున్న జర్నలిస్టు కూడా ఉన్నారు. ఖాన్ యూనిస్‌పై జరిగిన వైమానిక దాడిలో జర్నలిస్ట్ హసన్ సమూర్ సహా ఆయన కుటుంబ సభ్యులు 11 మంది చనిపోయారు.

# పుష్కర స్నానంతో మహా పుణ్యం : సీఎం రేవంత్ రెడ్డి

నియోజకవర్గానికి పెద్ద చరిత్ర ఉన్నదని తెలిపారు. దేశ ఆర్థికాభివృద్ధికి ఆద్యుడు పివి నరసింహారావు మంథని వాసి అన్నారు.ప్రపంచంలో మన దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేసిన పీవీ నరసింహారావు మంథని బిడ్డ, తదుపరి శ్రీపాదరావు ప్రాతినిధ్యం వహించారని అన్నారు. శ్రీపాద రావు సభను ఎంతో హుందాగా నడిపించారని తెలిపారు. రాష్ట్రంలో లక్షల కోట్లు విదేశీ, స్వదేశీ పెట్టు బడులను పెట్టించడం, ప్రైవేట్ రంగంలో వేల కోట్ల పెట్టు బడులను తేవడం రాష్ట్రం అభివృద్ధిలో శ్రీధర్ బాబు కృషి చాలా గొప్పదని అన్నారు.మంథని నియోజక వర్గ అభివృద్ధికి.నిరంతరం కష్ట పడే శ్రీధర్ బాబును ప్రజలే కాపాడు కోవాలన్నారు. ఆయన సేవలు రాష్ట్రం యావత్తు అవసరమని, ఆయన నియోజకవర్గ అభివృద్ధి కి తక్కువ సమయం కేటాయింపు చేసి రాష్ట్ర అభివృద్ధికి ఎక్కువ సమయం కేటాయించాలని తెలిపారు. శ్రీధర్ బాబు రోజుకు 18 గంటలు పని చేస్తున్నారని కొనియాడారు. కాళేశ్వరం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ చేయాలని మంత్రి కోరారని, కానీ రూ.100 కోట్లు కావాలని అడిగారని తాను రూ.200.కోట్లు ఇస్తానని ప్రముఖ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.రాష్ట్రంలోనే కాళేశ్వరాన్ని గొప్పగా అభివృద్ధి చేయాడానికి వంద కాదు, రెండు వందల కోట్లు కేటాయించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తా అన్నారు. గోదావరి, కృష్ణా పుష్కరాలను, సమ్మక్క సారాలమ్మ జాతరను ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున గ్రీన్ ఛానల్ లో నిధులు విడుదల చేస్తా అన్నారు.రూ.200 కోట్లతో కాళేశ్వర క్షేత్రాన్ని అభివృ ద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మహాదేవపూర్ మండలంలోని త్రి వేణి సంగమం కాళేశ్వర క్షేత్రంలో సరస్వతి పుష్కరాల సంబధిత కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా త్రివేణి సం గమం వద్ద నూతనంగా నిర్మించిన 17 అడుగుల ఏకశిల సరస్వతీ మాత విగ్రహాన్ని ఆవిష్కరించారు.అనంతరం సంగమంలో మం త్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండాసురేఖ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తో కలిసి పుణ్యస్నానం ఆచరించారు. ఆ త ర్వాత కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయానికి చేరుకోగా ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగ తం పలికారు.ఆలయన్ని ద ర్శించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు ని ర్వహించారు.అనంతరం సరస్వతి ఘట్ వద్ద ఏర్పా టు చేసిన సమావేశంలో సిఎం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల సంస్కృతిని, సం ప్రదాయాలను కాపాడుకుంటూ, భవిష్యత్తు తరాలకు అందించడమే ప్రభుత్వ లక్షమని అన్నారు. పుష్కరాలకు

వచ్చే భక్తులకు దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఆధ్వర్యంలో, జిల్లా యంత్రాంగం సహాయంతో బ్రహ్మాండంగా ఏర్పాట్లు చేశారని అన్నారు. మన వారు దేవాలయాలను, నదులను దేవతులుగా భావించడం మనం చూస్తాన్నామని అన్నారు. రాబోయే మూడేళ్లల్లో గోదావరి, కృష్ణా, ప్రాణహిత, సమ్మక్క సారక్క జాతరలు తన హయాంలోనే రానుండడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. వాటికి పునాదిగానే ఈ సరస్వతి పుష్కర ఏర్పాట్లను ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. మ్రంతి శ్రీధర్‌బాబు కోరినట్లుగా కాళేశ్వర క్షేత్రాన్ని ఒక పర్యాటక కేంద్రంగా, ఆదర్శప్రాంతగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. మంథని ప్రాంతానికి ఒక చరిత్ర ఉందని, దేశ ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి దేశ ఆర్థిక వ్యవస్థను ముందు వరుసలో ఉంచిన పివి నరసింహారావు ఈ ప్రాంతవాడు కావడం, అనంతరం ఆయన వారసత్వాన్ని శ్రీపాదరావు తీసుకొని స్పీకర్‌గా మంథని ప్రాంత అభవృద్ధికి తోడ్పడ్డారని, మూడో వారసునిగా శ్రీధర్‌బాబు మంథని ప్రాంతమే కాకుండా రాష్ట్రం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. పలు దేశాల నుండి పెట్టుబడులు తెచ్చి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ యువతకు లక్ష ఉద్యోగాల కల్పనే లక్షంగా పనిచేస్తున్నారని అన్నారు. శ్రీధర్‌బాబుకు మంథనివాసులు రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడే విధంగా సమయం ఇవ్వాలని కోరారు. కాళేశ్వరంలో త్రివేణి సంగమం ఉండడం ప్రకృతి వరంగా భావించాలని అన్నారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు మాస్టర్ ప్లాన్ వేసి గ్రీన్ చానల్ నుండి నిధులు మంజూరు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎలు సత్యనారాయణరావు, మక్కాన్‌సింగ్, కెఆర్ నాగరాజు, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్రామ్, కలెక్టర్ రాహుల్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

# పాక్ నుంచి అణ్వాయుధాలను స్వాధీనం చేసుకోవలసిందే

భారత్ పై ఉగ్రదాడి జరిగితే.. దానిని యుద్ధ చర్యగానే పరిగణిస్తామన్నారు. మన దళాలు అద్భుతంగా పోరాడుతున్నాయని పేర్కొన్నారు. ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా వారి మధ్య ఉన్నందుకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి మృతులకు ఆయన నివాళులర్పించారు. ఉగ్రవాద పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమర జవాన్లకు నేను వందనం చేస్తున్నానని అన్నారు..

పహల్గాం దాడిలో ప్రాణాలు కోల్పోయిన పౌరులకూ నివాళులు అర్పిస్తున్నానని అంటూ గాయపడిన జవాన్లు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని అన్నారు. అలాగే ఆపరేషన్ సిందూర్‌ను “భారత వైమానిక దళాల అతిపెద్ద ప్రతీకార చర్య”గా అభివర్ణించిన రాజనాథ్ సింగ్, ఉగ్రవాదాన్ని నివారించేందుకు అవసరమైతే ఏ స్థాయికైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఉగ్రవాదులను అక్కడ అడ్డుకోవాలంటే పాకిస్తాన్ ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడం ఆపాలని ఆయన పేర్కొన్నారు.

# భారత్‌పై దాడి చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

ప్రజలు చైతన్యవంతంగా పాల్గొనేలా పనిచేయాలని సూచించారు. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మాభిమానం తాకట్టుపెట్టారుతెలంగాణ ఆడపడుచులతో విదేశీ వనితల కాళ్లు క డిగించడంపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్య క్తం చేశారు. ప్రపంచదేశాల ముందు తెలంగాణ ఆ త్మగౌరవాన్ని పెంచాల్సింది పోయి వారి ముందు మన ఆత్మాభిమానాన్ని తాకట్టుపెట్టేట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. విదేశీ వనితల కాళ్లను తెలంగాణ మహిళలతో, దళిత, గి రిజన యువతులతో కడిగించడం రేవంత్ రెడ్డి ప్ర భుత్వం అహంకారానికి నిదర్శనమని మండి ప డ్డా రు. ప్రజల గౌరవాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్య త అని, దీనికి విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్య వహరించడాన్ని తెలంగాణ బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందని చెప్పారు. ఇందుకు సోనియా, రాహుల్ గాంధీలతోపాటుగా రేవంత్ రెడ్డి భారతీయ మహిళలకు, తెలంగాణ మహిళా సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# సౌర గిరిజల వికాసానికి రూ.12,600 కోట్లు

హైదరాబాద్: ఆర్‌ఓఎఫ్‌ఆర్ హక్కులు పత్రాలు పొందిన గిరిజన రైతుల ఆర్థిక అభివృద్ధి, జీవన ప్రమాణాలు పెంచడానికి ఇందిర సౌర గిరిజల వికాసం పథకం జీవో విడుదలైంది. ఈ పథకానికి రూ. 12,600 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యా యి. అచ్చంపేట నియోజకవర్గం, అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో ఈనెల 18న సిఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ హక్కు పత్రాలు పొంది ఉన్న 2.10 లక్షల మంది రైతులకు ఐదు సంవత్సరాల్లో ఆరు లక్షల ఎకరాలకు సౌర విద్యుత్ ద్వారా సాగునీరు అందించే విధంగా పథకం రూపకల్పన చేశారు. యూపీఏ ప్రభుత్వం 2006లో తీసుకువచ్చిన ఆర్‌ఓఎఫ్‌ఆర్ చట్టం ప్రకారంగా తెలంగాణలో హక్కు పత్రాలు పొందిన గిరిజన రైతుల ఆర్థిక జీవన ప్రమాణాలు పెంచడానికి ప్రజా ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని రూపకల్పన చేసింది. ఈ పథకానికి సంబంధిం చి గురువారం గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ డాక్టర్ ఏ శరత్ జీవో విడుదల చేశారు.2006 సంవత్సరంలో వచ్చి న ఈ చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ఆర్ ఓ ఎఫ్ ఆ ర్ హక్కు పత్రాలు పొంది ఉన్న 2.10 లక్షల మంది రైతులకు ఐదు సంవత్సరాలలో ఆరు లక్షల ఎకరాలకు సౌర విద్యుత్ ద్వారా సాగునీరు అందించేందుకు రూపకల్పన చేసిన ఈ పథకానికి 12,600 కోట్ల రూపాయలు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజా ప్రభుత్వం అ త్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఈ పథకాన్ని ఈ నెల 18న అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో సిఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమం త్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించడానికి గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏ ర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా పర్యవేక్షణలో ఈ పథకం ప్రారంభోత్సవానికి సంబంధించిన ఏర్పాట్ల పనులను అధికారులు శరవేగంగా నిర్వహిస్తున్నారు. 2006 సంవత్సరంలో యూపీఏ ప్రభుత్వం ఆర్ ఓ ఎఫ్ ఆర్ యాక్టు తీసుకొచ్చిం ది.ఈ చట్టం ప్రకారం రాష్ట్రంలో ఆరు లక్షల 69 వేల ఎకరాలకు పట్టాలు ఇచ్చారు. గత దశాబ్ద కాలం అధికారం లో ఉన్న గత పాలకులు గిరిజన రైతులుకు సాగునీరు అందించడం, మంచి పంటలు పండించడానికి తగిన స హాయం చేయడానికి ఎలాంటి పథకాన్ని తీసుకురాలేదు. ఇందిరమ్మ రాజ్యంలో అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభు త్వం అడవిలో పుట్టి అడివిలో పెరిగి అడవినే జీవనాధా రం చేసుకుని బతుకుతున్న గిరిజనుల ఆర్థిక జీవన ప్రమాణాలు పెంచడానికి ఆలోచన చేసి ఆర్‌ఓఎఫ్‌ఆర్ చట్టం ద్వారా భూ పట్టాలు ఇచ్చిన గిరిజన రైతులు పంటలు పండించుకోవడానికి ఇందిరా సౌర గిరి జిల్లా వికాసం కొత్త పథకాన్ని తీసుకొచ్చింది. సౌర శక్తి విద్యుత్ సౌకర్యం అందించడంతో పాటు డ్రిప్ ఇరిగేషన్ ఉద్యాన వన పంటలకు కావలసిన మొక్కలు ఇవ్వడం, ఆ పంటల నుండి ఆ దాయం వచ్చేంత వరకు అదనపు ఆదాయం కల్పించడానికి అంతర పంటలకు సౌకర్యం కల్పిస్తూ గిరిజనుల ఉ న్నతి కోసం ప్రజా ప్రభుత్వం బాటలు వేస్తున్నది.సమగ్ర భూ అభివృద్ధి పనులు, డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ఉద్యానవన పంటలకు తోడ్పాటు ఇచ్చి తద్వారా గిరిజన రైతుల ఆర్థిక జీవన ప్రమాణాలు పెంచాలని 2006 సంవత్సరంలో తీ సుకొచ్చిన ఆర్‌ఓఎఫ్ ఆర్ చట్టంలో పేర్కొన్నప్పటికీ దేశంలోని గిరిజన ప్రాంతాలు కలిగిన రాష్ట్రాల్లో భూములపై హక్కు పత్రాలు ఇచ్చాయే తప్ప, ఏ రాష్ట్రంలో కూడా సా గునీటి వసతి కల్పించే విధంగా పథకాలను తీసుకురాలే దు. కానీ మొట్ట మొదటి సారిగా దేశంలోని తెలంగాణ ప్రభుత్వం ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టంలో పేర్కొన్న విధంగా ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రవేశ పెడుతూ దేశానికి రోల్ మోడల్ గా నిలవనుంది.తెలంగాణ ప్రభుత్వం ఆర్‌ఓఎఫ్‌ఆర్ చట్టం,2006 ప్రకా రం, 2,30,735 గిరిజనులకు అటవీ భూములపై హక్కులను గుర్తించి, 6.69 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అ టవీ భూమిపై యాజమాన్యపు హక్కులు సంక్రమింపజే స్తూ ఆర్‌ఓఎఫ్‌ఆర్ హక్కు పత్రాలను జారీ చేసింది. ఇప్పటివరకు, 23,886 ఎస్‌టి రైతులకు చెందిన 69,039 ఎ కరాల భూమికి వివిద పథకాల కింద రూ.141.57 కోట్ల వ్యయంతో నీటిపారుదల సౌకర్యాన్ని కల్పించడం జరిగిం ది. విద్యుత్తు సంబంధిత అంశాలపై అటవీ శాఖ అభ్యంతరాల వలన 2,10,000 ఎస్టీ రైతులకు సంబంధించిన మి గిలిన 6.00 లక్షల ఎకరాలు నీటిపారుదల సౌకర్యం, ప్రాథమిక సౌకర్యాలు, జీవనోపాధి చర్యలు చేపట్టలేదు.

10.01.2025 తేదీన జరిగిన సమావేశంలో ముఖ్యమం త్రి ప్రత్యేక పథకం కింద 100శాతం గ్రాంట్‌తో ఆర్‌ఓఎఫ్‌ఆర్ భూములను కలిగి ఉన్న గిరిజన రైతులకు సోలార్ పంపు సెట్‌లను అందించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీని ప్రకారం 2,10,000 మంది గిరిజన రైతులకు చెందిన 6.00 లక్షల ఎకరాల ఆ ర్‌ఓఎఫ్‌ఆర్ చభూములు, అటవీ ప్రాంతంలోని నాన్ ఆర్‌ఓఎఫ్‌ఆర్ భూములు సమగ్ర భూ అభివృద్ధి కొరకు ఆఫ్-గ్రిడ్ ఆధారిత నీటిపారుదల సౌకర్యం ఎస్‌టిఎస్ఎఫ్ కింద యూనిట్ ఖర్చుతో రూ.12,600 కోట్ల మొత్తం బడ్జెట్ వ్యయంతో చేపట్టుట కొరకు ఇందిర సౌర గిరి జల వికాసం పథకం రూపొందించారు.

తెలంగాణలో ఐదు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. వర్షాల నేపథ్యంలో రాగల మూడురోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా ఉండే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వడగండ్ల వానలు పడే అవకాశం ఉందని తెలిపింది. నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, యాదాద్రి భువనగిరి, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో ఈదురుగాలులతో వానలు పడుతాయని చెప్పింది.ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. బుధవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు పడే సూచనలున్నాయని పేర్కొంది. మంచిర్యాల, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. 16న నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కొనసాగుతాయని హెచ్చరించింది.

## ఎన్‌కౌంటర్ లో ముగ్గురు ఉగ్రవాదులు హతం



జమ్మూకశ్మీర్‌లోని పుల్వామాలో గురువారం భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారని పోలీసు అధికారులు తెలిపారు. అవంతిపొరకు చెందిన థ్రాల్ ప్రాంతంలోని నదిర్‌లో ఈ ఎన్‌కౌటర్ మొదలయిందని, భద్రతాబలగాలు, పోలీసులు తమ విద్యుక్త ధర్మం నిర్వహిస్తున్నారని కశ్మీర్ జోన్ పోలీస్ ‘ఎక్స్’ పోస్ట్‌లో పేర్కొంది. గత 48 గంటల్లో ఇది రెండో ఎన్‌కౌంటర్. నేటి ఉదయం థ్రాల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్ దృశ్యాలను డ్రోన్ చిత్రీకరించింది. అది ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్ అయింది. భద్రతా దళాలు జైషే ముహమ్మద్ సంస్థకు చెందిన ముగ్గురు ఉగ్రవాదులను చుట్టుముట్టి హతమార్చాయి.ఉగ్రవాదులు నదిర్ గ్రామంలో నకినట్టు సమాచారం అందడంతో భద్రతా దళాలు నిరంధ తనిఖీలు చేపట్టాయి. అప్పుడు ఉగ్రవాదులు కాల్పులు మొదలుపెట్టడంతో ఎన్‌కౌంటర్ మొదలయింది. హతమైన ఉగ్రవాదులను ఆసిఫ్ అహ్మద్ షేక్, అమీర్ నజీర్ వనీ, యావర్ అహ్మద్ భట్‌గా గుర్తించారు. వీరంతా జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా ప్రాంతానికి చెందిన వారే. నిన్న దక్షిణ కశ్మీర్‌లోని షోపియన్ జిల్లాలో జరిగిన ఆపరేషన్‌లో ఇద్దరు లష్కరే ఉగ్రవాదులను మట్టుబెట్టారు.

## చెట్లు పెంచకపోతే జైలుకే



హైదరాబాద్: కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ సందర్భం గా సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృ త్వంలోని ధర్మాసనం ఘాటు వ్యాఖ్య లు చేసింది. పర్యావరణ అనుమతు లు తీసుకున్నారా? లేదా? చెప్పాలని జస్టిస్ బిఆర్ గవాయ్ రాష్ట్ర ప్రభుత్వా న్ని ప్రశ్నించారు. లాంగ్ వీకెండ్ చూ సి చెట్లను ఎందుకు నరికివేశారని ధర్మాస నం మరోసారి ప్రశ్నించింది. నష్టాన్ని పూడ్చేందుకు తీసుకునే చర్యలను స్పష్టంగా చెప్పాలని న్యాయస్థానం పేర్కొంది. ఈ సం దర్భంగా సు ప్రీంకోర్టు మార్గదర్శకాలకు ఏమాత్రం విరుద్ధం గా వ్యవహరించినా ఊరుకునేది లేదని ధర్మాస నం హెచ్చరించింది. అలాగే పర్యావరణానికి జరిగే నష్టాన్ని పూడ్చే చర్య లు చేపట్టకపోతే సిఎస్ సహా కార్యదర్శులు జైలుకు పోవాల్సి ఉంటుందని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది.కాగా కేంద్ర సాధికారిక సంస్థ (సిఇసి) దాఖలు చే సిన అఫిడవిట్‌పై కౌంట ర్ వేసేందుకు కొంత సమయం కావాలని తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టును కోరింది. దీంతో జులై 23వ తేదీలోపు గతంలో ఉన్నట్లుగా అక్కడ పర్యావరణాన్ని పునరుద్ధరించాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంటూ తదుపరి విచారణ జులై 23వ తేదీకి వాయిదా వేసింది. అలాగే వి ద్యార్థులపై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చే సిన కేసులను ఉపసంహరించుకోవాలంటూ దాఖలైన ఐఎను సుప్రీంకోర్టు త్రోసిపుచ్చింది. ఆ విషయంలో ప్రత్యే కంగా మరో పిటీషన్ ను దాఖలు చేయాలని, ఈ కేసులో కలప కూ దదని ధర్మాసనం స్పష్టం చేసింది. గత విచారణ సందర్భంగా పర్యావరణ వన్య ప్రాణుల రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చె బుతూ నాలుగు వారాల్లోగా అఫిడవిట్ దాఖ లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వా నికి సుప్రీంకోర్టు ఆదేశించింది. అప్పటివరకు యధాస్థితి కొనసాగించాలని పేర్కొంది. ఈలోగా ఒక్క చెట్టు కూడా నరకడానికి ఒప్పుకో మని స్ప ష్టం చేసింది. గత విచారణ సందర్భంగా వం దల ఎకరాలను ఎలా పునరుద్ధరణ చేస్తారో చెప్పాలంది.ఈ క్రమంలో గత విచారణ సం దర్భంగా కంచ గచ్చిబౌలి భూముల గురించి సుప్రీం కోర్టుకు సిఇసి మధ్యంతర నివేదికను అందజేసింది. కాగా సిజెఐగా జస్టిస్ గవాయ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి కేసు ఇదే. విచారణ ప్రారంభంలోనే వివరాలను పరిశీలించిన సిజెఐ తెలంగాణ ప్రభుత్వంపై ఘా టు వ్యాఖ్యలు చేశారు. ఇష్టానుసా రంగా డజన్ల కొద్దీ బుల్డోజర్‌లతో చెట్లు తొలగించేందుకు వినియోగించారని, ఇదంతా ముం ద స్తు పథకం ప్రకారమే చేసినట్టుగా ఉందని ఆ గ్రహం వ్యక్తం చేశా రు. పర్యావరణ అనుమతులు తీసుకున్నారా?లేదా? అన్నది స్ప ష్టం చేయాలన్నారు. జరిగిననష్టాన్ని పూ డ్చేందుకు తీసుకునే చర్యలను స్పష్టంగా చె ప్పాలని జస్టిస్ గవాయ్ అన్నారు. కాగా కం చ గ చ్చిబౌలి భూముల్లో ప్రస్తుతం ఎలాంటి పను లు జరగడం లేదని ప్రభుత్వం తరపు న్యాయవాది సింఘ్వీ కోర్టుకు వెల్లడించారు.

## జవాన్ పూర్ణం కుమార్ కు చిత్ర హింసలు

న్యూఢిల్లీ %-% పంజాబ్ సమీపంలోని అంతర్జాతీయ సరిహద్దు వద్ద పొరపాటున పాకిస్థాన్ భూభాగంలోకి ప్రవేశించిన భారత సరిహద్దు భద్రతా దళానికి (బీఎస్ఎఫ్) చెందిన జవాన్ పూర్ణమ్ కుమార్ షా పాక్ సైనికుల చేతిలో చిత్రహింసలకు గురైన విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. 21 రోజుల పాటు పాక్ నిర్బంధంలో ఉన్న ఆయనను ఎట్టకేలకు భారత అధికారులకు అప్పగించారు. పాకిస్థాన్ అధికారులు జవాన్ కుమార్ షాను అదుపులోకి తీసుకున్న తర్వాత అత్యంత దారుణంగా వ్యవహరించినట్లు ఆర్మీ ఒక ప్రకటన విడుదల చేసింది.. నిర్బంధంలో ఉన్నన్ని రోజులు ఆయన కళ్లకు గంతలు కట్టి ఉంచారని, నిద్రపోనివ్వకుండా తీవ్రంగా ఇబ్బంది పెట్టారని తెలిపింది. అంతేకాకుండా పాక్ అధికారులు ఆయనను తరచూ మాటలతో దూషిస్తూ, మానసికంగా వేధించినట్లు పేర్కొంది. అలాగే మన దేశ రహస్యాల కోసం అతడిపై పలు రకాలుగా వత్తిళ్లు తెచ్చారని పేర్కొంది.. అలాగే పూర్ణమ్ కుమార్ ను హింసించిన వారంతా సివిల్ డ్రస్ లో ఉన్నారని కూడా వెల్లడించింది.. బందీగా చిక్కిన సైనికుడు పట్ల పాక్ అమానుషంగా ప్రవర్తించిందని, దీనిపై పాక్ ను ప్రశ్నిస్తామని ఆర్మీ పేర్కొంది. సాధారణంగా యుద్ధ ఖైదీల విషయంలో కూడా అంతర్జాతీయ నిబంధనలను పాటించాల్సి ఉండగా పొరపాటున సరిహద్దు దాటిన జవాన్ పట్ల ఇంతటి కఠినంగా ప్రవర్తించడం గమనార్హం. ఈ ఘటనపై ఉన్నతాధికారులు తదుపరి చర్యలకు సిద్దమవుతున్నారు.ద

## ప్రియుడితో కలిసి మాజీ జవాన్ ను చంపిన భార్య.. శరీరాన్ని 6 ముక్కలుగా నరికి..



ప్రియుడితో కలిసి మాజీ సైనికుడైన తన భర్తను హత్య చేసింది ఓ భార్య. ఆ తర్వాత పోలీసులకు దొరకకుండా తప్పించుకునేందుకు భర్త మృతదేహాన్ని 6 ముక్కలుగా నరికి.. ఆ భాగాలను వేర్వేరు ప్రదేశాల్లో పడేసింది. ఈ దారుణ సంఘటన ఉత్తరప్రదేశ్ లో చోటుచేసుకుంది. ఈ కేసులో భార్య, ఆమె ప్రియుడితోపాటు వారికి సహకరించిన మరో ఇద్దరిని యూపి పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన ప్రకారం.. నిందితురాలు మాయా దేవి అనే 50 ఏళ్ల మహిళ బహదూర్‌పూర్ నివాసిస్తోంది. అయితే, ఆమె అనిల్ యాదవ్‌తో అక్రమ సంబంధం పెట్టుకుంది. దీంతో భారత సైన్యంలోని %దీ=రా% (బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్) విభాగంలో రిటైర్డ్ సిబ్బందిగా పనిచేసిన తన భర్త దేవేంద్ర కుమార్‌ను చంపడానికి కుట్ర పన్నింది. ప్రియుడితో కలిసి దారుణంగా హత్య చేసింది. ఆ తర్వాత శరీర భాగాలను ఆరు ముక్కలుగా నరికి పడేసింది. అనంతరం మే 10న పోలీస్ స్టేషన్‌లో తన భర్త తప్పిపోయినట్లు ఆమె ఫిర్యాదు చేసింది. బీహార్‌లోని బక్సర్ రైల్వే స్టేషన్ నుండి తన కుమార్తెను తీసుకురావడానికి వెళ్ళాడని, కానీ తిరిగి రాలేదని ఆరోపిస్తూ ఫిర్యాదు చేసింది. దీంతో దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు.. ముక్కులుగా నరికిన శరీర భాగాలను గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకున్న పోలీసులు.. మొండెంను దేవేంద్ర కుమార్‌తో సరిపోల్చారు. మొదట నరికిన అవయవాలు, రెండు రోజుల తర్వాత మొండెం సమీపంలోని బావిలో కనుగొన్నారు. తర్వాత మాయా దేవిని ప్రశ్నించగా అసలు విషయం బయటపడింది. ప్రియుడితో కలిసి హత్య చేసినట్లు ఒప్పుకుంది. భర్తను చంపి, అతని శరీరాన్ని ఆరు ముక్కలుగా చేసి, బలియా జిల్లాలోని ఒక నది ఒడ్డున వేర్వేరు ప్రదేశాలలో పడవేసినట్లు తెలిపింది. దీంతో వీరితోపాటు సహకరించిన మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసి విచారణ చేపట్టారు. దేవేంద్ర తలను ఘాఘరా నదిలో పడేసినట్లు నిందితులు అంగీకరించారని పోలీసులు తెలిపారు. దీంతో బాధితుడి తల ఇంకా కనిపించలేదని పోలీసులు చెప్పారు.

## టర్కీలో 5.2 తీవ్రతతో భారీ భూకంపం

టర్కీలో భారీ భూకంపం సంభవించింది. గురువారం రిక్టర్ స్కేలుపై 5.2 తీవ్రతతో భూకంపం సంభవించిందని అధికారులు వెల్లడించారు. టర్కీలోని సెంట్రల్ అనటోలియా ప్రాంతంలోని కోన్యా ప్రావిన్స్‌లో భూకంపం సంభవించినట్లు సమాచారం. భూకంపం కారణంగా ఇంకా ఎటువంటి ప్రాణనష్టం సంభవించలేదని సమాచారం. కాగా, బుధవారం తెల్లవారుజామున గ్రీస్‌లోని ఫ్రై సమీపంలో 6.1 తీవ్రతతో భూకంపం సంభవించింది. యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే ప్రకారం.. తెల్లవారుజామున 1:51 గంటలకు 78 కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించింది. ఈజిప్టులోని కైరో వరకు, అలాగే ఇజ్రాయెల్, లెబనాన్, టర్కీ, జోర్డాన్‌లలో కూడా ప్రకంపనలు సంభవించాయి., 2023 ఫిబ్రవరిలో టర్కీ, సిరియాలో భారీ భూకంపాలు సంభవించాయి. మొదటి భూకంపం 7.8 తీవ్రతతో నమోదైంది, తరువాత రెండవ భూకంపం 7.5 తీవ్రతతో సంభవించింది. ఈ భూకంపాల కారణంగా టర్కీలో 59,000 మంది, సిరియాలో 8,000 మంది మరణించారు.

## రసాయన ఎరువులు, పురుగుల మందుల వాడకం తగ్గించాలి : వ్యవసాయ శాస్త్రవేత్త శివ చరణ్



సత్యమేవ జయతే - ఆదిలాబాద్
ఆదిలాబాద్ : రసాయన ఎరువులు , పురుగు మందుల వాడకం తగ్గించాలని, శాస్త్రవేత్త డాక్టర్ శివ చరణ్ అన్నారు. వ్యవసాయ అధికారులు, శాస్త్ర వేత్తల సూచనల ప్రకారం యాజమాన్య పద్ధతులలో వ్యవసాయం చేసి తక్కువ ఖర్చులతో లాభాలు పొందాలని సూచించారు. రైతు ముంగిట శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో భాగంగా గురువారం చెప్రాల గ్రామంలో శాస్త్రవేత్తలు, రైతులతో కలిసి రైతు వేదికలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.
శాస్త్రవేత్త శివచరణ్ మాట్లాడుతూ ముఖ్యంగా రైతులు విచ్చల విడిగా రసాయన ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడి భూసారాన్ని తగ్గిస్తుండడం వల్ల జరుగుతున్న నష్టాన్ని తెలుసుకోవాలని కోరారు. విచ్చల విడిగా క్రిమి సంహారక మందులు వాడడం తో కూడా రైతులకు పెట్టుబడి పెరగడంతో పాటు నేల పైనా తీవ్ర ప్రభావం పడుతుందన్నారు.
భూ పరీక్షలు చేయించి వాటి ప్రకారం ఎరువులు, మందులు వాడితే పెట్టుబడి పెరుగుతుందని పేర్కొన్నారు. రైతులు విత్తనాలు కొనేటప్పుడు రసీదు తప్పకుండా తీసుకోవాలని, రసీదు సంబంధిత రైతు పేరుతోనే ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శాస్త్ర వేత్తలు డాక్టర్ రాజశేఖర్, శివచరణ్, బేల మండల వ్యవసాయ అధికారి సాయి తేజ, సీపీఎఫ్ స్వచ్ఛంద సంస్థ అధికారి సత్యం, వ్యవసాయ విస్తరణ అధికారులతో పాటు, చెప్రాల క్లస్టర్ రైతులు పాల్గొన్నారు.

## డిస్కం స్థాయిలో కరీంనగర్ సర్కిల్ కు మొదటి ర్యాంకు



సత్యమేవ జయతే - కరీంనగర్
కరీంనగర్ : ఉత్తర మండల విద్యుత్ పంపిణీ సంస్థ(ఎన్పీడీసీఎల్) సీఎండీ వరుణ్ రెడ్డి ఏప్రిల్ నెలకు గాను పనితీరులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులు, సిబ్బందికి ర్యాంకులు ప్రకటించారు. నిర్దేశిత పారామీటర్ల ఆధారంగా లక్ష్యాలను పూర్తి చేయడంతో కరీంనగర్ సర్కిల్ డిస్కం స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిందని ఎస్ఈ మేక రమేష్ బాబు తెలిపారు. క్షేత్ర స్థాయిలో వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు ఉద్యోగుల మధ్య స్నేహపూర్వక పోటీ తత్వాన్ని పెంచే లక్ష్యంతోనే అధికారులు, సిబ్బందికి "బెస్ట్ పెర్ఫార్ మెన్స్ ఆఫ్ ది మంత్" పేరిట సీఎండీ ర్యాంకులు ప్రకటిస్తున్నారని పేర్కొన్నారు. ఏప్రిల్ నెలకు గాను డిస్కం స్థాయిలో కరీంనగర్ సర్కిల్ ఎస్ఈ మేక రమేష్ బాబు మొదటి స్థానంలో నిలిచారు. అలాగే కరీంనగర్ టౌన్ డీఈ రాజం రెండో స్థానం, హుజూరాబాద్ డీఈ ఎస్ లక్ష్మారెడ్డి మూడో స్థానంలో నిలిచారు. ఉమ్మడి కరీంనగర్ సర్కిల్ స్థాయిలో కరీంనగర్ రూరల్ డీఈ ఎం తిరుపతి మొదటి ర్యాంకు సాధించారు. ఏడీఈ ల విభాగంలో (అర్బన్)లో కరీంనగర్ టౌన్-2 ఏడీఈ ఎం లావణ్య డిస్కం స్థాయిలో మొదటి, రూరల్ విభాగంలో హుజురాబాద్ ఏడీఈ పీ శ్రీనివాస్ రెండు, కరీంనగర్ రూరల్ ఏడీఈ జీ రఘు మూడు, అలుగునూరు ఏడీఈ జీ శ్రీనివాస్ నాలుగో ర్యాంక్ పొందారు.
ఏఈల విభాగంలో నుస్తులాపూర్ సెక్షన్ ఏఈ రజిత డిస్కం స్థాయిలో ఆరో ర్యాంకు సాధించగా ఆముదాలపల్లి సెక్షన్ ఏఈ రఘు తొమ్మిది, ఆచంపల్లి ఏఈ రాంమోహన్ పదో ర్యాంకు సాధించారు. అర్బన్ విభాగంలో హుజురాబాద్ టౌన్ ఏఈ శ్రీనివాస్ డిస్కం లెవెల్లో రెండు, కరీంనగర్ టౌన్-7 ఏఈ మల్లయ్య మూడు, రూరల్ ఈస్ట్ సెక్షన్ ఏఈ సవాయి నాయక్ నాలుగో స్థానంలో నిలిచారు. ఉమ్మడి కరీంనగర్ సర్కిల్ స్థాయిలో కరీంనగర్ టౌన్-4 ఏఈ భూమయ్య మొదటి, తాడికల్ సెక్షన్ ఏఈ సంపత్ రెడ్డి రెండో ర్యాంకు సాధించారని ఎస్ఈ తెలిపారు. డిస్కం స్థాయిలో కరీంనగర్ సర్కిల్ మొదటి ర్యాంక్ సాధించడంతో సంతోషం వ్యక్తం చేస్తూ డీఈ కే ఉపేందర్, ఎస్ఏవో రాజేంద్రప్రసాద్, పీవో బీ చంద్రయ్య, ఏడీఈ లావణ్య, మునీందర్, రమేష్ తదితరులు ఎస్ ఈ రమేష్ బాబుకు పుష్పచ్ఛం, పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా నాయకుడు విఠల్ గౌడ్ పిలుపు



సత్యమేవ జయతే - నిజామాబాద్
నిజామాబాద్ : నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 20న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు విఠల్ గౌడ్ కార్మికులకు పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె వాల్ పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా నాయకులు విట్టల్ గౌడ్ మాట్లాడుతూ 11 సంవత్సరాల నుండి బిజెపి ప్రభుత్వ పాలనలో కార్మిక చట్టాలను తుంగలో తొక్కేసిందన్నారు. బిజెపి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి అన్ని రకాల వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి పేద కార్మికుల పై భారం పడిందన్నారు. అన్ని రకాల వస్తువుల ధరలు పెరుగుతున్న కార్మికుల జీతాలు మాత్రం పెరగడం లేదని మండిపడ్డారు. కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా, కార్మిక వ్యతిరేక విధానాలను బిజెపి ప్రభుత్వం అవలంబిస్తుందన్నారు. కార్మికులకు పని గంటల పెంచడంపై వాటికి వ్యతిరేకంగా ఈనెల 20న జాతీయ కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా సమ్మె చేపట్టిందని ఈ సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ నాయకులు సాయిలు, వీరేశం, రాజు, గోపి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యపు రాశుల చుట్టూ తిరగాల్సిన వారు అందాల రాణుల చుట్టూ తిరుగుతున్నారు. ...







## ప్రభుత్వానికి అందాల పోటీలా మీద ఉన్న శ్రద్ధ రైతులపై లేదు :చింత ప్రభాకర్ ఎమ్మెల్యే సంగారెడ్డి

సత్యమేవ జయతే- కొండాపూర్కాంగ్రెస్ ప్రభుత్వానికి అందాల పోటీలా మీద ఉన్న శ్రద్ధ రైతులపై లేదని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు పేర్కొన్నారు. కొండాపూర్ మండలం కొనాపూర్ గ్రామంలో తడిసిన ధ్యాన్యాన్ని ఎమ్మెల్యే గారు పరిశీలించి అక్కడ రైతులతో మాట్లాడారు. .. ప్రభుత్వం సక్రమంగా ధాన్యం సేకరణ చేపట్టక పోవడం వల్లే రైతులు నష్టపోయారని అన్నారు. ఎద్దుఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడినట్లు లేదు, అధికారుల నిర్లక్ష్యం సకాలంలో ధాన్యం సేకరణ చేయడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందన్నారు. నామమాత్రంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, సెంటర్లలో కనీస సౌకర్యాలు లేవన్నారు. టార్పాలిన్లు లేక ధాన్యం తడిసిందన్నారు. తడిసిన ధాన్యన్ని పూర్తిస్థాయిలో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధాన్యపు రాశుల చుట్టూ తిరగాల్సిన వారు అందాల రాశుల చుట్టూ తిరుగుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కొండాపూర్ మండల పార్టీ అధ్యక్షులు విఠల్, కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రాజు, పాండు, పవన్ , నాగేష్ అధికారులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి : కలెక్టర్ రాజర్షి షా




ప్రభుత్వానికి అందాల పోటీలా మీద ఉన్న శ్రద్ధ రైతులపై లేదు :చింత ప్రభాకర్ ఎమ్మెల్యే సంగారెడ్డి

సత్యమేవ జయతే- కొండాపూర్కాంగ్రెస్ ప్రభుత్వానికి అందాల పోటీలా మీద ఉన్న శ్రద్ధ రైతులపై లేదని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు పేర్కొన్నారు. కొండాపూర్ మండలం కొనాపూర్ గ్రామంలో తడిసిన ధ్యాన్యాన్ని ఎమ్మెల్యే గారు పరిశీలించి అక్కడ రైతులతో మాట్లాడారు. .. ప్రభుత్వం సక్రమంగా ధాన్యం సేకరణ చేపట్టక పోవడం వల్లే రైతులు నష్టపోయారని అన్నారు. ఎద్దుఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడినట్లు లేదు, అధికారుల నిర్లక్ష్యం సకాలంలో ధాన్యం సేకరణ చేయడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందన్నారు. నామమాత్రంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, సెంటర్లలో కనీస సౌకర్యాలు లేవన్నారు. టార్పాలిన్లు లేక ధాన్యం తడిసిందన్నారు. తడిసిన ధాన్యన్ని పూర్తిస్థాయిలో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధాన్యపు రాశుల చుట్టూ తిరగాల్సిన వారు అందాల రాశుల చుట్టూ తిరుగుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కొండాపూర్ మండల పార్టీ అధ్యక్షులు విఠల్, కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రాజు, పాండు, పవన్ , నాగేష్ అధికారులు పాల్గొన్నారు.

# గజిబిజి.. గందరగోళం

**కొత్త రేషన్‌కార్డుల్లో వింత పరిస్థితి**
**- పాతకార్డుల్లోనే కొత్త పేర్లు యాడింగ్**
**- ఒకే ఇంటినెంబర్ ఉంటే అంతేనంటున్న అధికారులు**
**- జారీ అయిన అరకొర కార్డులన్నీ అస్తవ్యస్తం**
**- దరఖాస్తులకు కొత్త కార్డులు వచ్చేనా?**
**- సన్నబియ్యం అందక నిరుపేదల ఇబ్బందులు**
**- ప్రభుత్వ పథకాలకూ అర్హత కోల్పోతున్న దీనస్థితి**





సత్యమేవ జయతే - ఖమ్మం
ఖమ్మం : కొత్త రేషన్‌కార్డుల ముచ్చట ఇప్పట్లో ముగిసేటట్లు కనిపించడం లేదు. కొండంత రాగం తీసి.. అదేదో పాట పాడినట్లుగా ఉంది కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహారం. అధికారంలోకి రాగానే అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ప్రగల్భాలు పలికి.. ఇప్పుడేమో చతికిలపడింది. దరఖాస్తు చేసుకున్న వేలాదిమంది నిరుపేదలు కొత్తకార్డుల కోసం వేయికండ్లతో ఎదురుచూస్తున్నారు. ఇన్నాళ్లు విసిగించిన ప్రభుత్వం తీరా కొద్దిమందికే కొత్త కార్డులు జారీ చేస్తున్నారు. వాటిలోనూ గజిబిజి.. గందరగోళం నెలకొంది. సపరేటుగా కొత్తకార్డులు ఇవ్వకుండా పాతకార్డుల్లోనే కొత్త పేర్లు యాడింగ్ చేస్తున్నారు. ఇదేమిటని అధికారులను అడిగితే పొంతనలేని సమాధానాలు చెబుతున్నారు. దీంతో అసలు దరఖాస్తు చేసుకున్నవారందరికీ కొత్త రేషన్ కార్డులు వస్తాయో.. లేదోనన్న అనుమానం కలుగుతున్నది. రేషన్‌కార్డు లేకపోవడంతో సన్నబియ్యానికి నోచుకోకపోవడంతోపాటు ప్రభుత్వ పథకాలకూ అర్హత కోల్పోతుండడంతో నిరుపేదలు లబోదిబోమంటున్నారు.
"ఖమ్మం రూరల్ మండలం ఎం.వెంకటాయపాలెం గ్రామానికి చెందిన గడ్డం బతుకమ్మకు దాదాపు 70 ఏండ్లు. కూతురు, కుమారులకు ఎప్పుడో వివాహాలయ్యాయి. ఆమెకు అంత్యోదయ రేషన్‌కార్డు ఉంది. రెండేళ్ల క్రితం పక్షవాతం రావడంతో మంచానికే పరిమితమైంది బతుకమ్మ. ప్రతి నెలా ఓటీపీ విధానం ద్వారా ఆమె కార్డుపైన 35 కిలోల బియ్యాన్ని కుటుంబ సభ్యులు తీసుకెళ్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కొత్తకార్డులకు అవకాశం కల్పించడంతో ఆమె మనువడు తన భార్య, ఇద్దరు పిల్లలతో దరఖాస్తు చేసుకున్నాడు.ఐతే వారం క్రితం బియ్యం తీసుకునేందుకు రేషన్‌షాపులో ప్రయత్నించగా బతుకమ్మ కార్డుపై ఓటీపీ రావడం లేదు. ఆన్‌లైన్‌లో పరిశీలించగా ఆమె కార్డులోకి తన మనువడు అతని కుటుంబసభ్యులు వచ్చి చేరడంతో ఐదుగురు సభ్యులు కనిపిస్తున్నారు. ఇద్దరి కంటే ఎక్కువ మంది ఉంటే ఓటీపీ ద్వారా బియ్యం తీసుకోవడం కుదరదు. ఇదేమిటని ఆమె అల్లుడు అధికారులను కలువగా ప్రభుత్వం పెట్టిన యాప్ ద్వారా ఒకే ఇంటి నెంబర్ ఉన్న వారందరూ ఒకే కార్డులోకి వస్తారని సమాధానం చెప్పడం గమనార్హం.
అమ్మమ్మ, నాయనమ్మ కార్డుల్లోకి మనువళ్లు, మనువరాళ్లు
రాష్ట్రవ్యాప్తంగా కొత్త కార్డుల జారీలో వింత పరిస్థితి నెలకొంది. ఖమ్మం జిల్లాలో కొత్తకార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వేలాది మంది ఆశగా ఎదురుచూస్తున్నారు. వివాహాలు జరిగి సంవత్సరాలు అవుతున్నా కొత్త రేషన్ కార్డులు లేక ఎంతోమంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.
కొత్త కార్డుకు దరఖాస్తు చేసుకోవాలంటే అప్పటికే ఉన్న కార్డులో నుంచి పేరు తొలగించుకోవాలనే నిబంధన ఉంది. ఆధార్ కార్డు ఒక్కటే ఉంటుంది కనుక ప్రస్తుతం ఉన్న కార్డులో పేరు ఉంటే కొత్త కార్డుకు మీ సేవలో దరఖాస్తు చేసుకునే వీలు ఉండని కారణంగా వేల సంఖ్యలో ప్రజలు తమ పేర్లను తొలగించుకున్నారు.
భార్య, భర్త ఇద్దరు కూడా వారి వారి తల్లిదండ్రుల కార్డుల్లో ఉన్న పేర్లను తొలగించుకుని పిల్లలతో సహా కొత్త కార్డులకు దరఖాస్తు చేయగా అమ్మమ్మ, నాయనమ్మ కార్డులలోకి మనువళ్లు, మనువరాళ్ల పేర్లు ఎక్కాయి. పాత కార్డుల్లోనే వారి పేర్లు జమ అయ్యాయి.. తప్ప కొత్తగా వారి కుటుంబానికి సపరేటుగా రేషన్‌కార్డు రాలేదు. అల్లుడు పేరు అత్తగారి ఊర్లో, కూతురు పేరు తల్లిగారి ఊర్లో రావడంతో కొత్తకార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో గందరగోళ పరిస్థితి నెలకొంది.
పథకాల వర్తింపునకు అడ్డంకే..
ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటే పేద ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉంటుంది. కార్డులోని ఏ ఒక్కరైనా గతంలో పథకం పొంది ఉంటే ఆ కార్డులోని మిగిలిన సభ్యులకు వర్తించే అవకాశం ఉండదు. ఉదాహరణకు గతంలో అత్త పేరుపైన ప్రభుత్వం నుంచి ఇల్లు వచ్చి ఉంటే ఇప్పుడు కోడలుకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే అవకాశం లేదు. ఇలా రేషన్ కార్డు ప్రామాణికంగా తీసుకునే ఏ పథకం అయినా ఇబ్బందులు తప్పవని పేదలు ఆందోళన చెందుతున్నారు. అధికారులు, ప్రభుత్వం స్పందించి వేరువేరుగా రేషన్ కార్డులు ఇవ్వాలని కోరుకుంటున్నారు.
కొత్త కార్డులు వచ్చాయా? రాలేదా?
జిల్లాలో కొత్త రేషన్ కార్డుల కోసం మీ సేవా, ప్రజాపాలన ద్వారా 72,131 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో దాదాపు 20 వేల మందికి పైగా రెండుచోట్ల దరఖాస్తు చేసుకున్నారు. చాలా మంది పేర్లు గతంలో వారు ఏ కార్డులో ఐతే ఉన్నారో తిరిగి వారి పేర్లు పిల్లల పేర్లతో సహా పాత కార్డులోనే జమ అయ్యాయి. ఐతే అలా రానివారూ కూడా జిల్లాలో వేల సంఖ్యలో ఉన్నట్లు సమాచారం. ఐతే వారికి కొత్త కార్డు వచ్చిందా? రాలేదా? అనే విషయం తెలియక రేషన్ డీలర్ల వద్దకు తిరుగుతున్నారు. రేషన్‌షాపులో కార్డు నెంబర్ ఉంటేనే ఓపెన్ అయ్యే అవకాశం ఉంటుంది కనుక మీ సేవా కేంద్రాలకు వెళ్లి తెలుసుకుంటున్నారు. చాలామందికి కొత్త కార్డులు రాకపోవడంతో బాధపడుతూ వచ్చేనెలలో అయినా వస్తుందోనని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు.
జిల్లాలో 72,131 దరఖాస్తులు..
ఖమ్మం జిల్లాలో మీ సేవా కేంద్రాలు, ప్రజాపాలన గ్రామసభల్లో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య 72,131. వీరుకాకుండా ఇప్పటికే కార్డు ఉండి పిల్లల పేర్లు ఎక్కకుండా ఉన్నవారు కూడా వేల సంఖ్యలోనే ఉన్నారు. వీరి సంఖ్య కచ్చితంగా ఎంత అనేది అధికారుల వద్ద సమాచారం లేదు. కొత్త కార్డుల దరఖాస్తుల సంఖ్య ఉంది కానీ పిల్లల పేర్లు ఎన్ని అనేవి మాత్రం లేదు. అవన్నీ ఆన్‌లైన్‌లో చేసుకోవడంతో జిల్లా అధికారుల వద్ద నిర్దిష్టమైన సమాచారం లేదు.

సత్యమేవ జయతే



## ప్రతి డివిజన్‌లో అభివృద్ధి పనులు చేపడుతాం : ఎమ్మెల్యే నాయిని



సత్యమేవ జయతే - హనుమకొండ
హనుమకొండ : వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ప్రతి డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తానని వరంగల్ పశ్చిమ నియోజవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం 10వ డివిజన్ కాపువాడ పీటీసీ పాఠశాల ఆవరణలో 15వ ఆర్థిక సంఘ నిధులు రూ.25 లక్షలతో అంతర్గత రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శిథిలావస్థలో ఉన్న పాత భవనాన్ని కూల్చివేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రతి బస్తీ, కాలనీలను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తానని, సైడ్‌డ్రైన్, అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని కోరారు. కార్యకక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, స్థానిక డివిజన్ కార్పొరేటర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ నాసిమ్ జాన్, డివిజన్ అధ్యక్షుడు కుమార్‌యాదవ్, నాయకులు మామిడిశెట్టి సతీష్, పల్లం రమేష్, బొంత రామకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కష్ట, సుఖాల్లో భాగస్వామ్యం అవుతా : ఎర్రబెల్లి దయాకర్

సత్యమేవ జయతే - వరంగల్
వరంగల్ : బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులందరికి కష్టసుఖాల్లో తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాలలో బీఆర్ఎస్ మండల నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. జేతురాం తండా గ్రామ పంచాయతీ పరిధిలోని రావుల తండాకు చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు నేతావత్ మన్సూర్ నాయక్ తండ్రి నేతావత్ తారాచంద్ నాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.అదేవిధంగా జేతురాంతండాకు చెందిన గుగులోత్ రూప్లా నాయక్ గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎర్రబెల్లి బాధితుల నివాసాలకు చేరుకుని పరామర్శించారు. తారాచంద్ అకాల మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే గుగులోత్ రుప్లా నాయక్ మెరుగైన వైద్య సేవలు పొందాలని సూచించారు.బాధిత కుటుంబాలు అధైర్యపడవద్దని భవిష్యత్తులో భారత రాష్ట్ర సమితి పక్షాన తాము అండగా ఉండి ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట మండల నాయకులు జినుగు అనిమిరెడ్డి, లేతాకుల రంగారెడ్డి, పూస మధు, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, చందు రాము యాదవ్, ఉబ్బని సింహాద్రి, కొమ్ము రాజు, నేతావత్ రవి నాయక్, పెద్దగాని జీవన్ గౌడ్, గుగులోతు శ్రీనివాస్ నాయక్, అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి : పెంజర్ల సైదులు




నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి : పెంజర్ల సైదులు
సత్యమేవ జయతే – నల్లగొండ
నల్లగొండ : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ నల్లగొండ జిల్లా కమిటీ సభ్యుడు పెంజర్ల సైదులు అన్నారు. కేంద్రం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్‌ను గురువారం కట్టంగూర్‌లో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను ఏర్పాటు చేసి కార్మికులను కట్టు బానిసలుగా చేసేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు.
భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను కాపాడుకోవడం కోసం కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్ల ఆధ్వర్యంలో చేపట్టే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కన్వీనర్ పాడిచేటి సులోచన, కో కన్వీనర్ గుడుగుంట్ల రామకృష్ణ, పొడిచేటి లింగయ్య, అక్బర్, సలీం, బొల్లెద్దు లక్ష్మినారాయణ, ఎరుకల శ్రీను, పెంజర్ల కృష్ణ, ముస్కు రవీందర్, ఆశ వర్కర్లు చెరుకు జానకి, సంతోష, అంతటి పద్మావతి పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి : బండ శ్రీశైలం



సత్యమేవ జయతే – నల్లగొండ
నల్లగొండ : గట్టుప్పల్ మండల పరిధిలోని అంతపేట గ్రామంలో ఉన్న నిరుపేదలకు ఇంటి స్థలం పాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. గురువారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో గతంలో నిరుపేదలకు ఇచ్చిన భూమిలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతూ ఆర్డీఓ శ్రీదేవి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతపేట గ్రామంలో గతంలో నిరుపేదల ఇండ్ల స్థలాలకు సర్వే నంబర్ 6/ఉ లో పట్టాలు ఇచ్చారని, లబ్ధిదారులు తమ భూమి దగ్గరికి వెళ్తే అధికారులు అడ్డగిస్తున్నట్లు తెలిపారు. 1999లో అంతంపేట గ్రామంలో ఆనాటి ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి 150 మందికి పట్టా సర్టిఫికెట్ ఇచ్చినట్లు చెప్పారు.
కాగా ఆ స్థలంలో మౌలిక వసతులు లేకపోవడం వలన ఇండ్ల నిర్మాణం జరుగలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆ స్థలంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య, చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ, గట్టుప్పల మండల కార్యదర్శి భీమనపల్లి రమేశ్, గ్రామ శాఖ కార్యదర్శి అయితరాజు లక్ష్మయ్య, గూడెం నరసింహ, పెంటయ్య, అంతంపేట నాయకులు తెలుసూరి సైదులు, మాదగోని కోటమ్మ, సత్తమ్మ, నరసింహ, శ్రీరాములు పాల్గొన్నారు.

## నకిరేకల్ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వీరేశం శంకుస్థాపన

సత్యమేవ జయతే – నల్లగొండ
నల్లగొండ : నకిరేకల్ పట్టణ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం శంకుస్థాపన చేశారు. నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 01, 04, 06, 12, 15, 18వ వార్డులో రూ.70 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో రూ.70 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. గతంలో



అస్తవ్యస్తంగా ఉన్న పట్టణాన్ని నేడు సుందరంగా మార్చనున్నట్లు తెలిపారు.

రెండో విడుతలో నకిరేకల్ పట్టణంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపడుతామన్నారు. ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లలను మంజూరు చేస్తామన్నారు. ప్రజా పాలనలో ప్రతి పేదవారికి న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ నాగలవంచ వెంకటేశ్వరరావు, ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, పీఆర్ డీఈ కొండయ్య, ఏఈ సంపత్, కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్, మట్టిపల్లి కవిత వీరు, యాసరపు లక్ష్మీ వెంకన్న, బానోతు వెంకన్న, కందాల భిక్షంరెడ్డి పాల్గొన్నారు.

## ప్రొటోకాల్ పాటించని కాంగ్రెస్ నాయకులు.. ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పౌర సమాజం



సత్యమేవ జయతే - వరంగల్
వరంగల్ : ముందు వచ్చిన చెవుల కంటే వెనకొచ్చిన కొమ్ములే గొప్ప అన్నతీరుగా ఉంది కాంగ్రెస్ నాయకుల తీరు. గురువారం వరంగల్ స్టేషన్ రోడ్డులోని కృష్ణ కాలేజ్ నూతన భవన్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో నాయకుల తీరుతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సభా వేదికపై జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమానంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్ భర్త శ్యామంతుల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్, అతని సోదరుడు, ఆసీనులు కావడంపై అధికారులు సైతం పెదవి విరుస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జిల్లా ఉన్నతాధికారులు, సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించాలని, స్థానిక ప్రజాప్రతినిధులు సైతం దృష్టి నిలపాలని మేధావులు, సీనియర్ సిటిజన్ లు, స్థానిక కాలనీవాసులు కోరుతున్నారు.

### కబడ్డీ క్రీడోత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ



సత్యమేవ జయతే - హనుమకొండ
హనుమకొండ : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గాంధీనగర్ గ్రామంలో ఈ నెల 23, 24, 25 తేదీల్లో జరిగే కబడ్డీ క్రీడోత్సవాల కరపత్రాలను నిర్వాహకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ పొదుపు సంఘం ఆధ్వర్యంలో ఈ క్రీడలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కనుమరుగవుతున్న కబడ్డీ ఆటను బతికించాలనే ఉద్దేశంతో ఈ క్రీడలు జరుగుతున్నాయని వివరించారు. నేటి యువత డ్రగ్స్, ఆన్‌లైన్ గేమ్స్, మద్యానికి బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన చెందారు. యువత దురలవాట్లు బానిసై, ఆత్మస్థైర్యం కోల్పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వెల్లడించారు.
యువతను క్రీడల వైపు మళ్లించి వారిలో నూతన ఉత్తేజాన్ని నింపాలనే ఉద్దేశంతో గాంధీనగర్ అంబేద్కర్ పొదుపు సంఘం సామాజిక బాధ్యతగా తీసుకుందన్నారు. ఈనెల 23, 24, 25 తేదీలలో ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ క్రీడలలో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి రూ.20,000, రెండవ బహుమతి రూ. 15000, మూడవ బహుమతి రూ. 10,000 నాలుగవ బహుమతి రూ. 5000 నగదు బహుమతులు ఇస్తామని తెలిపారు.
క్రీడాకారులకు వచ్చిన అతిథులకు పూర్తి వసతులు కల్పించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ పొదుపు సంఘం సభ్యులు తాళ్లపల్లి రాజయ్య, కుమారస్వామి, ప్రసాద్, అశోక్, ప్రభాకర్, ప్రభుదాసు, సిగ చిరంజీవి, మంద మహేందర్, గ్రామస్తులు గడ్డం కనకదారి, శివ, కొక్కుల ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ రహదారిపై రైతుల ధర్నా



సత్యమేవ జయతే - జడ్చర్ల
జడ్చర్ల : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పత్తి మార్కెట్ యార్డులో ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనడం లేదంటూ రైతులు జడ్చర్ల కల్వకుర్తి 167 వ జాతీయ రహదారిపై రైతులు ధర్నాకు దిగారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకురాగా అక్కడి సిబ్బంది కొనుగోలు చేయడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.
రోజుల తరబడి కొనుగోలు కేంద్రం వద్దే ఎదురుచూపులు చూస్తుండగా అకాల వర్షంతో ధాన్యం తడిసిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సకాలంలో తమ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మొలకెత్తిన వరి ధాన్యంతో కల్వకుర్తి 167 వ జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లు లారీల నుంచి దించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గంటకు పైగా రైతులు ఆందోళన నిర్వహించడంతో జాతీయ రహదారిపై కిలోమీటర్ల మేర భారీగా వాహనాలు నిలిచిపోయాయి.

### నిజాంసాగర్ జలాశయంలో దూకి తల్లి, కొడుకు ఆత్మహత్య

సత్యమేవ జయతే - మెదక్
మెదక్ : మెదక్ జిల్లా విషాదం చోటు చేసుకుంది. భర్త మృతి చెందడంతో మనోవేదన గురైన భార్య, తన కుమారుడితో కలిసి నిజాంసాగర్ జలాశయంలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మునిగేపల్లి గ్రామానికి చెందిన దార ప్రమీల(32), ఎనిమిదేండ్ల కొడుకు ఇద్దరు కలిసి నిజాంసాగర్ జలాశయంలో దూకారు.
ఈమె భర్త సాయిలు ఇటీవల క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకోగా భర్త చనిపోయాడని మనోవేదన చెందేదని తెలిపారు. కాగా, బుధవారం బ్యాంకు పని ఉందని ఇంటి వద్ద చెప్పి దార ప్రమీల, కుమారుడిని తీసుకొని నిజాంపేట్ బయలుదేరి అక్కడి నుంచి నేరుగా నిజాంసాగర్ జలాశయం వద్దకు వెళ్లి అందులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. వీరి మృతదేహాలు గురువారం జలాశయంలో తేలడంతో నిజాంసాగర్ పోలీసులు వెలికి తీసి పోస్టమార్టం నిమిత్తం బాన్సువాడ ఏరియా హాస్పిటల్ తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రతి మొక్క బతికేలా చర్యలు తీసుకోవాలి : డీఆర్డీఓ శేఖర్‌రెడ్డి



సత్యమేవ జయతే - నల్లగొండ

నల్లగొండ : నర్సరీలో పెంచే ప్రతి మొక్క బతికేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని డీఆర్డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలంలోని కురుమర్తి గ్రామ నర్సరీని పరిశీలించి మొక్కల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సరీల్లోని మొక్కలను ఏడు భాగాలుగా విభజించి బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. జూన్ చివరి వారంలోగా మొక్కలు రెండున్నర నుంచి మూడు ఫీట్ల వరకు ఎదుగుదల ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నర్సరీలో మొక్కల పెంపకాన్ని వేగవంతం చేయడంతో పాటు చనిపోయిన మొక్కల స్థానంలో కొత్తవి నాటాలన్నారు.

జూన్‌లో వర్షాలు పడగానే మొక్కలన్నీ నాటడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఎరసానిగూడెం, నారెగూడెం గ్రామాల నర్సరీలను పూర్తిస్థాయిలో పరిశీలించి నివేదికను సమర్పించాలని ఎంపీఓను, ఉపాధి కూలీలకు కనీస వేతనం రూ.307 తగ్గకుండా చర్యలు చేపట్టాలని ఏపీఓ, ఈజీఎస్ సిబ్బందిని ఆదేశించారు. మొక్కల పెంపకంలో నిరక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట క్లస్టర్ పీడీ నర్సింహ్మారావు, ఎంపీఓ చింతమల్ల చలపతి, ఏపీఓ కడెం రాంమోహన్, ఏపీఎం సైదులు, కార్యదర్శులు జయసుధ, పెద్దయ్య, శేఖర్, ఈసీ శ్రీధర్, నర్సరీ నిర్వహకులు పాల్గొన్నారు.

## వరద ముంపు నివారణకు చర్యలు : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



సత్యమేవ జయతే - మల్కాజిగిరి

మల్కాజిగిరి : వరద ముంపు నివారణ చర్యలు తీసుకుంటున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం అల్వాల్ డివిజన్‌లోని చిన్న రాయిని చెరువును దాని పరిసర ప్రాంతాలను జిహెచ్ఎంసి అధికారులతో కలసి ఎమ్మెల్యే పరిశీలించార. వెంకటాపురం డివిజన్ ఖానాజిగూడలో చలివేంద్రన్ని ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. చిన్న రాయిని చెరువు ఎగువ ప్రాంతాల నుండి వచ్చే నీటితో జానకి నగర్‌లోని ఇండ్ల లోపలకి చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వరద నీటి దిగువ ప్రాంతానికి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. వేసవి కాలంలో ప్రజలకు ఇబ్బందులు కాకుండా చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంబీసీ మాజీ చైర్మన్ నంది కంటి శ్రీధర్, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా కిషోర్, డిఈలు ఇంజనీర్ శుక్లజ, అనిత, ప్రశాంతి, ఏఈ వరుణ్ దేవ్, జలమండలి అధికారి సాంబయ్య, డోలి రమేష్, అనిల్ కిషోర్, శ్రీనివాస్, యాదగిరి గౌడ్, ప్రేమ్ కుమార్, శరన్ గిరి, పవన్, అరుణ్, హరిబాబు, వై సదానంద్, వీరేష్, కన్నా, శంకర్, రాజు, రాజశేఖర్, నవీన్, రాము, కృష్ణ, జమేధర్, శ్రీనివాస్, ప్రవీణ్, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రహదారులు ఇలా వెళ్లేదేలా.. నరకయాతన అనుభవిస్తున్న ప్రజలు



సత్యమేవ జయతే - కంది

కంది : కంది మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారులు గుంతలమయంగా తయారై ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. మండలంలోని ఇంద్రకరణ్, చేర్యాల్, చిమ్నాపూర్, చెర్లగూడెం రహదారులపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులు, స్థానిక ప్రజలకు నరకం చూపిస్తున్నాయి. మండలంలోనే అతి పెద్ద గ్రామ పంచాయతీగా అధిక జనాభా కలిగిన ఇంద్రకరణ్ రహదారి భయానకంగా తయారైంది.

ఈ ప్రాంతంలో పలు పరిశ్రమలు ఉండటంతో నిత్యం వందల సంఖ్యలో లారీలు, ఇతర వాహనాలు తిరుగుతుండటంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటాయోనని స్థానికులు భయాంధోళనకు గురవుతున్నారు. అదే విధంగా చేర్యాల్ గ్రామం నుంచి బెంగళూర్ హైవేకు కలిసే బీటీ రోడ్డు మొత్తం ఛిద్రంగా మారింది. ఈ దారి గుండా వెళ్లాలంటేనే వాహనదారులు జంకుతున్నారు. కాశీపూర్ నుంచి కలివేముల, చెర్లగూడెం వరకు ప్రయాణించాలంటే నరకం చూడాల్సిందే మరి. ఇక చిమ్నాపూర్ నుంచి కంది వరకు వెళ్లే రోడ్డు మధ్య మధ్యలో పూర్తిగా దెబ్బతిని గుంతలు దర్శనమిస్తుంది.

దగ్గరి వరకు వెళ్తేనే గుంతలు కనిపిస్తుండటంతో వాహనదారులు స్పీడ్‌గా వెళ్లి కంట్రోల్ చేయలేకపోతున్నారు. సంబంధిత అధికారులు ఈ దారుల గుండా కనీస మరమ్మతులు సైతం చేపట్టకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామీణ రహదారుల మరమ్మతులకు నిధులు కేటాయించాలని కోరుతున్నారు.

## మా ఊరి రోడ్డుకు మోక్షమెప్పుడో..? గుంతల రోడ్డుతో అవస్థలు పడుతున్న జనం



సత్యమేవ జయతే - పరిగి

పరిగి : పరిగి మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగడ్డపల్లికి రోడ్డుకు ఎప్పుడు మోక్షం కలుగుతుంది..? అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. గ్రామపంచాయతీగా కొనసాగినప్పటి నుంచి పరిగి పరిధిలో గల ఎర్రగడ్డపల్లి, సుల్తాన్‌నగర్‌లకు చాలా ఏళ్ల క్రితం రోడ్డు నిర్మాణం చేపట్టారు. రోడ్డుపై ఎర్రగడ్డపల్లి, సుల్తాన్‌నగర్, నారాయణపూర్, లక్ష్మీదేవిపల్లి గ్రామాల వారు రాకపోకలు సాగించేందుకు ఇదే రహదారి అనువైనది. అనేక ఏళ్ల క్రితం నిర్మాణం చేపట్టిన రోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరు చేయబడిన రూ.25కోట్లతో మున్సిపాలిటీ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి శంకుస్థాపన సైతం చేపట్టారు. ప్రభుత్వం మారడంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావచ్చినా ఇప్పటికీ రోడ్డు నిర్మాణానికి మోక్షం లభించడం లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పరిగి నుంచి ఎర్రగడ్డపల్లి వరకు సుమారు కిలోమీటరుకు పైగా దూరం రోడ్డును డబుల్ రోడ్డుగా వేయాలని ప్రతిపాదించారు. ఈ మేరకు నిధుల కేటాయింపు జరిగింది. కానీ టెండర్లు పిలిచే లోపు ఎన్నికలు రావడంతో ఆగిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు తాము తెచ్చామని అధికార పార్టీ నాయకులు చెప్పుకోవడం తప్ప మరోటి లేకుండాపోయింది. కనీసం వచ్చిన నిధుల ఖర్చుకు సంబంధించి టెండర్లు సైతం పూర్తి చేయలేని దుస్థితి నెలకొంది. ఇటీవల టెండర్లు పిలిచినా, ఏదో తప్పిదం జరిగిందంటూ మళ్లీ టెండర్లు రద్దు చేసి కొత్త టెండర్లు పిలవనున్నట్లు సమాచారం.

%పరిగి పట్టణం నుంచి సుమారు కిలోమీటరుకు పైగానే దూరం ఉన్నటువంటి ఎర్రగడ్డపల్లి రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారింది. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వర్షాకాలం అటుంచి మండు వేసవిలో సైతం ఆ చుట్టుపక్కల ఇళ్ల మురికినీరు ఈ రోడ్డుపై ప్రవహించడం గమనార్హం. అనునిత్యం రద్దీగా ఉండే ఈ రహదారికి ఇరువైపుల ప్రత్యేకంగా మురికికాలువల నిర్మాణం చేపట్టకపోవడంతో పలుచోట్ల రోడ్డు పక్కనే మురికినీరు ప్రవహిస్తుంది. కొన్నిచోట్ల గుంతలు మరింత పెద్దగా ఏర్పడ్డాయి. ఈ గుంతలలో నిలిచిన నీటిలో నుంచే వాహనాల రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ రోడ్డు నిర్మాణంపై పలుమార్లు ఎమ్మెల్యేను అడిగితే త్వరలోనే రోడ్డు వేస్తామనే సమాధానం వస్తుంది తప్ప రోడ్డు నిర్మాణం జరగడం లేదని గ్రామస్తులు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో డబుల్ రోడ్డుగా నిర్మాణం చేపట్టాలని నిర్ణయించగా ప్రస్తుతం సింగిల్‌రోడ్డుగానే వేయనున్నట్లు సమాచారం. ఈ విషయం సైతం క్లారిటీ లేకపోవడం, అధికారులెవరు నోరు మెదకపోవడం గమనార్హం. తాము ఎన్ని రోజులు ఈ గుంతల రోడ్డుపై నుంచి రాకపోకలు సాగించాలని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా వెంటనే టెండర్లు పూర్తి చేసి ఎర్రగడ్డపల్లి, సుల్తాన్‌నగర్ వరకు రోడ్డు నిర్మాణంతోపాటు ఇరువైపుల మురికికాలువల నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు. పరిగి పట్టణం విస్తరించి రెండుమూడు సంవత్సరాలలోనే ఎర్రగడ్డపల్లి వరకు ఇళ్ల నిర్మాణాలు జరగనున్నందున ఈ రోడ్డుకు ప్రాధాన్యత ఇచ్చి డబుల్ రోడ్డు వేయాలని పేర్కొంటున్నారు.

## ఆరు గ్యారెంటీలు అమలు అస్తవ్యస్తం.. స్పష్టత లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు




సత్యమేవ జయతే - రామాయంపేట

రామాయంపేట : ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలులో మాత్రం చాలా జాప్యం చేస్తుంది. స్పష్టమైన విధానాలు లేకుండా అమలు చేసే పథకాలు అమలు గురించి వింటేనే ఆందోళన కలుగుతుందని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మొదట్లో ఒక విధంగా తరువాత మరో విధంగా చెప్పడం వల్ల లబ్ధిదారులు కూడా వాటిని నిర్మించుకునేందుకు వెనకడుగు వేస్తున్నారు. మండలంలో దామరచెర్వు గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడంతో ఇక్కడ మాత్రమే ఇండ్లు కడుతున్నారు. మిగతా గ్రామాల్లో లబ్ధిదారులు నిర్మించుకోవడానికి ఇంకా తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదని అధికారులు చెప్పడంతో విచారం వ్యక్తం చేస్తున్నారు.

అలాగే కొత్త రేషన్ కార్డుల కోసం ధరఖాస్తు చేసుకోగా అర్హులైన కొందరికి బాండ్లు ఇచ్చారు. అవి కూడా కొంత మందికే రేషన్ అందుతుంది. టెక్నికల్ ప్రాబ్లం వల్ల సమస్య వస్తుందని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. ఫ్రీ బస్సు వల్ల ఆటోలపైనే ఆదారపడి కుటుంబాలను పోషించుకునే తమ పొట్ట కొట్టారని ఆటో డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో తమకు ఉపాధిపోయి అప్పుల పాలు కావడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వికాలంగులకు పెన్షన్ పెంచుతామని చెప్పి ఇన్ని నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు అమలు కాకపోవడం, బస్సుల ఎదురవుతున్న ఇబ్బందుల గురించి ప్రభుత్వం పట్టించుకోకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పెంచుతామన్న పెన్షన్‌తో పాటు కొత్త పెన్షన్ల గురించి ప్రభుత్వం ఇప్పటి వరకు మాట్లాడకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న బియ్యం బోనస్‌తో కొంటామని చెప్పి చాలా సెంటర్లలో నిబంధనల ప్రకారం టార్గెట్ నిండితేనే కొంటామని చెప్పడం పట్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. నిరుద్యోగులకు ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకం కూడా అస్తవ్యస్తంగా ఉండటంతో చాలా మంది దరఖాస్తులు చేయలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఏ ఒక్క పనిని సక్రమంగా చేయలేదని, ఇకనైనా పారదర్శక పాలన అందించాలని ప్రజలు కోరుతున్నారు.

## కాంట్రాక్ట్ బోధనేతర ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఓయూలో మహా ర్యాలీ




సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : గత మూడు దశాబ్దాలుగా ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ బోధనేతర ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓయూలోని ఆర్ట్స్ కాలేజీ ఎదుట మహా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్నా తమను ప్రభుత్వం గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రత్యేక తెలంగాణలో మెరుగైన భవిష్యత్తు ఉంటుందని నమ్మి ఉద్యమంలో చురుగ్గా ఎ ా ల ొ ్ర ు ా ు ం . 2014 ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలోని అన్ని కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవలను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చింది. కానీ ఉస్మానియా కాంట్రాక్ట్ బోధనేతర ఉద్యోగులకు అవసరమైన అన్ని అర్హతలు ఉన్నప్పటికి క్రమబద్ధీకరణ చేయలేదని వాపోయారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఉద్యోగులు చాలీచాలని జీతాలతో ఇబ్బంది పడుతున్నారు. 20-25 సంవత్సరాలకు పైగా కాంట్రాక్ట్ ప్రాతిపదికన విశ్వవిద్యాలయ సేవలో ఉన్నా గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

అలాగే నాలుగు సంవత్సరాలుగా జీతాలు పెంచడం లేదు. కనీసం ఇప్పుడైనా తమ జీతాలు పెంచి తమను టైమ్ స్కేల్ ఉద్యోగులుగా మార్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాన్ టీచింగ్ క్రాంటాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు అడ్ల అంజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ తక్కల అభిలాష్, ప్రధాన కార్యదర్శి ఎం రాము, వైస్ ప్రెసిడెంట్ జి రవిరెడ్డి, డాక్టర్ వీరేష్, ఏ సంతోష్, మెహర్, అనిత, సునీత, సౌమ్య, సుజాత మహేశ్వరి, మానస తదితరులు పాల్గొన్నారు.

## నష్టం పూడ్చకపోతే సీఎస్ జైలుకెళ్లాల్సిందే.. కంచ గచ్చబౌలి భూముల వ్యవహారంలో 'సుప్రీం' కీలక వ్యాఖ్యలు..



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సర్వోన్నత న్యాయస్థానం గురువారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం కీలక వ్యాఖలు చేసింది. పర్యావరణ నష్టం పూడ్చకపోతే సీఎస్ జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించిన ధర్మాసనం హెచ్చరించింది. సీఎస్‌తో పాటు కార్యదర్శులు జైలుకు పోవాల్సి ఉంటుందని చెప్పింది. పర్యావరణానికి జరిగిన నష్టాన్ని పూడ్చాల్సిందేనని.. పర్యావరణ అనుమతులు తీసుకున్నారా? లేదా? స్పష్టం చేయాలని జస్టిస్ బీఆర్ గవాయ్ ఆదేశించింది. లాంగ్ వీకెండ్ చూసి ఎందుకు చెట్ల తొలగింపు పనులు చేపట్టారని మరోసారి ధర్మాసనం ప్రశ్నించింది. నష్టాన్ని పూడ్చేందుకు తీసుకునే చర్యలు స్పష్టంగా చెప్పాలని ఆదేశించింది. కేంద్ర సాధికార సంస్థ నివేదికపై కౌంటర్ దాఖలుకు తెలంగాణ ప్రభుత్వం సమయం కోరింది. ఈ సందర్భంగా విజిల్ బోయర్స్, విద్యార్థులపై కేసుల విషయాన్ని ప్రస్తావించిన న్యాయవాదులు కోర్టు ఎదుట ప్రస్తావించారు. కేసులు కొట్టివేయాలని అప్లికేషన్ దాఖలు చేశామన్న న్యాయవాదులు తెలిపారు. అయితే, ఈ పిటిషన్‌తో కలిసి విచారించడం కుదరదని.. కేసులు కొట్టివేయాలన్న అప్లికేషన్స్‌ను ధర్మాసనం తోసిపుచ్చింది. అవసరమైతే మరో పిటిషన్ వేయాలని కోర్టు సూచించింది. కంచగచ్చబౌలి భూముల వ్యవహారంపై విచారణను జులై 23వ తేదీకి వాయిదా వేసింది.

హెచ్‌సీయూలో 120 ఎకరాల్లో చెట్ల కూల్చివేత విధ్వంసంపై సుప్రీం కోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని మే 15 వరకు పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా కోర్టు విచారణ జరిపింది. హెచ్‌సీయూలో విధ్వంసానికి సంబంధించిన వివరాలన్నింటిని పరిశీలించడానికి ఏప్రిల్ 10న సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ హెచ్‌సీయూ విధ్వంసాన్ని పరిశీలించింది. అక్కడి విద్యార్థి సంఘాల నాయకుల అభిప్రాయాలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, రాజకీయ నాయకుల ఒపీనియన్స్ సైతం సేకరించింది. కాగా, అక్కడ జరిగింది విధ్వంసమే.. చెట్లు, జంతువులకు తీవ్ర నష్టం వాటిల్లిందని నివేదికను ఏప్రిల్ 15న కమిటీ సుప్రీం కోర్టుకు సమర్పించింది. అదే రోజు ప్రభుత్వం సైతం నివేదిక ఇవ్వాలని సుప్రీం కోర్టు కోరింది. ఇదే సమయంలో మే 15 వరకు మీరు హెచ్‌సీయూ అడవుల్లో కూల్చిన చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని కోర్టు ప్రశ్నించింది. గతంలో విచారణ సమయంలోనూ తెలంగాణ ప్రభుత్వం సరైన నివేదిక ఇవ్వాలని.. అలా ఇవ్వకపోతే సీఎస్‌ను జైలుకు పంపాల్సి వస్తుందని హెచ్చరించిన విషయం విధితమే. చెట్లను నాటడానికి ఏ విధమైన పద్ధతులను అనుసరిస్తారో చెప్పాలంటూ సూచించింది. ఈ విషయంలో ప్రభుత్వం, సీఎస్‌ను ఎవరినీ కూడా ఉపేక్షించబోమని హెచ్చరించింది.

# రహదారులు ఇలా వెళ్లేదేలా.. నరకయాతన అనుభవిస్తున్న ప్రజలు

సత్యమేవ జయతే – కంది

కంది : కంది మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారులు గుంతలమయంగా తయారై ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. మండలంలోని ఇంద్రకరణ్, చేర్యాల్, చిమ్నాపూర్, చెర్లగూడెం రహదారులపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులు, స్థానిక ప్రజలకు నరకం చూపిస్తున్నాయి. మండలంలోనే అతి పెద్ద గ్రామ పంచాయతీగా అధిక జనాభా కలిగిన ఇంద్రకరణ్ రహదారి భయానకంగా యారైంది.
ఈ ప్రాంతంలో పలు పరిశ్రమలు ఉండటంతో నిత్యం వందల సంఖ్యలో లారీలు, ఇతర వాహనాలు తిరుగుతుండటంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటాయోనని స్థానికులు భయాంధోళనకు గురువుతున్నారు. అదే విధంగా చేర్యాల్ గ్రామం నుంచి బెంగళూర్ హైవేకు కలిసే బీటీ రోడ్డు మొత్తం ఛిద్రంగా మారింది. ఈ దారి గుండా వెళ్లాలంటేనే వాహనదారులు జంకుతున్నారు. కాశీపూర్ నుంచి కలివేముల, చెర్లగూడెం వరకు ప్రయాణించాలంటే నరకం చూడాల్సిందే మరి. ఇక చిమ్నాపూర్ నుంచి కంది వరకు వెళ్లే రోడ్డు మధ్య మధ్యలో పూర్తిగా దెబ్బతిని గుంతలు దర్శనమిస్తుంది.
దగ్గరి వరకు వెళ్తేనే గుంతలు కనిపిస్తుండటంతో వాహనదారులు



స్పీడ్‌గా వెళ్లి కంట్రోల్ చేయలేకపోతున్నారు. సంబంధిత అధికారులు ఈ దారుల గుండా కనీస మరమ్మతులు సైతం చేపట్టకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామీణ రహదారుల మరమ్మతులకు నిధులు కేటాయించాలని కోరుతున్నారు.

# అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే కఠినమైన చర్యలు తీసుకుంటాం.





### -ఎపిటోరియ పరిశ్రమను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్.

సత్యమేవ జయతే/హత్నూర: పరిశ్రమ స్థానిక కార్మికులకు ఉద్యోగ అవకాశం తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. గురువారం హత్నూర మండలం బోర్పట్ల గ్రామ శివారులోని ఎపిటోరియా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్-1, పెరానీయం బయోలాజిస్టిక్ పరిశ్రమలను గురువారం సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సందర్శించి పరిశీలించారు. గ్రామ శివారులోని ఎటోరియా పరిశ్రమ భీముని చెరువు, కంసాని కుంట, న్యారెటికుంటలను కబ్జాకు పాల్పడుతున్నారని, ఎలాంటి అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు చేపడుతున్నాయని ఆరోపణలు చేస్తూ గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదులకు పరిశ్రమలను,కుంటలను పరిశీలించి ఆయన మాట్లాడారు. గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదులో భాగంగా పరిశ్రమ నిర్మాణ కట్టడాల అనుమతులు, కబ్జాకు గురైన కుంటలు వాటి విస్తీర్ణం ఎంత మేరకు కబ్జాకు గురైంది వాటి పూర్తి నివేదికలను సేకరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. పరిశ్రమలో నిర్మాణాలు చేపడుతున్న కట్టడాలపై ఎంత మేరకు అనుమతులు ఉన్నాయి. అనుమతులు లేని వాటిని పూర్తిగా పరిశీలించి నోటీసులు జారీ చేస్తామన్నారు. ప్రభుత్వా



అనుమతులు లేకుండా ఎంతటి వారైనా అక్రమ నిర్మాణా కట్టడాలు చేపట్టిన, కుంటల శిఖం భూములు కబ్జాకు పాల్పడిన చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరికలు జారీ చేశారు.వారి వెంట డిపిఓ సాయిబాబా, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఎస్ఈ ఏసు, ఇరిగేషన్ ఏఈ శ్రీనివాస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ గీత, ఎంపీడీవో శంకర్, నాయక్ తాహసిల్దార్ దావూద్ అహ్మద్,ఎంపీఓ యూసుఫ్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలి





### -బాల్య వివాహాలు చేయవద్దు

### - నర్సాపూర్ ఐసిడిఎస్ సిడిపిఓ హేమా భార్గవి

సత్యమేవ జయతే న్యూస్/ శివంపేట పిల్లలతో పాటు తల్లిదండ్రులకు గుడ్ టచ్ బాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలని నర్సాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ హేమా భార్గవి తెలిపారు. గురువారం మండలంలోని దొంతి వేణుగోపాల స్వామి జాతరలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహాలు, పిల్లలపై లైంగిక దాడి, గుడ్ టచ్ టచ్, బాలికల విద్యపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ హేమాభార్గవి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించాలని అన్నారు. బాల్యవివాహాలు చేయవద్దని బాల్యవివాహాలు చేయడం వల్ల మానసిక, శారీరక ఎదుగుదల లేకపోవడం వల్ల అనర్థాలు జరుగుతాయని తెలిపారు. పిల్లలపై లైంగిక దాడుల ఎక్కువయ్యాయని జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ప్రస్తుతం పోటీ పరీక్షలలో బాలికలె పైచేయి సాధిస్తున్నారని, బాలికలను కచ్చితంగా ఉన్నత చదువులు చదివించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వసుమతి, బాలల పరిరక్షణ కమిటీ కోఆర్డినేటర్లు శంకర్, సరిత అంగన్వాడీ టీచర్లు జ్యోతి, హేమలత, ఫహీమున్నీస తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందాలి తెలంగాణ రాష్ట్ర సిఎస్ రామకృష్ణారావు ....

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.... ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు చేయాలని సి ఎస్ రామకృష్ణారావు పేర్కొన్నారు వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరాలన్నది ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఉద్యోగులుగా ఉన్న మనమంతా 99 శాతం ప్రజలకు సేవ చేయాలని కోరారు అలాగే రైతులకు సన్న బియ్యం పండించేలా ప్రోత్సహించాలని ఇందుకోసం పంటకు అదనంగా 500 బోనస్ అందిస్తామని తెలిపారు. అలాగే ప్రతి కుటుంబానికి పోషక హారంతో కూడిన సన్న బియ్యం అందేలా చూడాలని చౌక ధరల దుకాణాల ద్వారా పంపిణి చేపడుతున్నామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చూడాలని కోరారు. రాజీవ్ వికాసం పథకం ద్వారా యువతకు ఉపాధి కల్పించేందుకు లబ్ధిదారుల



ఎంపికను వేగం వంతం చేయాలని సూచించారు. రైతు భరోసా రుణమాఫీ పథకాల అమలుపై సంబంధిత అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. భూభారత్ ద్వారా రెవెన్యూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు అంకిత భావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ తో వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి సుధీర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పద్మాలయ అంబేద్కర్ నగర్‌లో ఆక్రమణల తొలగింపు



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ డివిజన్ పద్మాలయ అంబేద్కర్‌నగర్ బస్తీని అనుకుని ప్రభుత్వ స్థలంలో వెలిసిన అక్రమ నిర్మాణాలను షేక్‌పేట మండల రెవెన్యూ సిబ్బంది కూల్చివేశారు. షేక్‌పేట మండల పరిధిలోని సర్వే నెంబర్ 403లోకి వచ్చే జూబ్లీహిల్స్ రోడ్ నెం 78లోని పద్మాలయ అంబేద్కర్‌నగర్‌లో ప్రభుత్వ పాఠశాల కింది భాగంలో ఖాళీ ప్రభుత్వ స్థలంలో బస్తీకి చెందిన ఉమ, నాగమణి అనే మహిళలు సుమారు వంద గజాల చొప్పున స్థలాలు ఆక్రమించుకుని షెడ్లు, గుడిసెలు వేసుకున్నారు. గతంలోనే పలుమార్లు రెవెన్యూ సిబ్బంది వీటిని తొలగించారు. తాజాగా మరోసారి గుడిసెలు వేసిన విషయంపై సమాచారం అందుకున్న షేక్‌పేట మండల ఆర్ఐలు అనిరుధ్, భానుతో పాటు వీఆర్‌వో శ్రీనివాస్ తదితరులు గురువారం సిబ్బందితో వచ్చి ఆక్రమణలను నేలమట్టం చేశారు. ఎన్నిసార్లు చెప్పినా వినకుండా గుడిసెలు వేస్తుంటే క్రిమినల్ కేసు నమోదు చేయాల్సి ఉంటుందని అధికారులు హెచ్చరించారు.

## 24 కొత్త బార్లకు నోటిఫికేషన్



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : జీహెచ్ఎంసీ పరిధిలో కొత్త బార్‌లకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. జీహెచ్ఎంసీ పరిధిలో 24 బార్లు, రంగారెడ్డి జిల్లా జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో ఒక బార్‌కు నోటిఫికేషన్ ఇచ్చారు. జిహెచ్ఎంసి పరిధిలోని బార్లకు బెట్ స్లాబ్ ఫీజు రూ.40లక్షలు, జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో రూ.42లక్షలుగా నిర్ణయించినట్లు ఆబ్కారీ అధికారులు తెలిపారు. ఈ ఫీజు తిరిగి చెల్లించరని, 2బీ బార్లకు ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా చేసుకోవచ్చని వెల్లడించారు. ఈనెల 15 నుంచి జూన్ 6లోపు దరఖాస్తులను స్వీకరిస్తామని ఆబ్కారీ అధికారులు తెలిపారు.

## సుశిక్షుతులైన వైద్యులుగా తయారు కావాలి :

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు



సత్యమేవ జయతే - నారాయణపేట

నారాయణపేట : వైద్య వృత్తి ఎంతో పవిత్ర మైనదని, వైద్య విద్యను అభ్యసించే అవకాశం రావడం గర్వకారణమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా గురువారం నారాయణపేట మండలం అప్పక్ పల్లి గ్రామ సమీపంలో గల ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించారు. కళాశాల వద్ద జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీసులు ఆయనకు గౌరవ వందనం చేశారు. అనంతరం మెడికల్ కళాశాలలో మెడికల్, నర్సింగ్, పారా మెడికల్ విద్యార్థులతో సీఎస్ ఇంట్రాక్ట్ అవుతూ కళాశాలలో చదువు కోవడం ఎలా అనిపిస్తుందని విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. ఉమ్మడి పాలమూరు జిల్లాతో తనకు అవినాభావ సంబంధం ఉందని, పాలమూరు జిల్లాలో 1996 లో పని చేశానని తెలిపారు. పాలమూరు జిల్లాలో వెనుక బడిన ప్రాంతమైన నారాయణపేట జిల్లా సమస్యలను అధిగమించి ముందుకు వెళ్లాలన్నారు. మెడికల్ కళాశాలలో అన్ని వసతి సౌకర్యాలు ఉన్నాయని, విద్యార్థులు చదువుకుని తల్లిదండ్రుల కలను నెరవేర్చాలని సూచించారు.
కళాశాల నుంచి సుశిక్షుతులైన వైద్యులుగా తయారై ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. మెరుగైన సేవలు అందించినప్పుడే వృత్తి కి న్యాయం చేసిన వాళ్లం అవుతాం అన్నారు. కళాశాల కాన్ఫరెన్స్ హాల్ లో కళాశాల ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లతో కళాశాల నిర్వహణ, ఇతర వసతి సౌకర్యాల గురించి చర్చించారు. ప్రభుత్వం హెల్త్ కేర్ పై ప్రత్యేక దృష్టి పెట్టిందని, నారాయణ పేట మెడికల్ కళాశాల రాష్ట్రంలోని మిగతా కళాశాలలకు ఒక మోడల్ గా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, టిజీ ఎం ఎస్ ఐ డి సి సీ. ఈ దేవేందర్, ఈ ఈ రవీందర్, డీ. ఈ. కృష్ణమూర్తి, వైద్య నిపుణులు పాల్గొన్నారు.
మెడికల్ కళాశాల సందర్శన అనంతరం సింగారం మలుపు దారి వద్ద జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ పంప్ ను పరిశీలించారు.

### కొడంగల్ లో నూతన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులు పరిశీలించిన సి ఎస్ రామకృష్ణారావు...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణంలోని నిర్మాణ పనులు పరిశీలించి జరుగుతున్న పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇడి వలలో తిమింగలం

**హైదరాబాద్‌కు చెందిన**

**ముంబై టౌన్‌ప్లానింగ్ డిప్యూటీ**

**డైరెక్టర్ వైఎస్ రెడ్డి ఇళ్లు,కార్యాలయాల్లో సోదాలు**

**రూ. 9.04కోట్ల నగదు,రూ.23కోట్ల విలువైన**

**ఆభరణాలు, వజ్రాలు స్వాధీనం**






హైదరాబాద్: ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ దాడు ల్లో పెద్ద తిమింగలం చిక్కింది. హైదరాబాద్‌కు చెందిన వైఎస్ రెడ్డి ముంబైలో టౌన్ ప్లానింగ్ డిప్యూటీ డైరెక్టర్‌గా పని చేస్తున్నాడు. అ యితే బిల్డర్స్‌తో కుమ్మక్కై 41 భవనాలకు ఆయన అనధికారికంగా అనుమతులు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ మేరకు వైఎస్ రెడ్డిపై ఇడి కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలు పెట్టింది. ఇందులో భాగంగా గురువారం అతడి ఇంట్లో సోదాలు నిర్వహించింది. వైఎ స్ రెడ్డి ఇంట్లో నోట్ల కట్టలు, నగల గుట్టలు చూసి అధికారులు ఆశ్చర్యపోయినట్లు సమాచారం. కోట్ల విలువైన డాక్యుమెంట్లను కూడా అధికారులు గుర్తించినట్లు తెలిసింది. ముంబైకి చెందిన వసాయి విరార్ మున్సిపల్ కార్పొరేషన్ (వివిఎంసి) పరిధిలో వెలుగు చూసిన భారీ స్కామ్‌పై ఇడి దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా గురువారం అధికారులు కీలక ముందడుగు వేశారు. ముంబై, హైదరాబాద్ నగరాలతో పాటు మొత్తం 13 ప్రాంతాల్లో ఏకకాలంలో విస్తృత సోదాలు నిర్వహించారు. దాడుల్లో భారీ మొత్తం లో నగదు, బంగారం, వజ్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ఇడి ప్రకటించింది.

సుమారు రూ.9.04 కోట్ల నగదుతో పాటు, రూ.23.25 కోట్ల విలువ చేసే బంగారం, వజ్రాలు లభ్య మైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఆస్తుల మొత్తం విలువ రూ.32 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. ముంబైలోని మిరా భయాందర్ కమిష నరేట్ పరిధిలో ఈ అక్రమాలపై పలు కేసులు నమోదయ్యాయి. వీటి ఆధారంగా ఇడి మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలను ఆక్రమించి, నిబంధనలకు విరుద్ధంగా 2009 సంవత్సరం నుంచి అక్రమ నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేసినట్లు ఇడి గుర్తించింది. ఈ స్కామ్‌లో సీతారాం గుప్తా, అరుణ్ గుప్తా లనే వ్యక్తులు కీలక నిందితులుగా ఉన్నట్లు ఇడి పేర్కొంది. కొందరు అవినీతి అధికారులతో వీరు కుమ్మక్కై, ప్రభుత్వ స్థలాల్లో కూడా చట్టవిరుద్ధంగా నిర్మాణాలు చేపట్టి, అమాయక ప్రజలకు విక్రయించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని అధికారులు వెల్లడించారు. నిందితుల ఇళ్ల నుంచి పెద్ద ఎత్తున నగదు, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు ఇడి తమ ప్రకటనలో స్పష్టం చేసింది.

## యాపిల్‌కు ట్రంప్ మోకాలడ్డు



న్యూఢిల్లీ : భారతదేశంలో యాపిల్ ఉత్పత్తులను విస్తరించవద్దని ఆసంస్థ సిఈఓ టి మ్ కుక్ కు తాను చెప్పినట్లు అమెరికా ప్రె సిడెంట్ డోనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. దో హాలో ఒక బిజినెస్ కార్యక్రమంలో పా ల్గొ న్న ట్రంప్ యాపిల్ సిఈఓ టిమ్ కుక్ ను కలిసినప్పుడు ఆ సంస్థ భారతదేశం అం తటా తన ఉత్పత్తులను విస్తరించే ఆలోచన ఉన్నట్లు తెలిసిందని, అయితే భారతదేశంలో యాపిల్ విస్తరించాలని తాను కోరుకోవడం లేదని ఆయన కు చెప్పినట్లు ట్రం ప్ వివరించారు. ప్రపంచంలోనే అత్యధిక సుంకాలు విధించే దేశాలలో భారతదేశం ఒకటి అనీ, అందువల్ల భారతదేశంలో అమెరికన్ ఉత్పత్తులు అమ్మ డం చాలా కష్టమని ట్రంప్ అన్నారు. యాపిల్ సంస్థ చైనాలో ఎన్నో ప్లాంట్లను నిర్మించినా తాము సహించామని, భా రతదేశంలో యాపిల్ ప్లాంట్లు నిర్మించడం తమ కు ఇష్టంలేదని, భారతదేశం తన అభివృద్ధిని తా నే చేసుకుంటుందని టిమ్ కుక్‌కు వివరించినట్లు ట్రంప్ వివరించారు. సి ఈఓ తో తన సంభాషణ తర్వాత అమెరికాలో యాపిల్ తన ఉత్పత్తిని పెంచనున్నట్లు ట్రంప్ చెప్పారు.తన చర్చల త ర్వాత భారతదేశంలో ఆపిల్ ప్రణాళికల్లో ఏమై నా మార్పు లు ఉంటాయా అన్న అంశాన్ని మా త్రం ట్రంప్ వివరించలేదు. భారత ఉక్కు, అల్యూమినియం ఎగుమతులపై అమెరికా సుంకాలను పెం చినందుకు ప్రతి స్పందనగా అమెరికాపై ప్ర తీకార సుంకాలను విధిస్తామని భారతదేశం హె చ్చరించిన కొద్దిరోజుల తర్వాత ట్రంప్ ఈ రకమై న వ్యా ఖ్యలు చేశారు.ఈ మధ్య కొన్ని ఉద్రిక్తతలు ఎదురైనప్పటికీ, భారత్ %-% అమెరికా మధ్య వాణి జ్య చర్చ లు ఇంకా కొనసాగుతున్నాయి. రెండు దేశా లు ఒప్పందాలను కుదుర్చుకునే దిశగా కృషి చేస్తున్నాయి.మరో విశేషం ఏమిటంటే.. దోహాలో అదే ప్రసంగంలో ట్రంప్ అమెరికా వస్తువులపై సుంకాలను తొలగించే ప్రతిపాదనను భారతదేశం అందించినట్లు ట్రంప్ ప్రకటించారు.ఆపిల్ కొన్ని ఏళ్లుగా భారతదేశంలో తమ తయారీ ప్రక్రియను క్రమం గా పెంచుతోంది. ఫాక్స్ కాన్ , విస్ట్రాన్ వంటి కాం టాక్ట్ తయారీదారుల ద్వారా కంపెనీ దేశంలో అ నేక ఐఫోన్ మోడళ్లను తయారు చేస్తోంది. ఎలక్ట్రానిక్స్ రంగంలో మరిన్ని విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గించడం అనే భారత విధానాలకు అనుగుణంగా ఈ ప్రయత్నాలు చేస్తున్నది.అమెరికా ఉత్పత్తులపై జీరో టారిఫ్ ఆఫర్‌పై ఇం కా ఏమీ నిర్ణయం కాలేదని విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేసారు.అమెరికాతో వాణి జ్య చర్చలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని, ఆ చ ర్చలలో తుది నిర్ణయం జరగలేదని ఆయన అ న్నా రు. చర్చలలో చాలా చిక్కుముడులు ఉన్నాయ ని, ప్రతి అంశం పై నిర్ణయం జరిగేవరకూ ఏమీ చె ప్పలేమని, ఏదైనా వాణిజ్య ఒప్పందం పరస్పరం ప్ర యోజనకరంగా ఉండాలని, అప్పుడే ఉభయ దే శాలకు ప్రయోజనకరంగా ఉంటుందని మంత్రి అ న్నారు. వాణిజ్య ఒప్పందం విషయంలో భారతదే శం అదే కోరుతున్నట్లు మీడియాకు తెలిపారు. ట్రంప్ దోహాలో మాట్లాడుతూ భారతదేశం అమెరికాకు సున్నా సుంకాలతో వాణిజ్య ఒప్పందాన్ని అందించిందని ప్రకటించిన కొద్ది సేపటికే జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## ఛత్తీస్‌గఢ్‌లోని బాలాపూర్ లోయలో పడిన బస్సు: ముగ్గురు మృతి

ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బాలరాంపూర్ జిల్లాలోని లోయలో గురువారం మధ్యాహ్నం బస్సు పడిపోగా ముగ్గురు మృతి చెందారని, 53 మందికి గాయాలయ్యాయని పోలీస్ అధికారి తెలిపారు. ఈ దుర్ఘటన చందో పోలీస్ స్టేషన్ పరిధిలోని కాంతి ఘాట్‌లో జరిగింది. ఆ బస్సులో 70 మంది పెళ్లివారు వెళుతుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. వారంతా శంకర్‌గఢ్ నుంచి పొరుగున ఉన్న జారండ్‌కు వెళుతుండగా ప్రమాదానికి గరయ్యారని ఆ పోలీస్ అధికారి తెలిపారు. 'దుర్ఘటన విషయం తెలియగానే పోలీసు బృందం ఘటనాస్థలికి చేరుకుంది.ఓ మహిళ, పిల్లాడు సహా ముగ్గురు చనిపోయారు. కాగా 53 మందికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని బాలరాంపూర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. వారిలో ఏడుగురిని సుర్‌గుజా జిల్లాలోని అంబికాపూర్‌లో ఉన్న మెడికల్ కాలేజ్‌కు రిఫర్ చేశారు' అని ఆ పోలీస్ అధికారి తెలిపారు. చనిపోయిన వారిని బనేశ్వర్ తిర్కి(18), మహంతి కుజుర్(30), మమేశ్ బడా(13)గా గుర్తించారు. ఇదిలావుండగా బలరాంపూర్ కలెక్టర్ రాజేంద్ర కతర జిల్లా ఆసుపత్రిని సందర్శించారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాల్సింగా అక్కడి అధికారులను ఆదేశించారు.

# నిజమైన పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వండి .కే వీ.పి.ఎస్. జిల్లా అధ్యక్షులు ఆర్ నవీన్ కుమార్

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. ప్రతి గ్రామంలో సర్వే చేయాలి వెరిఫికేషన్ లిస్టులో 80 శాతం - పైగా అనర్హులకు, కాంగ్రెస్ నాయకుల పేర్లు . గ్రామంలో కాంగ్రెస్ నాయకుల అవ్వ.. ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులను గుర్తించడంలో అధికారులు సరైన నిబంధనలు పాటించండి. నిజంగా ఇల్లు లేని పేదవాళ్లను గుర్తించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాయల్ నవీన్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్లు జాబితాను నిజమైన నిరు పేదలకు, ఇల్లు లేని వారందరికీ సొంత ఇంటి స్థలం ఉండి ఇతరుల ఇండ్లలో ఇంటి అద్దెకు ఉంటున్న వారికి ఓకే ఇంటిలో ఉమ్మడిగా ఉన్న కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలి అన్నారు.ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అనేక మంది పేదలు అనేక సంవత్సరాలు నుండి ఇల్లు నిర్మాణం చేసుకోవాలి ఉన్న అనేక మందికి ఆర్థికంగా సహాయం లేకపోవడంతో ఇండ్లు నిర్మాణం చేసుకోలేరు అని తెలిపారు. నిరుపేదలకు ఇల్లు కేటాయించకుండా కాంగ్రెస్ లీడర్లకే ఇందిరమ్మ ఇండ్లు .. కేటాయించాడన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడమే ఇందిరమ్మ ఇండ్లు వెరిఫికేషన్ లిస్ట్ లిస్టులో నిరుపేదల కాకుండా 80 పైగా అనర్హులకు కాంగ్రెస్ నాయకుల పేర్లు గ్రామంలో వెరిఫికేషన్ లిస్టులో ఉండాలని తీరంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.నిజమైన పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వండి



# రాష్ట్రపతి, గవర్నర్‌కు గడువు ఎలా విధిస్తారు?



న్యూఢిల్లీ:పెండింగ్ బిల్లుల ఆమోదం విషయంలో తుదిగడువులు విధిస్తూ సుప్రీంకో ర్టు వెలువరించిన రూలింగ్‌పై భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఇప్పుడు స్పందించారు. రాష్ట్రాలు పంపించే బిల్లులపై కాలాయాపన కుదరదని సుప్రీంకోర్టు రాష్ట్రపతిని, గవర్నర్ల ను ఆదేశించవచ్చా? రాజ్యాంగంలో ఈ వి ధంగా చేయవచ్చునని ఏ ఆర్థికల్ ఏ నిబంధ న చెపుతోందని ప్రశ్నించారు. ఈ క్రమంలో సుప్రీంకోర్టుకు 14 ప్రశ్నలతో తమ స్పందన వెలువరించారు. తమ వద్దకు ఆమోదానికి వచ్చే బిల్లులను రాష్ట్రపతి కానీ గవర్నర్లు కా నీ అసాధారణ రీతిలో తొక్కిపెట్టరాదని, వీటి ఆమోదానికి కాల పరిమితి ఖరారు చేసుకు ని తీరాల్సిందేనని సుప్రీంకోర్టు పేర్కొన డం భారత రాష్ట్రపతి, గవర్నర్ల అధికారాల కు దింపు యత్నంగా కేంద్రం విమర్శించింది. ఇది రాజ్యాంగ అధినేత అధికారాల కోతకు దారితీస్తుంది. పైగా వ్యవస్థల మధ్య అధికార వినిమయం విషయంలో ఉండే లక్షణరేఖలను దాటివేసినట్లు అవుతుందని ఆక్షేపించారు . ఈ దశలో రాష్ట్రపతి ద్వారా సు ప్రీంకోర్టుకు పలు అంశాల ప్రస్తావనతో కూ డిన లేఖ అందింది.రాజ్యాంగం ప్రకారం త మకు ఉండే అత్యంత అసారణ 143(1) అధికరణను వినియోగించుకుంటూ రాష్ట్రపతి సుప్రీంకోర్టుకు తమ నుంచి నిరసన వం టి లేఖను పంపించారు. ఏదైనా విషయంలో చట్టపరమైన సందేహం తలెత్తితో , వివరణ కావాలనుకుంటే రాష్ట్రపతి ఈ సంబంధిత ఆర్టికల్ వాడుకుని సుప్రింకోర్టుకు వారి అభిప్రాయం కోసం లేఖపంపించవచ్చు . లేదా నిరసన తెలియచేయవచ్చు. తమిళనాడులో డిఎంకె ప్రభుత్వ ఆమోదిత బిల్లులను గవర్నర్ తొక్కిపెట్టడం , రాష్ట్రపతి నుంచి ఆమోదముద్ర రాకపోవడం తీవ్ర వివాదం అయ్యి, విషయం చివరికి సుప్రీంకోర్టు వరకూ వెళ్లింది. గడువు విధించచ్చుననే నిబంధన ఏదీ లేనప్పుడు సుప్రీంకోర్టు సంబంధిత తీర్పు వెలువరించడం ఎంతవరకు సబబు అని రాష్ట్రపతి నిరసన వ్యక్తం చేసినట్లు , ఈ స్పందన దేశ ప్రథమ పౌరురాలు నుంచి ఇటీవలే వ్యక్తం అయినట్లు వెల్లడైంది. తాజాగా రాష్ట్రపతి స్పందన విషయంలో తదుపరి పరిశీలనకు ఇప్పుడు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు తీసుకున్న గవాయ్ త్వరలోనే రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిసింది.

1గవర్నరకు బిల్లు వచ్చినప్పుడు తీసుకోవల్సిన నిర్ణయంపై రాజ్యాంగపరమైన ప్రత్యామ్నాయాలు ఏమిటీ? 2 మంత్రి మండలి సిఫార్సుల ఆమోదం వెంటనే చేయాల్సి ఉంటుందా?లేక ఆర్టికల్ 200 పరిధిలో దక్కే రాజ్యాంగ మార్గాలను వినియోగించకునే వీలు ఉండదా? 3 ఆర్టికల్200 పరిధిలో గవర్నర్లు బిల్లుల విషయంలో తమ రాజ్యాంగపరమైన అధికారం వినియోగించుకోవడం న్యాయబద్ధమా కాదా? 4 గవర్నరు చర్యలను జుడిషియల్ సమీక్ష ద్వారా మార్చేందుకు రాజ్యాంగపరంగా అవకాశం ఉందా? 5 గవర్నర్లు కాల పరిమితిలోగానే బిల్లుల ఆమోదం తెలియచేయాలనే నిర్థిష్ట నిబంధన లేనప్పుడు సంబంధిత విషయంలో సుప్రీంకోర్టు ఆదేశాలు వెలువరించడానికి వీలుంటుందా? 6 వివాదాస్పద సంబంధిత విషయంలో రాష్ట్రపతి తమకు ఉండే 201 అధికరణను వాడుకునేందుకు వీలులేదా? 7 బిల్లులు సంబంధించి గవర్నర్లు, రాష్ట్రపతికి నిర్ణీతమైన రాజ్యాంగ అవకాశాలు ఉన్నప్పుడు వాటి గురించి సుప్రీంకోర్టు అభిప్రాయాలు తీసుకోవల్సిన అవసరం ఉంటుందా? 8కొన్ని బిల్లుల విషయంలో గవర్నర్లు లేదా రాష్ట్రపతి ఆమోదం నిలిపివేత జరిగినప్పుడు వారు సంబంధిత రాజ్యాంగ ఆర్టికల్ అధికారాలను వాడుకున్నప్పుడు,9బిల్లుల విషయంలో గవర్నర్లు రాష్ట్రపతికి ఉండే అధికారాలను రాజ్యాంగంలోని ఏ నిబంధనల మేరకు మార్చడానికి వీలుంటుంది? అసలు మార్చడానికి వీలుందా? 10 రాజ్యాంగ ప్రతినిధుల ఆమోదాలు లేకుండా చట్టసభల్లో ఆమోదిత బిల్లు ఉనికికి రావచ్చా? 11 రాజ్యాంగ అధినేతల అధికార ప్రస్తావన లేదా సవాలు పరిధిలోకి వచ్చే విషయాను సుప్రీంకోర్టు ఏ అధికార పరిధిలో విచారిస్తుంది? ఏ అధికారంతో రూలింగ్ ఇస్తుంది? 12 రాష్ట్రపతికి ఆదేశాలు వెలువరించేలా చేసే అధికారాలు సుప్రీంకోర్టుకు ఉన్నాయా? ఉంటే రాజ్యాంగంలో ఏ ఆర్టికల్ పరిధిలో దీనిని పేర్కొన్నారు? తెలియచేస్తారా? 13 బిల్లుల విషయాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదాలు తలెత్తితే సుప్రీంకోర్టు కలుగచేసుకునే సందర్భాలలో పాటించాల్సిన పద్ధతులు ఏమిటి? 14ఏమైనా బిల్లులు చట్టసభల ఆమోదం పొందినప్పటికీ అవి కొన్ని కారణాలతో వీటిని ఆమోదించే విషయంలో కేంద్రం తరపున గవర్నర్లు వీటిని నిలిపివేయవచ్చా? ఈ విషయంలో రాష్ట్రపతికి తెలియచేస్తే తప్పు ఉంటుందా? ఈ విషయంలో సుప్రీం స్పందన అవసరం అధికారానికి వీలుంటుందా? తమిళనాడు గవర్నర్ ఎన్ రవిపై స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లడం విచారణల క్రమంలో ఎప్రిల్ 8వ తేదీన వెలువడ్డ సుప్రీంకోర్టు తీర్పు రాష్టపతికి , గవర్నర్లకు బిల్లుల ఆమోదం విషయంలో ఉండే సంపూర్ణ అధికారాలపై పలు ధర్మసందేహాలు వ్యక్తపర్చే రీతిలో ఉన్నాయి. ఇప్పుడు సంబంధిత విషయంలో సుప్రీంకోర్టుకు రాష్ట్రపతి ప్రశ్నలు సంచలనానికి దారితీశాయి.

# కామెడీ సీన్‌గా మారిన పాక్ ప్రధాని టూర్.. మరోసారి ప్రపంచం ముందు పాకిస్థాన్






పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నంత మాత్రాన నక్క పులి అయిపోతుందా..? నక్క ఎన్ని జిత్తులమారి వేషాలేసినా.. పులి పంజాను తట్టుకోగలుగుతుందా..? ప్రపంచం తలకిందులైనా జరగనీ పనులివి. ఇప్పుడు పాకిస్థాన్ ఇదే పనిచేస్తోంది. దుర్భేద్యమైన ఆయుధ సంపత్తి ఉన్న భారత్‌ను చూసి.. సైన్యానికి కనీసం బూట్లు కొనివ్వలేని పాక్ వాతలు పెట్టుకోవడం హాస్యాస్పదంగా మారింది.%పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నంత మాత్రాన నక్క పులి అయిపోతుందా..? నక్క ఎన్ని జిత్తులమారి వేషాలేసినా.. పులి పంజాను తట్టుకోగలుగుతుందా..? ప్రపంచం తలకిందులైనా జరగనీ పనులివి. ఇప్పుడు పాకిస్థాన్ ఇదే పనిచేస్తోంది. దుర్భేద్యమైన ఆయుధ సంపత్తి ఉన్న భారత్‌ను చూసి.. సైన్యానికి కనీసం బూట్లు కొనివ్వలేని పాక్ వాతలు పెట్టుకోవడం హాస్యాస్పదంగా మారింది. భారత్ ప్రధానిని.. పాక్ ప్రధాని కాపీ కొట్టిన విధానం కామెడీగా తాయారైంది. పాక్ పైరసీ వ్యవహారం మరోమారు ప్రపంచదేశాలకు తెలిసిపోయింది..!ప్రపంచదేశాలు సైతం భారత్‌ను టచ్ చేయాలంటే వణికిపోయేలా మోదీ చుట్టూ అలంకరణలా మిగ్-29 యుద్ధవిమానాలతో పాటు శత్రువుల మిసైళ్లను క్షణాల్లోనే గాల్లో ధ్వంసం చేసే %ూ%-400. ఇక మోదీ ఆరేంజ్ సీన్లు, స్పీచ్‌లు చూసి నిద్రపట్టని పాకిస్తాన్ ప్రధానమంత్రి.. పైరసీ కాపీలా మారిపోయారు. మోదీ సైనికులను కలిసి ఉత్సాహాన్ని నింపినట్లే.. ఈయన కూడా పాక్ సైన్యాన్ని కలిశారు. అదంపూర్‌లో మోదీ ఏం చేశారో.. షహబాజ్ షరీఫ్ అదే రిపీట్ చేయబోయి కాపీ మాస్టర్‌లా తయారయ్యారు.ఎయిర్‌బేస్‌లో మోదీ ల్యాండైతే%ో% షరీఫ్ మాత్రం చుట్టూ ఎడారిలా ఉన్న ప్రాంతంలో హడావుడి చేశారు. ఓవైపు మిగ్-29, మరోవైపు %ూ%-400తో మోదీ కనిపిస్తే.. పాక్ ప్రధాని మాత్రం కూలిపోయిన శకలాలు, పిల్లల ఎగ్జిబిషన్‌కి పెట్టిన డమ్మీ ఆయుధాల్లాంటి వాటితో ఓవరాక్షన్ చేశారు. మోదీ సైనికుల్లో ఒకడిలా కలిపోయిన షేక్ హ్యాండిస్తే, షరీష్ సైతం ఈ సీన్‌ని కూడా కాపీ కొట్టి కామెడీ పండించారు. సెల్యూట్ సైనికా%ో% మీ సేవలను దేశం ఎన్నటికీ మరవదికా.. అంటూ మోదీ అదిరిపోయే స్పీచ్ ఇచ్చారు. వందేమాతరం, వందేమాతరం అంటూ సైనికుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఇక్కడ షరీఫ్ సైతం ఏదో మాట్లాడుతూ%ో% పాక్ సైన్యంతో నినాదాలు చేయించడం హాస్యాస్పదంగా మారింది.మొత్తంగా.. పైన చెప్పుకున్నట్లు పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లుగా తయారైంది పాక్ ప్రధాని పరిస్థితి. భారత్ జోలికొస్తే ఊచకోతే.. ఇక బోర్డర్‌లో ఉన్న సామాన్యుడిని సైతం టచ్ చేయలేరంటూ ప్రపంచదేశాలకు తెలిసేలా మోదీ వ్యహరిస్తే.. సిల్లీగా ఆయనను కాపీ కొట్టి అట్టర్ ఫ్లాఫ్ అయ్యారు పాక్ ప్రధాని. మోదీ టూర్‌లో దేశభక్తి ఉట్టిపడితే.. షరీఫ్ పర్యటనలో మాత్రం ఏం లేకపోయినా హడావుడి చేసినట్లుగా కనిపించింది. టచ్ చేసి చూడు అనేలా మోదీ బ్యాక్‌గ్రౌండ్‌లో మిస్సైల్స్ ఉంటే.. పాక్ ప్రధాని ఆకులు చుట్టిన ఫిరంగి ముందు హల్‌చల్ చేయడం కామెడీగా తయారైంది

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలు.




గన్నేరువరం మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గంప వెంకన్న ఆధ్వర్యంలో జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ ఆవరణలో మానకొండూరు మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ఎస్ ముఖ్య నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి నియోజకవర్గంలో దళితులకు 50% ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి డి హెచ్ పి ఎస్



డి హెచ్ పి ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా ఈ రోజు అబ్దుల్లాపూర్ మెట్ మండల ఎమ్మార్వో .. మెట్టు మండల ఎమ్మార్వో గార్లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ప్రతి నియోజకవర్గం లో ఇందిరమ్మ ఇళ్లలో దళితులకు 50% వాటా కేటాయించాలి. డబుల్ బెడ్ రూమ్ కేటాయించిన వారికి శాశ్వత నివాస పత్రాలను అందజేయాలి. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి ఇంటి స్థలము మరియు పింఛను మంజూరు చేయాలి. 2009 విద్య హక్కు చట్ట ప్రకారం ప్రవేట్ పాఠశాలలో దళిత విద్యార్థులకు 25% రిజర్వేషన్లు అమలు చేయాలి. 2018 - 2023 ఇండస్ట్రీ కార్పొరేషన్ రుణాల సబ్సిడీలను విడుదల చేయాలి. కార్యక్రమంలో పాల్గొన్న వారు డి హెచ్ పి ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దాసరి మల్లేష్ గారు, జిల్లా సహాయ కార్యదర్శి మంచాల ఆంజనేయులు గారు, ఎల్ బి నగర్ నియోజక వర్గ కార్యదర్శి పాల్వాయి సురేందర్ గారు, ఎల్ బి నగర్ నియోజక వర్గ కార్యనిర్వాక అధ్యక్షుడు ఎన్నమల శ్రీకాంత్ గారు, ఎల్ బి నగర్ నియోజక వర్గ సహాయ కార్యదర్శి సుదల రాఘవేందర్ రావు గారు, హయత్ నగర్ మండల కార్యదర్శి ఆదిలక్ష్మి గారు

# బ్రిడ్జి కోసం ఎదురుచూస్తున్న మూడు మండలాల ప్రజలు....

## మానేరు బ్రిడ్జి జేపీసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్



కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండల యస్వాడ గ్రామంలోనిమైసమ్మ గుట్ట నుండి కరీంనగర్ లారెల్ స్కూల్ స్మశాన వాటిక పక్క కిలోమీటర్ పావు బ్రిడ్జి వెంటనే నిర్మించాలని, మానేరు బ్రిడ్జి జేఏసీ అధ్యక్షులు సంపత్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఈ బ్రిడ్జి వేస్తే గన్నేరువరం మండలం 9 కిలోమీటర్లు బెజ్జంకి 20 కిలోమీటర్లు ఇల్లంతకుంట 23 కిలోమీటర్లు వస్తది ఈ మూడు మండలాల ప్రజలు 11 సంవత్సరాల నుంచి ఎన్నో ఉద్యమాలు చేస్తున్నారు. బ్రిడ్జి కోసం ఎదురు చూస్తున్నా, మూడు మండలాల ప్రజలు బ్రిడ్జి వేస్తే విద్యకు వైద్యానికి దగ్గర ఉంటదని కోరుతున్న మూడు మండలాల ప్రజలు డ్యామ్ చేయబట్టి ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోయినాయి సరియైన టైంకు వైద్యం అందక దూర భారం చేయబట్టి ఎంతోమంది విద్యకు దూరమైనారు. ఈ డ్యామ్ చేయబట్టి ఈ మూడు మండలాలు మారుమూల ప్రాంతంగా మిగిలిపోయినాయి. ఈ నాలుగు మండలాల ప్రజలు బ్రిడ్జి ఎప్పుడు అయితది అని ఎదురుచూస్తున్నారు. రాజకీయ నాయకులు ఎలక్షన్ టైం లో మేము ఏపిస్తామని హామీలిస్తున్నారు. ఎలక్షన్ అయిపోయినంక ముఖం చాటేస్తున్నారు. ఓట్లు దండుకున్నాక ఇటు అచ్చుడు లేదు చూసుడు లేదు రాజకీయ నాయకుల లబ్ధి కొరకు పోరాటం లేని కాడ పరిశీలిస్తున్నారు. మేము పోరాటం చేసేది సుమారు 11 సంవత్సరాల అయితుంది. పోరాటం చేయబట్టి ఎన్నో ప్రోగ్రాంలు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం. ఈ గౌరవ ఎమ్మెల్యే పోరాటం ఒక కాడ చేస్తే ఎవరో నాయకుని మెప్పు కొరకు చొక్క రావు పల్లె పరిశీలించినాడు, ఆ ఊరు గ్రామ ప్రజలు ఏ ఒక్క రోజు కూడా పోరాటంలో పాల్గొనలేదు, అక్కడికి పోయి ఎందుకు పరిశీలించినట్టు ఇప్పుడు మైసమ్మ గుట్ట దగ్గర నీళ్లు తక్కువ ఉన్నాయి. కాబట్టి ఇక్కడికి మన గౌరవ కేంద్ర మినిస్టర్ బండి సంజయ్ అన్న గౌరవ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్తన్న మైసమ్మ గుట్ట దగ్గరికి వచ్చి వెంటనే బ్రిడ్జి పరిశీలించాలని మళ్లీ వర్షాలు పడితే నీళ్లు ఎక్కువ అయితఈ కాబట్టి ఇక్కడ వచ్చి పరిశీలించాలి, లేక పోతే ఈ ఉద్యమం ఇంకా ఆగది గౌరవ ఎమ్మెల్యే గ ఎవరు మెప్పు కొరకు పోయి అక్కడ బ్రిడ్జి పరిశీలించాడు కాదు మైసమ్మ గుట్ట నుండి బ్రిడ్జి వేస్తే మూడు మండలాలకు హైదరాబాదుకు నిజాంబాద్ కు జగిత్యాల్ కు బైపాస్ అయితది మైసమ్మ గుట్ట దగ్గర డ్యామ్ లో పోయి మునగంది మినిమమ్ ఒక 3,000 ఎకరాలు ఉన్నది అది పర్యాటక కేంద్రంగాని గవర్నమెంట్ ఆఫీసులకు గాని పనిచేస్తది దేశంలో రెండోది మానస దేవి టెంపుల్ ఉన్నది. ఏరియాలో మైలారం మల్లికార్జున స్వామి గుట్ట దగ్గర పర్యట కేంద్రం చేయొచ్చని ఈ ప్రాంతం ఎంతో డెవలప్ అయితదని తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల్లో తన పేరు రాలేదని సెల్ టవర్ ఎక్కిన వ్యక్తి

కాంగ్రెస్ నాయకులు అడిగిన డబ్బులు చెల్లించకపోవడంతో ఇందిరమ్మ ఇండ్ల జాబితా నుండి తన పేరును తొలగించారని ఆరోపిస్తున్న సాయిలునిజామాబాద్ రూరల్ మండలం మల్లారం గ్రామంలో.. మొదటి లిస్టులో అర్హుడుగా ప్రకటించి ఫైనల్ లిస్టులో తన పేరు రాలేదని ఆవేదనకు గురై సెల్ టవర్ ఎక్కిన జల్లపురం సాయిలు అనే నిరుపేదగత కొద్ది సంవత్సరాల నుండి భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి అద్దె ఇంట్లో ఉంటున్న సాయిలు



అధికారులు తనకు న్యాయం చేయాలంటూ సెల్ టవర్ ఎక్కి నిరసన వ్యక్తం చేస్తున్న సాయిలు

# చేతగాని ఎమ్మెల్యే మంత్రి జూపల్లి కృష్ణారావు ని యువత నిలదీయాలి



ఒక మంత్రి గా, ఎమ్మెల్యే గా కొల్లాపూర్ ను అభివృద్ధి చేయని అసమర్థత ఎమ్మెల్యే మంత్రి జూపల్లి కృష్ణారావు ను గ్రామాలలోకి వచ్చినప్పుడు ఏమి అభివృద్ధి చేశావంటూ యువత, నిరుద్యోగులు ప్రజలు నిలదీయాలని నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు.

నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లోని బిజెపి పార్టీ కార్యాలయం లో గురువారం మధ్యాహ్నం జరిగిన విలేకరుల సమావేశం లో నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి పార్టీ నూతన అధ్యక్షులు వేముల నరేంద్ర రావు ఆధ్వర్యంలో జరిగిన బిజెపి పార్టీ కార్యకర్తల సమావేశంలో ఏలేని సుధాకర్ రావు మాట్లాడుతూ కొల్లాపూర్ కు గత 25 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా మంత్రిగా పట్టిన శని జూపల్లి కృష్ణారావు అని విమర్శించారు. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గమునకు గత ఐదు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసిన జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గమునకు ఒక్కటంటే ఒక ఉపాధి పరిశ్రమను తీసుకొచ్చారా..? అభివృద్ధి పనిని తీసుకోవచ్చారా..? ఎమ్మెల్యేగా మంత్రిగా నీవు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గమునకు చేసిన ఒక్కటంటే ఒక్క పనిని చూపించగలవా అని గ్రామాలలోకి వచ్చే జూపల్లి కృష్ణారావును యువత ముఖ్యంగా నిరుద్యోగులు ప్రజలు నిలదీయాలని వెల్లేని సుధాకర్ రావు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు, మంత్రి కొల్లాపూర్ ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావుకు ప్రజలను దోచుకుని దాచుకోవడమే పని అని జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ ఎమ్మెల్యేగా రాష్ట్ర మంత్రిగా అయిన తర్వాత కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లో నిత్యం దోపిడీ కబ్జా ఇసుక దందాలు హత్యా రాజకీయాలు పెట్రేగిపోతున్నాయని ఆయన తీవ్రం గా విమర్శించారు. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధికి ఏదైనా ఒక మంచి పనిని చేసిందంటే అది బిజెపి వల్లనే అయ్యిందని బిజెపి పార్టీ అధికారం లోకి వస్తేనే కొల్లాపూర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన కొల్లాపూర్ ప్రజలకు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం లో 10 ఏళ్ల పాటు ఒక కుటుంబ పాలన వలన ప్రజలు విసిగివేసారి ఆ పార్టీని దూరం చేసుకుని కల్లబొల్లి మాటలు చెప్పినా మోసాలు అసత్యాలు పలికిన కాంగ్రెస్ పార్టీని నమ్మి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తెచ్చుకుంటే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పాలకులు చేతకాని అసమర్థ పాలన ను చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పాలనతో ప్రజలు విసిగి వేసారి పోతున్నారని ఏ ల్లేని సుధాకర్ రావు అన్నారు. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గము నకు 165 కే జాతీయ రహదారిని బిజెపి పార్టీ యే మంజూరు చేసిందని పర్యాటక అభివృద్ధికి ఎన్నో పథకాలను రూపొందించి వాటిని అమలు చేసే దిశగా బిజెపి పార్టీ కృషి చేస్తుందని ప్రపంచం లోనే భారత దేశం లోనే ఎక్కడ లేని విధం గా సోమశిల దగ్గర కృష్ణా నదిపై ఐకాన్ తీగల వంతెన నిర్మాణము ను కూడా బిజెపి పార్టీ ప్రభుత్వమే మంజూరు చేసిందని వంతెన నిర్మాణానికి టెండర్లు పూర్తయినయని త్వరలోనే వంతెన నిర్మాణ పనులు మొదలు కావడం జరుగుతుందని, వంతెన నిర్మాణానికి కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లో బిజెపి పార్టీ అధికారం లో లేకున్నా కొల్లాపూర్ అభివృద్దె ధ్యేయం తాను బిజెపి పార్టీ ఆధ్వర్యం లో కృషి చేయడం జరిగిందని ఏళ్లేని సుధాకర్ రావు అన్నారు. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధికి ఏమాత్రం కృషి చేయని కొల్లాపూర్ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కొరకు గ్రామాలలోకి వచ్చినప్పుడు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజక అభివృద్ధికి యువతకు నిరుద్యోగుల ఉపాధి కొరకు నీవేమి మంచి పని చేశావు అంటూ ప్రజలు నిరుద్యోగులు చేతకాని మంత్రి జూపల్లి కృష్ణారావును నిలదీయాలని ఎల్లేని సుధాకర్ రావు ప్రజలకు పిలుపునిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామ గ్రామాన బిజెపి పార్టీ ని ప్రజలు గెలిపించి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని 170 గ్రామాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

భారతదేశం లో అత్యధిక సభ్యత్వం కలిగి ఉన్న ఏకైక అతిపెద్ద పార్టీ భారతీయ జనతా పార్టీ అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం లో భారతదేశం వెలిగిపోతున్నదని ఎలాంటి మచ్చ లేకుండా కుంభకోణాలకు ఆస్కారం లేకుండా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి ధ్యేయం గా కులాలకు మతాలకు ప్రాంతీయాలకు అతీతం గా ప్రధాని నరేంద్ర మోడీ భారతీయ జనతా పార్టీ భారతదేశం లో కృషి చేస్తున్నదని ఎల్లెని సుధాకర్ రావు అన్నారు.

హిమాలయ పర్వతాలంతా ఎత్తు ఉన్న భారతదేశాన్ని ఎవరు ఏమాత్రం కదిలించలేరని ఇటీవల కాశ్మీర్ పుల్ హామ్ జిల్లాలో కొందరు ముష్కరులు భారతీయ పర్యా ట కులపై జరిపిన అమానుష దాడికి ప్రతీకారము గా పాకిస్తాన్లోని ఉగ్రవాదులపై భారత దేశ సైన్యం నావికా సిబ్బంది వీరోచిత పోరాటం పాకిస్తాన్ లోని ముష్కరులకు పాకిస్తాన్ లో ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న వారికి తగిన బుద్ధి చెప్పడం జరిగిందని భారతదేశాన్ని ఏమాత్రం కదిలించిన అందుకు బాధ్యులైన ఏ దేశమైనా ఎవరైనా ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యం లోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం తీసుకునే చర్యలలో మాడిమసైపోతారని ఉగ్రవాదులను భారతదేశము పై దాడి చేసే వారిని ఏళ్లేని సుధాకర్ హెచ్చరించారు.

ఈ సమావేశం లో నాగర్ కర్నూల్ జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులు వేముల నరేంద్ర రావు, కొల్లాపూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కేతురి నారాయణ, కొల్లాపూర్ పట్టణ బిజెపి అధ్యక్షులు కాదం శ్రీనివాస్, తమటం శేఖర్ గౌడ్, అన్వేష్, ములే భరత్ తదితరులు ఉపస్థితి అయ్యారు.

# రైతులకు సహకరించాలి కలెక్టర్ ఆదేశాలు



ధాన్యం ఎగుమతిలో లారీల సంఖ్య పెంచి రైతులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ లారీ కాంట్రాక్టర్లను ఆదేశించారు.

గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, జిల్లా పౌరసరఫరాల అధికారి సురేష్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ జగదీష్, లారీ కాంట్రాక్టర్లతో ధాన్యం ఎగుమతి లారీలు సంఖ్య పెంపుపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూరైతులు పండించిన పంటకు మద్దతు ధరను కల్పిస్తూ ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తుందని , లారీ కాంట్రాక్టర్లు ఎక్కువ లారీలను పంపి కొనుగోలు కేంద్రాల ధాన్యాన్ని లోడింగ్ చేసుకుని మిల్లులకు తరలించాలని కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు,రైతులకు సహకరించాలన్నారు.కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయి..... సీఐ జి. సదన్ కుమార్.




## ట్రాక్టర్ యజమానులకు అవగాహన సదస్సు..

గన్నేరువరం మండలంలో అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని తిమ్మాపూర్ రూరల్ సీఐ జి సదన్ కుమార్ అన్నారు. గురువారం గన్నేరువరం పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్లో ఇసుక ట్రాక్టర్ యజమానులతో ఇసుక రవాణా పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ యజమానులు తప్పకుండా డీడీలు తీసుకొని నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా రవాణా చేసుకోవాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ఇసుక రవాణా చేస్తూ పట్టుపడితే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్సై అరుణ్, ఏ ఎస్ ఐ రాధాకృష్ణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యాదాద్రి ఆలయానికి చేరుకున్న సుందరిమణులు



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి కొండ క్షేత్రానికి కంటెస్టెంట్ విశ్వ సుందరీమణులు గురువారం చేరుకున్నారు. నృత్య ప్రదర్శనలు కోలాటాలు, భక్తి కీర్తనలతో విశ్వ సుందరి మణులకు ఆలేరు శాసనసభ్యులు , ప్రభుత్వ విప్పు బీర్ల అయిలయ్య దంపతులు , యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు యాదగిరిగుట్ట ఆలయ ఈవో అండ్ కమిషనర్ వెంకట్రావు స్వాగతం పలికారు. వీరితోపాటు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు.

## గచ్చిబౌలిలో బోర్డు తిప్పేసిన సాఫ్ట్‌వేర్ కంపెనీ




ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఒక్కో నిరుద్యోగి వద్ద రూ.2 లక్షలు వసూలు చేసిన ప్యూరోపాల్ క్రియేషన్స్ %ఢ% ఐటీ సొల్యూషన్స్ కంపెనీ ట్రైనింగ్ పూర్తయ్యాక నియామక పత్రాలు ఇస్తామని, 2 నెలలు ట్రైనింగ్ పేరుతో కాలయాపన చేశాక బోర్డు తిప్పేసిన కంపెనీ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన 200 మంది బాధితులు.

# రాష్ట్రపతి, గవర్నర్‌కు గడువు ఎలా విధిస్తారు? వీటిపై రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేయనున్న సిజెఐ

న్యూఢిల్లీ:పెండింగ్ బిల్లుల ఆమోదం విషయంలో తుదిగడువులు విధిస్తూ సుప్రీంకో ర్టు వెలువరించిన రూలింగ్‌పై భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇప్పుడు స్పందించారు. రాష్ట్రాలు పంపించే బిల్లులపై కాలాయాపన కుదరదని సుప్రీంకోర్టు రాష్ట్రపతిని, గవర్నర్ల ను ఆదేశించవచ్చా? రాజ్యాంగంలో ఈ వి ధంగా చేయవచ్చునని ఏ ఆర్థికల్ ఏ నిబంధ న చెపుతోందని ప్రశ్నించారు. ఈ క్రమంలో సుప్రీంకోర్టుకు 14 ప్రశ్నలతో తమ స్పందన వెలువరించారు. తమ వద్దకు ఆమోదానికి వచ్చే బిల్లులను రాష్ట్రపతి కానీ గవర్నర్లు కా నీ అసాధారణ రీతిలో తొక్కిపెట్టరాదని, వీటి ఆమోదానికి కాల పరిమితి ఖరారు చేసుకు ని తీరాల్సిందేనని సుప్రీంకోర్టు పేర్కొన డం భారత రాష్ట్రపతి, గవర్నర్ల అధికారాల కు దింపు యత్నంగా కేంద్రం విమర్శించింది. ఇది రాజ్యాంగ అధినేత అధికారాల కోతకు దారితీస్తుంది. పైగా వ్యవస్థల మధ్య అధికార వినిమయం విషయంలో ఉండే లక్షణరేఖలను దాటివేసినట్లు అవుతుందని ఆక్షేపించారు . ఈ దశలో రాష్ట్రపతి ద్వారా సు ప్రీంకోర్టుకు పలు అంశాల ప్రస్తావ-నతో కూ డిన లేఖ అందింది.రాజ్యాంగం ప్రకారం త మకు ఉండే అత్యంత అసారణ 143(1) అధికరణను వినియోగించుకుంటూ రాష్ట్రపతి సుప్రీంకోర్టుకు తమ నుంచి నిరసన వం టి లేఖను పంపించారు. ఏదైనా విషయంలో చట్టపరమైన సందేహం తలెత్తితో , వివరణ కావాలనుకుంటే రాష్ట్రపతి ఈ సంబంధిత ఆర్టికల్ వాడుకుని సుప్రింకోర్టుకు వారి అభిప్రాయం కోసం లేఖపంపించవచ్చు . లేదా నిరసన తెలియచేయవచ్చు. తమిళనాడులో డిఎంకె ప్రభుత్వ ఆమోదిత బిల్లులను గవర్నర్ తొక్కిపెట్టడం , రాష్ట్రపతి నుంచి ఆమోదముద్ర రాకపోవడం తీవ్ర వివాదం అయ్యి, విషయం చివరికి సుప్రీంకోర్టు వరకూ వెళ్లింది. గడువు విధించచ్చుననే నిబంధన ఏదీ లేనప్పుడు సుప్రీంకోర్టు సంబంధిత తీర్పు వెలువరించడం ఎంతవరకు సబబు అని రాష్ట్రపతి నిరసన వ్యక్తం చేసినట్లు , ఈ స్పందన దేశ ప్రథమ పౌరురాలు నుంచి ఇటీవలే వ్యక్తం అయినట్లు వెల్లడైంది. తాజాగా రాష్ట్రపతి స్పందన విషయంలో తదుపరి పరిశీలనకు ఇప్పుడు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు తీసుకున్న గవాయ్ త్వరలోనే రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిసింది.

1గవర్నరకు బిల్లు వచ్చినప్పుడు తీసుకోవల్సిన నిర్ణయంపై రాజ్యాంగపరమైన ప్రత్యామ్నాయాలు ఏమిటీ? 2 మంత్రి మండలి సిఫార్సుల ఆమోదం వెంటనే చేయాల్సి ఉంటుందా?లేక ఆర్టికల్ 200 పరిధిలో దక్కే రాజ్యాంగ మార్గాలను వినియోగించకునే వీలు ఉండదా? 3 ఆర్టికల్200 పరిధిలో గవర్నర్లు బిల్లుల విషయంలో తమ రాజ్యాంగపరమైన అధికారం వినియోగించుకోవడం న్యాయబద్ధమా కాదా? 4 గవర్నరు చర్యలను జుడిషియల్ సమీక్ష ద్వారా మార్చేందుకు రాజ్యాంగపరంగా అవకాశం ఉందా? 5 గవర్నర్లు కాల పరిమితిలోగానే బిల్లుల ఆమోదం తెలియచేయాలనే నిర్థిష్ట నిబంధన లేనప్పుడు సంబంధిత విషయంలో సుప్రీంకోర్టు ఆదేశాలు వెలువరించడానికి వీలుంటుందా? 6 వివాదాస్పద సంబంధిత విషయంలో రాష్ట్రపతి తమకు ఉండే 201 అధికరణను వాడుకునేందుకు వీలులేదా? 7 బిల్లులు సంబంధించి గవర్నర్లు, రాష్ట్రపతికి నిర్ణీతమైన రాజ్యాంగ అవకాశాలు ఉన్నప్పుడు వాటి గురించి సుప్రీంకోర్టు అభిప్రాయాలు తీసుకోవల్సిన అవసరం ఉంటుందా? 8కొన్ని బిల్లుల విషయంలో గవర్నర్లు లేదా రాష్ట్రపతి ఆమోదం నిలిపివేత జరిగినప్పుడు వారు సంబంధిత రాజ్యాంగ ఆర్టికల్ అధికారాలను వాడుకున్నప్పుడు, 9బిల్లుల విషయంలో గవర్నర్లు రాష్ట్రపతికి ఉండే అధికారాలను రాజ్యాంగంలోని ఏ నిబంధనల మేరకు మార్చడానికి వీలుంటుంది? అసలు మార్చడానికి వీలుందా? 10 రాజ్యాంగ ప్రతినిధుల ఆమోదాలు లేకుండా చట్టసభల్లో ఆమోదిత బిల్లు ఉనికికి రావచ్చా? 11 రాజ్యాంగ అధినేతల అధికార ప్రస్తావన లేదా సవాలు పరిధిలోకి వచ్చే విషయాను సుప్రీంకోర్టు ఏ అధికార పరిధిలో విచారిస్తుంది? ఏ అధికారంతో రూలింగ్ ఇస్తుంది? 12 రాష్ట్రపతికి ఆదేశాలు వెలువరించేలా చేసే అధికారాలు సుప్రీంకోర్టుకు ఉన్నాయా? ఉంటే రాజ్యాంగంలో ఏ ఆర్టికల్ పరిధిలో దీనిని పేర్కొన్నారు.

సత్యమేవ జయతే


# రక్తం పీల్చేసే.. తలసేమియా!

**రక్తం..**

**శరీరాన్ని నడిపిస్తుంది. రక్త ప్రసరణ నిరంతర ప్రక్రియ. శరీరం చేసే పని.. ఖర్చయిన రక్తాన్ని బట్టి కొత్త రక్తం ఉత్పత్తి అవుతుంది. కానీ.. కొందరు చిన్నపిల్లల్లో రక్తం నీళ్లు తాగినట్లే ఖర్చవుతుంది. ఉత్పత్తి కూడా మందగిస్తుంది. మరి బతికేది ఎట్లా? శరీరం పనిచేసేది ఎట్లా? నిరంతరాయంగా రక్తం ఎక్కించడం ఒక్కటే మార్గం. మే 8న అంతర్జాతీయ తలసేమియా దినోత్సవం సందర్భంగా దీని గురించి తెలుసుకుందాం!అవయవాలన్నీ సక్రమంగా పని చేయాలంటే రక్తం అవసరం. మానవ జీవక్రియలన్నీ రక్త ప్రసరణ ఆధారంగానే జరుగుతాయి. ఎర్ర రక్తకణాలైనా.. తెల్ల రక్తకణాలైనా సమాన స్థాయి లో ఉంటేనే ఆరోగ్యంగా ఉంటా రు. అయితే కొందరి శరీరంలో ఎర్ర కణాలు తగ్గుతాయి. అవసరమైనంత రక్తం ఉత్పత్తి కాదు. ఇదే తలసేమియా.**



### ఏంటీ తలసేమియా?

ఎముక మూలుగలో హిమోగ్లోబిన్ ఉండే ఎర్రరక్తకణాల ఉత్పత్తి నిలిచిపోవడాన్ని తలసేమియా వ్యాధి అంటారు. మేనరికపు వివాహాలు చేసుకున్న తల్లిదండ్రుల వల్ల జన్యుపరంగా ఇది సంక్రమిస్తుంది. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ లెక్కల ప్రకారం ప్రపంచంలో 4.5% మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. 25% మంది పుట్టుకతోనే ఈ వ్యాధిగ్రస్తులయ్యే ప్రమాదం ఉంది. మిగతా 25% మంది సంపూర్ణ ఆరోగ్యవంతులు కావచ్చు. మరో 50% కేవలం వాహకులుగా మిగిలిపోవచ్చు. వీరికి పెద్దగా సమస్యలు ఉండవు. కానీ మరో వాహకుడి ద్వారా కలిగిన సంతానానికి మాత్రం తలసేమియా వస్తుంది.

### ఎన్ని రకాలు? తలసేమియా రెండు రకాలు.

**1.ఆల్ఫా తలసేమియా ఇది రెండు రకాలు.**

హిమోగ్లోబిన్ హెచ్: ఎముకల సంబంధిత సమస్యలు వస్తాయి. నుదురు, దవడల వద్ద ఎముకలు పరిమాణానికి మించి పెద్దగా ఉంటాయి. బుగ్గలు పెరుగుతుంటాయి. కామెర్లు సోకి, చర్మం పసుపురంగులోకి మారిపోతుంది. కళ్లల్లోని నల్ల గుడ్డు పెద్దగా కనిపిస్తుంది. హైడ్రాప్స్ ఫెటలిస్: ఇది సోకిన శిశువులు జన్మించిన కొద్దిరోజులకే మరణిస్తారు. కొంతమంది గర్భంలోనే చనిపోతుంటారు. 2.బీటా తలసేమియా: ఇది మేజర్ తలసేమియా, ఇంటర్మీడియా తలసేమియా అని రెండు రకాలు. పిల్లలకు రెండేళ్ల వయస్సు రావడానికి ముందే మేజర్ తలసేమియా లక్షణాలు బయటపడతాయి. ఈ వ్యాధివల్ల బీటా గ్లోబిన్ జన్యువులు ప్రభావితమవుతాయి. పిల్లల ప్రాణానికి ప్రమాదం కలిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇది సోకినవారికి తరచుగా రక్తాన్ని ఎక్కిస్తుండాలి. ఇంటర్మీడియా తలసేమియా తీవ్రత బీటా కంటే తక్కువగా ఉంటుంది.

### లక్షణాలు

-తలసేమియా వ్యాధి సోకిన పిల్లల్లో లక్షణాలు ముందుగా బయటపడవు. కాస్త ఆలస్యంగా బయటపడుతాయి.

-ఈ వ్యాధి చిన్నారులలో మూడు నెలల వయస్సు నుంచి 18 నెలల వయస్సు మధ్య బయటపడుతుంది.

-ముఖం పీక్కుపోయి, బాల్యంలోనే ముడతలు పడినట్టుగా ఉంటుంది.

-తరచుగా అనారోగ్యాలు వస్తుంటాయి.

-ఆకలి సరిగా ఉండదు. మందకొడిగా ఉంటారు.

-శారీరక ఎదుగుదల కనిపించదు.

-పిల్లలు పాలిపోయినట్టుగా ఉంటారు. శరీర రంగులోనూ తేడా ఉంటుంది.

-కామెర్లు సోకి చర్మం పసుపు రంగులోకి మారుతుంది.

-కొన్నిసార్లు కళ్లల్లోని తెల్లగుడ్డు పసుపు రంగులో కనిపిస్తుంది.

-బొడ్డు భాగంలో వాపు ఉంటుంది.

### నిర్ధారణ ఎలా?

తలసేమియా వ్యాధిని నిర్ధారించడానికి కొన్ని ముఖ్యమైన పరీక్షలు చేయాలి. దంపతులు, గర్భిణులకు హెచ్‌బీ, ఎ2 స్థాయి రక్త పరీక్షలు చేస్తారు.

గర్భిణులకు సీవీసీ శాంపిల్ పరీక్షలు చేసి శిశువుకు తలసేమియా ఉందా లేదా? అన్న విషయం నిర్ధారిస్తారు. హిమోగ్లోబిన్ ఎలక్ట్రోఫోరెసిస్ పరీక్ష ద్వారా ఈ వ్యాధి లక్షణాలను తెలుసుకోవచ్చు. ఈ పరీక్ష ద్వారా ఎర్ర రక్తకణాల్లో ఉన్న వివిధ కణజాలాలను వేరుచేస్తారు. వాటిలో విభిన్నంగా ఉన్న కణజాలాలను గుర్తిస్తారు.



### ఎలా వస్తుంది?

ఆక్సీజన్‌ను రక్తం ద్వారా శరీరంలోని అన్ని భాగాలకూ అందించే బాధ్యత హిమోగ్లోబిన్‌దే. తలసేమియా రోగుల్లో శరీరానికి అవసరమైనంతగా ఎముకల మూలుగల్లో హిమోగ్లోబిన్ ఉత్పత్తి కాదు. కొన్నిసార్లు ఉత్పత్తయినా ఎక్కువకాలం నిల్వ ఉండదు. హిమోగ్లోబిన్ నిల్వలు దారుణంగా పడిపోతాయి. అలా పడిపోయిన ప్రతిసారీ హిమోగ్లోబిన్‌ను కృత్రిమంగా రక్తం ద్వారా అందించాలి. సకాలంలో అందించకపోతే ప్రాణం పోతుంది. తల్లిదండ్రుల్లో ఉండే జన్యుపరమైన లోపాల కారణంగా ఈ వ్యాధి పిల్లలకు సంక్రమిస్తుంది. జన్యువుల్లో వ్యత్యాసాలు ఉన్నప్పుడు తలసేమియా వస్తుంది.

### జాగ్రత్తలు ఏంటి?

-ఎట్టి పరిస్థితుల్లోనూ మేనరికపు వివాహాలు, రక్త సంబంధీకులు, దగ్గరి బంధువుల మధ్య వివాహాలు చేసుకోకూడదు.

-దూరపు సంబంధాలైనా వివాహానికి ముందుగానే రక్త పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరం.

-తలసేమియా ఉన్నట్టు రక్త పరీక్షల్లో తేలితే ముందే జాగ్రత్తపడే అవకాశం ఉంటుంది.

-తలసేమియా సోకిన వారికి రక్తం ఎక్కించిన ప్రతిసారీ ల్యూకో డిప్లీషన్ ఫిల్టర్లు వాడాలి.

-క్రమం తప్పకుండా దంత, గుండె, మూత్రపిండాల, క్యాల్షియం, ఫాస్ఫరస్ స్థాయిలను తెలిపే పరీక్షలు చేయిస్తుండాలి.

-వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి. అప్పుడే ఆ బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడు.

-తలసేమియా గల పిల్లలకు వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉంటుంది. అందువల్ల ఎలాంటి ఇన్ఫెక్షన్లు సోకకుండా చూసుకోవాలి.

-నెలకు సుమారు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు మందుల కోసం తప్పనిసరిగా ఖర్చు చేయాలి.

### చికిత్స ఏంటి?

తలసేమియా వ్యాధి లక్షణాలను బట్టి చికిత్స చేయాల్సి ఉంటుంది. శరీరంలో ఎర్ర రక్త కణాల సంఖ్యను పెంచడానికి తరచుగా రక్తాన్ని ఎక్కిస్తుండాలి. కొంతమందికి ప్రతి ఇరవైఒక్క రోజులకు ఒకసారి రక్తాన్ని ఎక్కించాలి. ఎముకల్లో ఉన్న కణాలను మార్పిడి చేసి వ్యాధిని నివారించవచ్చు. దీన్ని వైద్య పరిభాషలో బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ అంటారు. ఐతే.. తలసేమియా రోగులందరికీ ఇది చేయడం సాధ్యం కాదు. రక్తం ఎక్కించిన రోగుల్లో ఐరన్ సాధారణ స్థాయికి మించి ఉంటుంది. ఊపిరితిత్తులు, గుండెపై ప్రభావం చూపుతుంది. అలాంటి రోగులు ఐరన్ కేలేషన్ థెరపీ చేయించుకోవాలి. ఈ థెరపీని ఇంజక్షన్ రూపంలో తీసుకోవాలి. శరీరంలో అదనంగా ఉన్న ఐరన్ కణాలను ఇది బయటకు పంపుతుంది.

# చిన్న వయసులో గుండె సమస్యలా..



వీలైనంత త్వరగా ఆ జాడ్యాలను వదిలించుకోవాల్సిందే!

గుండె.. మానవుని శరీరంలో అత్యంత ప్రధానమైంది. పుట్టిన క్షణం నుంచీ అన్ని అవయవాలకూ నిరంతరం రక్తాన్ని పంపింగ్ చేస్తూనేఉంటుంది. ఒక్క క్షణమైనా విరామం లేకుండా.. మనిషి చనిపోయేంత వరకూ బాధ్యతలు నిర్వర్తించే ఏకైక అవయవం ఇదే. గుండె పనితీరుపైనే మనిషి జీవితకాలం ఆధారపడి ఉంటుంది. అదే సమయంలో మనిషి జీవన శైలి కూడా గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. దారి తప్పుతున్న జీవన విధానాన్ని సరిదిద్దుకోలేకపోతే గుండెకు గండమేనంటున్నారు నిపుణులు.

మారుతున్న కాలంతోపాటు మనిషి జీవన విధానం, ఆహారపు అలవాట్లలోనూ అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. మన జీవితాల్ని సుఖమయం చేయడానికి అందుబాటులోకి వస్తున్న ఆధునిక సౌకర్యాలు, అత్యాధునిక సాంకేతికత ప్రత్యక్షంగాను, పరోక్షంగాను గుండెకు గునపపు పోట్లు పొడుస్తున్నాయి. ఒకప్పుడు 60-70 ఏండ్లు నిండిన వారిలోనే కనిపించిన గుండె సమస్యలు నేడు పాతికేండ్ల యువతలో కూడా బయటపడుతున్నాయి. వయసు పైబడిన వారిలో హృద్రోగ సమస్యలకు ప్రత్యేకమైన కారణాలంటూ ఉంటాయి. కానీ చిన్న వయసులో ఇబ్బందిపెట్టే హృద్రోగాలకు మానవ తప్పిదాలే మూలమని హెచ్చరిస్తున్నారు వైద్యనిపుణులు. వీలైనంత త్వరగా ఆ జాడ్యాలను వదిలించుకోవాలని సూచిస్తున్నారు.

### మానసిక ఒత్తిడి

ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. ఏవైనా ఇబ్బందులు వస్తే కుటుంబ సభ్యులంతా కలిసి ఆ సమస్య పరిష్కారానికి కృషి చేసేవారు. అనుభవ సంపన్నులైన పెద్దలు సలహాలు, సూచనలు ఇచ్చేవారు. ఎవరికివారు ఉన్నదానితో సంతృప్తి పడేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. న్యూక్లియర్ ఫ్యామిలీస్ పెరిగిపోతున్నాయి. ఏదైనా సమస్య వచ్చిపడితే చెప్పుకొని బాధపడటానికి, ఏదైనా పరిష్కారం అడగటానికి పెద్దదిక్కు లేకుండా పోయింది. కెరీర్‌లో పోటీతత్వం అధికమైంది. ఫిట్ ఆర్ క్విట్.. రెండే మార్గాలు. మనుగడ కోసం పోరాడాల్సిందే. ఒత్తిడిని భరించాల్సిందే. ఆ ప్రభావం చదువుల మీదా పడుతున్నది. ప్రాథమిక పాఠశాల స్థాయిలోనే అపసవ్య ధోరణి ఆరంభం అవుతున్నది.

### ఆ ఒక్కటే కాదు

ప్రపంచ వ్యాప్తంగా గుండెపోటు మరణాలకు కార్డియో వాస్క్యులర్ డిసీజ్(సీవీడీ) ప్రధాన కారణమని చెబుతారు. కానీ అన్ని సందర్భాల్లోనూ సీవీడీ వల్లే గుండెపోటు వచ్చే అవకాశం తక్కువ. గుండె అనేది ఒక యంత్రం లాంటిది. అది పనిచేయడానికి వేర్వేరు విభాగాల సహకారం అవసరం. గుండెలోని నాలుగు ప్రధాన భాగాలకూ నిర్దిష్టమైన విధి విధానాలు ఉంటాయి.

**1. కండరాలు**

ఇవి పంపులా పనిచేస్తాయి. శరీరంలోని ఇతర భాగాలకు రక్తాన్ని సరఫరా చేసే శక్తిమంతమైన గూడ్సు బండిలా కూడా వ్యవహరిస్తాయి. ఈ కండరాలు బలహీనమైనప్పుడు గుండె విఫలం అవుతుంది.

**2. కవాటాలు**

గుండె గదిలో నాలుగు కవాటాలు ఉంటాయి. ఇవి తెరుచుకోవడం, మూసుకోవడం ద్వారా హృదయ స్పందన జరుగుతుంది. రక్తం ఒకే దిశలో ప్రవహించేందుకు ఈ కవాటాలు దోహదపడతాయి. తెరుచుకోవడం, మూసుకోవడం అనే ప్రక్రియ సరిగ్గా జరగకపోతే గుండె పనితీరుకు అవరోధం ఏర్పడుతుంది. ఎకో కార్డియోగ్రామ్(2డి-ఎకో), ఎంఆర్ఐ పరీక్షల ద్వారా గుండె కవాటాల పనితీరు, గుండె పంపింగ్ సామర్థ్యాన్ని తెలుసుకోవచ్చు.

**3.విద్యుత్ వ్యవస్థ**

గుండె కండరాలలోని సన్నని క్లిష్టమైన ఫైబర్స్ ద్వారా గుండె లోలోపల విద్యుత్ ప్రసరణ జరుగుతుంది. రక్తాన్ని పంపింగ్ చేసి.. బయటికి పంపడానికి ఈ విద్యుత్ ప్రసరణ వ్యవస్థ ఉపయోగపడుతుంది. అయితే, ప్రసరణలో ఏర్పడే అసాధారణ పరిణామాల్ని 'అరిత్మియా' అంటారు. ఈసీజీ పరీక్షల ద్వారా ఈ మార్పులను గుర్తించవచ్చు.

**4. రక్తప్రవాహ వ్యవస్థ**

గుండె బయటి ఉపరితలంపై రక్తనాళాల సమూహం ఉంటుంది. వీటినే కరొనరీ ధమనులు అంటారు. ఇవి గుండె కండరాలకు రక్తాన్ని సరఫరా చేస్తాయి. ఈ రక్తనాళాల్లో లేదా ఇతర భాగాల్లో కొలెస్ట్రాల్ వంటివి పేరుకుని పోయినప్పుడు..రోగులు గుండెపోటుతో మరణించే అవకాశం ఉంది.



### జీవనశైలి ప్రభావం

సాధారణంగా గుండెపోటుకు రక్తపోటు, మధుమేహం ప్రధాన కారణాలని చెబుతారు. కానీ ఈ రెండు సమస్యలూ లేనివారికి కూడా గుండెపోటు వస్తున్నది. ప్రత్యేకించి, యుక్తవయసు వారిలోనూ హృద్రోగాలు అధికంగా కనిపిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణాలు.. మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ, వ్యాయామం లేకపోవడం.

### రక్తనాళాలు.. ధూమపానం

పొగ తాగడం వల్ల రక్తం చిక్కబడుతుంది. ఫలితంగా గడ్డకట్టే తత్వం పెరిగిపోతుంది. మృదువుగా ఉండాల్సిన రక్తనాళాలు కఠినంగా మారుతాయి. రక్తపోటు పైపైకి లేస్తుంది. మంచి కొలెస్ట్రాల్ తగ్గి, చెడు కొలెస్ట్రాల్ పెరిగిపోతుంది. రోగి పీల్చిన పొగ నేరుగా రక్తనాళాలను దెబ్బతీస్తుంది. దీనివల్ల రక్తం తక్షణమే గడ్డకట్టిపోయి.. గుండెపోటు వచ్చే అవకాశాలు అధికం. ఇక పొగతాగని వారిలో.. ఇతరులు వదిలే పొగను పీల్చడం వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం 20 శాతం వరకూ ఉంటుంది. ఈ పరిస్థితిని పాసివ్ స్మోకింగ్ అంటారు.

### రక్షణ కవచాలు..

డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.

ధూమపానం మానేయాలి.

తాజా పళ్ళు, కూరగాయలు తీసుకోవాలి.

తీపి, ఉప్పు, నెయ్యి తగ్గించాలి.

ప్రాసెస్డ్, ప్యాకేజ్డ్ ఫుడ్ వద్దు.

బరువు పెరగకుండా చూసుకోవాలి.

వారానికి ఐదు రోజులు.. రోజూ కనీసం 30 నిమిషాలు వాకింగ్, జాగింగ్, స్విమ్మింగ్ చేయాలి.

షుగర్, కొలెస్ట్రాల్ నియంత్రణలో పెట్టుకోవాలి.

తరచూ బీపీ పరీక్షించుకోవాలి.

మితిమీరిన వ్యాయామమూ వద్దు.

ఒత్తిడిని తగ్గించే యోగా, ధ్యానం తదితర మార్గాలు ఎంచుకోవాలి.

పాజిటివ్ దృక్పథాన్ని అలవరచుకోవాలి. ఆనందంగా ఉండాలి.

ఏడాదికి ఒకసారైనా కంప్లీట్ బాడీ చెకప్ చేయించుకోవాలి.

కనీసం ఏడుగంటలు నిద్రపోవాలి. లేకపోతే, జీవ గడియారం తీవ్రంగా దెబ్బతింటుంది.

చిన్న చిన్న పనులకే ఆయాసంగా అనిపించడం, గుండె స్పందన వేగం పెరగడం.. తదితర సమస్యలు కనుక ఉంటే వైద్యులను సంప్రదించాలి.

ఆహ్లాదాన్ని కలిగించే అలవాట్లను పెంపొందించుకోవాలి.

### కొలెస్ట్రాల్‌తో తిప్పలు

నాణ్యత లేని ఆహారం వల్ల చెడు కొలెస్ట్రాల్ పెరిగిపోతుంది. వ్యాయామం లేకపోవడంతో మంచి కొలెస్ట్రాల్ తగ్గిపోతుంది. ఈ అసమ తౌల్యం గుండెపోటుకు దారితీస్తుంది. నిజానికి, కొలెస్ట్రాల్ స్థాయిలో హెచ్చుతగ్గులు ఓ పట్టాన బయటపడవు. రక్త పరీక్షల ద్వారా మాత్రమే తెలుస్తాయి.

### ఆహారపు అలవాట్లు

రోజురోజుకూ యువత ఆహారపు అలవాట్లు మారిపోతున్నాయి. డీప్ ఫ్రై, బేకరీ ఐటమ్స్, ప్రాసెస్డ్ ఫుడ్ .. ఫ్యాషన్ అయిపోయింది. దీనివల్ల బరువు పెరిగి కొలెస్ట్రాల్, షుగర్ స్థాయిలు అధికం అవుతున్నాయి. అంతిమంగా గుండె సమస్యలకు దారితీస్తున్నాయి.

### శ్రమ లేకపోవడం

పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం వల్ల మనిషి శారీరక శ్రమకు దూరమవుతున్నాడు. గతంలో మహిళలు ఇంటి పనుల్ని స్వయంగా చేసుకునేవారు. కానీ ఇప్పుడు పిండి రుబ్బడానికి, బట్టలు ఉతకడానికి, అంట్లు తోమడానికి కూడా యంత్రాలు వచ్చాయి. ఫలితంగా శారీరక శ్రమ తగ్గిపోయింది. పురుషుల విషయానికొస్తే.. ఆ రోజుల్లో వ్యవసాయమే ప్రధాన వృత్తి. భౌతికమైన శ్రమ ఎక్కువగా ఉండేది. ఇప్పుడు కంప్యూటర్లు రాజ్యమేలుతున్నాయి. గంటల తరబడి ఒకే చోట కూర్చోవాల్సి వస్తున్నది. కదలికలు మందగించాయి. దీనివల్ల బీపీ, మధుమేహం దాపురిస్తున్నాయి. ఈ పరిస్థితి హృద్రోగాలకు దారితీస్తున్నది.

### అధిక బరువు, ఊబకాయం

ఉండాల్సిన దానికంటే ఎక్కువ బరువు ఉన్నారంటే.. ఊబకాయానికి చేరువ అయినట్టే. దీన్ని బీపీ, మధుమేహం తదితర రుగ్మతలకు ప్రారంభ దశగా భావించాలి. ఎవరికైనా, బరువు హఠాత్తుగా పెరిగిపోదు. క్రమంగా అధికం అవుతూ వస్తుంది. ప్రారంభంలోనే దాన్ని నియంత్రించాలి.

### దురలవాట్లు

ధూమపానం, మద్యపానం స్టేటస్ సింబల్‌గా మారాయి. చాలామంది డ్రగ్స్‌కు బానిసలు అవుతున్నారు. చిన్నవయసు గుండెపోట్లకు ఇదో కారణం. మాదక ద్రవ్యాల ప్రభావంతో గుండె రక్తనాళాలు కుంచించుకుపోతాయి. గుండెకు రక్త సరఫరా మందగించి గుండెపోటుకు దారితీస్తుంది. అంటే, మన గుండెకు మనమే శత్రువులుగా మారుతున్నాం. మన జీవన విధానం, ఆహారపు అలవాట్లు గుండె పనితీరుకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి.

సగానికి సగం మంది.. అపసవ్య జీవన విధానం, అనారోగ్యకర ఆహారం, ధూమపానం, మద్యపానం, డ్రగ్స్ తదితర దురలవాట్ల వల్లనే గుండె వ్యాధులకు గురవుతున్నారు. తప్పులను సరిదిద్దుకుంటే.. గుండెను భద్రంగా కాపాడుకోవచ్చు. ధర్మో రక్షతి రక్షితః ధర్మాన్ని కాపాడితే ధర్మమూ మనల్ని కాపాడుతుంది. గుండెకూ ఈ పోలిక వర్తిస్తుంది. గుండెను మనం రక్షించుకుంటే, మనల్ని గుండె రక్షిస్తుంది.

## ఎడిటోరియల్

# ముక్తిదాయకం.. పుష్కర స్నానం

కాళేశ్వర క్షేత్రానికి ఎంతో విశిష్టత ఉంది. ఇక్కడ గోదావరి, ప్రాణహిత నదులు సంగమిస్తాయి. ఈ సంగమ స్థానంలోనే అంతర్వాహినిగా సరస్వతీ నది కూడా కలుస్తుందని నమ్ముతారు. అందుకే కాళేశ్వరాన్ని దక్షిణ కాశిగా పిలుస్తారు. ఇక్కడ శివలింగంతోపాటు యమలింగం కూడా ఉండటం విశేషం. పూర్వం యముడు మనుషుల పాపాలను తొలగించి వారికి ముక్తిని ప్రసాదించమని శివుడిని ప్రార్థించగా, శివుడు ఆ కోరికను మన్నించాడు. అందువల్ల ఇక్కడ ఒకే పానవట్టంపై రెండు లింగాలు కొలువై ఉన్నాయి. కాళేశ్వరంలో సరస్వతీ నది గుప్త కామినిగా ప్రవహిస్తుందని చెబుతారు.ఆలయంలో శివలింగంపై పోసిన నీరు, ఆ లింగంలోని నాసికా రంధ్రాల ద్వారా భూమార్గంలో ప్రవహించి గోదావరి, ప్రాణహిత నదులతో కలుస్తుంది. అందుకే ఇక్కడ సరస్వతీ పుష్కరాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. కాళేశ్వరం పెద్దల పిండ ప్రదానానికి కూడా ముఖ్యమైన క్షేత్రం. కాశికి వెళ్లలేనివారు ఇక్కడ గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి సంగమంలో వైదిక కార్యక్రమాలు నిర్వహించుకుంటారు. ఇది కాశిలో జరిపినంత పుణ్యప్రదమని విశ్వసిస్తారు. అలాగే, కాళేశ్వరంలో దక్షిణ భారతదేశంలోనే అరుదైన సరస్వతీ దేవి ఆలయాలలో ఒకటి ఉంది. మరొక అరుదైన సూర్యదేవాలయం కూడా ఇక్కడే కొలువై ఉండటం విశేషం.'మేషే గంగా వృషే రేవా మిథునేతు సరస్వతీ కర్కటే యమునా ప్రోక్తా సింహే గోదావరీ స్మృతా కన్యాయాం కృష్ణవేణీచ కావేరీ ధటకే స్మృతా వృశ్చికే తామ్రపర్ణీచ చాపే పుష్కర వాహినీ మకరే తుంగభద్రాచ కుంభే సింధునదీ స్మృతా మీనే ప్రణీతా నదీచ గురోస్సంక్రమణే స్మృతా పుష్కరాఖ్యా మునీనాంహి బుధై స్మృతా' దేవగురువగు బృహస్పతి మేష రాశిలో ఉన్నప్పుడు గంగానదికి, వృషభరాశిలో ఉన్నప్పుడు నర్మదా నదికి, మిధున రాశిలో ఉన్నప్పుడు సరస్వతీ నదికి, కర్కాటక రాశిలో ఉన్నప్పుడు యమునా నదికి, సింహరాశిలో ఉన్నప్పుడు గోదావరి నదికి, కన్యారాశిలో ఉన్నప్పుడు కృష్ణా నదికి, తులారాశిలో ఉన్నప్పుడు కావేరి నదికి, వృశ్చిక రాశిలో ఉన్నప్పుడు తామ్రపర్ణి నదికి, ధనూరాశిలో ఉన్నప్పుడు బ్రహ్మపుత్రకు, మకర రాశిలో ఉన్నప్పుడు తుంగభద్రా నదికి, కుంభరాశిలో ఉన్నప్పుడు సింధునదికి, మీనరాశిలో ఉన్నప్పుడు ప్రణీతా నదికి పుష్కరాలు చెప్పబడ్డాయి.పుష్కరం అనగా జలస్వరూపం జలాది దేవతగా సమస్త తీర్థములకు నెలవై ఉండి తీర్థరాజు అను పేరుతో లోకకళ్యాణ కారకు డైనట్లు శాస్త్రములు తెలుపుతున్నాయి. పూర్వం తుందిలుడనే బ్రహ్మణోత్తముడు మహేశ్వరుని గూర్చి తపస్సు చేసి తన అష్ట-మూర్తులతో ఒకటైన జల స్వరూపంతో పుష్కరుడు అను నామముతో పరమ శివుని ఐక్యమై ఉండుటకు వరం పొంది, పరమేశ్వరుని సాయుజ్యం పొంది ఉండగా బ్రహ్మదేవుడు సృష్టిని శక్తివంతం చేయుటకై శివుని వరంతో ఆ పుష్కరుని స్వీకరించి, తన కమండలంలో ఉంచుకొని సృష్టికార్యం నిర్వహిస్తుండగా, బృహస్పతి బ్రహ్మను వేడుకొని ఆ పుష్కరుని తన వెంట ఉండుటకై వరమును కోరెను. గ్రహాధి పత్యమును, ముక్కోటి దేవతలకు గురువుగాను ఆ పుష్కరుని సన్నిధిని శక్తివంతుడై యుండునట్లు కోరుకొనగా పుష్కరుడు బ్రహ్మను వీడి రాకకు సమ్మతించక పోగా బ్రహ్మదేవుడు, ఆ పుష్కరుని కోరికపై ముక్కోటి దేవతలతో మూడున్నర కోట్ల తీర్థములతో, మహర్షులతో, ఆ పుష్కరుని వెంట ఉండి, బృహస్పతి, ఆయా రాసులలో (మేషాది రాసులలో) చరించుచున్నప్పుడు ఆయా నదులకు (మేషేచ -గంగా) అను సూత్రానుసారం పుష్కరాలు నిర్వహిస్తారు.ప్రతి నదికి ప్రతి పన్నెండు సంవత్సరాలకు ఒకసారి పన్నెండు రోజులపాటు పుష్కరాలను ఎంతో వైభవంగా నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా 2025 మే 15 నుంచి మే 26 వరకు సరస్వతీ నది పుష్కరాలు నిర్వహిస్తారు. సరస్వతీ నది హిందూ పురాణాలలో ఒక ముఖ్యమైన నది. ఋగ్వేదంలో ఈ నదిని ఎంతో పవిత్రంగా కీర్తించారు. తూర్పున యమునా నది, పశ్చిమాన శతద్రూ నది దీనికి సరిహద్దులుగా ఉండేవి. అయితే, మహాభారత కాలానికి ఈ నది ఎండిపోయినట్లు చెబుతారు. ప్రస్తుతం సరస్వతి పేరుతో ఒక చిన్న నది ఘగ్గర్ నదికి ఉపనదిగా ప్రవహిస్తోంది. చాలా మంది పండితులు ప్రాచీన సరస్వతీ నది ఇదే అయి ఉండవచ్చని భావిస్తున్నారు.సరస్వతీ దేవి తొలుత నదీ దేవతగా ఆరాధింపబడి, తరువాత విద్య, జ్ఞాన, సంగీత, కళల అధిదేవతగా గుర్తింపు పొందింది. హిందువులు సరస్వతీ నదిని అంతర్వాహినిగా భావిస్తారు. గంగా, యమునా నదుల సంగమమైన త్రివేణి సంగమంలో సరస్వతి కూడా కలిసి ఉంటుందని విశ్వసిస్తారు. సరస్వతీ పుష్కరాల సమయంలో భక్తులు అనేక పవిత్ర కార్యకలాపాలలో పాల్గొంటారు. ధ్యానం చేయడం, సాంప్రదాయ ఆచారాలను పాటించడం, ప్రార్థనలు చేయడం, పవిత్ర స్నానాలు ఆచరించడం వంటివి ముఖ్యమైనవి. ఈ సమయంలో నదిలో స్నానం చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని, పాపాలు తొలగిపోతాయని భక్తుల నమ్ముతారు. 2025లో జరగబోయే సరస్వతీ పుష్కరాలు బద్రీనాథ్ సమీపంలోని మానా గ్రామంలో ముఖ్యంగా జరగనున్నాయి. ఇక్కడ ఈ నది అలకనంద నదిలో కలుస్తుంది.లాగే ప్రయాగరాజ్‌లో కూడా త్రివేణీ సంగమంలో పుష్కరాలు నిర్వహిస్తారు. అయితే, తెలంగాణ రాష్ట్రంలో కూడా సరస్వతీ పుష్కరాలను నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నారు. కరీంనగర్ జిల్లాలోని కాళేశ్వరంలో ఈ పుష్కరాలు జరగనున్నాయి. కాళేశ్వర క్షేత్రానికి ఎంతో విశిష్టత ఉంది. ఇక్కడ గోదావరి, ప్రాణహిత నదులు సంగమిస్తాయి. ఈ సంగమ స్థానంలోనే అంతర్వాహినిగా సరస్వతీ నది కూడా కలుస్తుందని నమ్ముతారు. అందుకే కాళేశ్వరాన్ని దక్షిణ కాశిగా పిలుస్తారు. ఇక్కడ శివలింగంతోపాటు యమలింగం కూడా ఉండటం విశేషం. పూర్వం యముడు మనుషుల పాపాలను తొలగించి వారికి ముక్తిని ప్రసాదించమని శివుడిని ప్రార్థించగా, శివుడు ఆ కోరికను మన్నించాడు. అందువల్ల ఇక్కడ ఒకే పానవట్టంపై రెండు లింగాలు కొలువై ఉన్నాయి.

కాళేశ్వరంలో సరస్వతీ నది గుప్త కామినిగా ప్రవహిస్తుందని చెబుతారు. ఆలయంలో శివలింగంపై పోసిన నీరు, ఆ లింగంలోని నాసికా రంధ్రాల ద్వారా భూమార్గంలో ప్రవహించి గోదావరి, ప్రాణహిత నదులతో కలుస్తుంది. అందుకే ఇక్కడ సరస్వతీ పుష్కరాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. కాళేశ్వరం పెద్దల పిండ ప్రదానానికి కూడా ముఖ్యమైన క్షేత్రం. కాశికి వెళ్లలేనివారు ఇక్కడ గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి సంగమంలో వైదిక కార్యక్రమాలు నిర్వహించుకుంటారు. ఇది కాశిలో జరిపినంత పుణ్యప్రదమని విశ్వసిస్తారు. అలాగే, కాళేశ్వరంలో దక్షిణ భారతదేశంలోనే అరుదైన సరస్వతీ దేవి ఆలయాలలో ఒకటి ఉంది.

# వర్సిటీలనూ వదలని ట్రంప్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పాలనాపరమైన అంశాలపై దృష్టి పెట్టడం కన్నా తన మాట వినని వారిని ఎలా లొంగదీసుకోవాలనే దానిపైనే ఎక్కువ దృష్టి పెడుతున్నట్టు కనిపిస్తోంది. ట్రేడ్ వార్ పేరుతో కెనడా, చైనా వంటి దేశాలను లొంగదీసుకోవడానికి ప్రయత్నించిన ట్రంప్ చివరికి తన మాట వినని విద్యాసంస్థలను కూడా వదలి పెట్టడంలేదు. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన యూనివర్శిటీల్లో ఒకటైన హార్వర్డ్ విశ్వవిద్యాలయంపై ఆయన ప్రకటించిన యుద్ధమే దీనికి ఉదాహరణ. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో జరిగే నియామక పద్ధతుల ప్రవేశ విధానల్లో మార్పులు చేయాలని, ఫేస్‌మాస్కలను నిషేధించాలని ట్రంప్ సర్కార్ గతంలో నిబంధనలు జారీ చేసింది. దీనిపై స్పందించిన హార్వర్డ్ వర్శిటీ ప్రెసిడెంట్ అలాన్ గార్బర్ ఆ డిమాండ్లను వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. ఏ ప్రభుత్వమైనా విశ్వవిద్యాలయాల్లో ఏమి బోధించాలి, ఎవరిని చేర్చుకోవాలి, నియమించుకోవాలి లేదా ఏరంగాలను ఎంచుకోవాలో నిర్దేశించకూడదని స్పష్టం చేశారు. హార్వర్డ్ ధిక్కారాన్ని తీవ్రంగా పరిగణించిన ట్రంప్ సర్కార్ విశ్వవిద్యాలయానికి అందించే 2.2 బిలియన్ డాలర్ల గ్రాంట్లను గత వారం స్తంభింపజేసింది. అంతేకాకుండా వర్శిటీకి సంబంధించిన 60 మిలియన్ డాలర్ల ఫెడరల్ కాంట్రాక్ట్‌లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. అంతేకాకుండా వైద్య పరిశోధనల కోసం వర్శిటీకి ఇచ్చే ఫెడరల్ గ్రాంట్లు, కాంట్రాక్టులను మరో బిలియన్ డాలర్ల మేర తగ్గించాలని కూడా ట్రంప్ యంత్రాంగం యోచిస్తున్నట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. దీనితో హార్వర్డ్ వర్శిటీ అనూహ్యంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించింది.నిధులను నిలిపివేయడం ద్వారా సంస్థ విద్యాపరమైన నిర్ణయాలపై నియంత్రణ సాధించడానికి ట్రంప్ సర్కార్ యత్నిస్తోందని మసాచుసెట్స్‌లోని ఫెడరల్ కోర్టులో దావా వేసింది. అంతేకాకుండా ఇతర విశ్వవిద్యాలయాలను కూడా లక్షంగా చేసుకొంటోందని కేసులో ప్రస్తావించింది. వాస్తవానికి ట్రంప్ సర్కార్ దేశంలోని పలు విశ్వవిద్యాలయాలపైనా ఏదో ఒక కారణంపై చర్యలు తీసుకుంటూనే ఉంది. పౌర హక్కులను ఉల్లంఘించారన్న కారణంపై ఇప్పటికే కొలంబియా, పెన్సిల్వేనియా సహా కార్నెల్, నార్త్ వెస్టన్ విశ్వవిద్యాలయాలకు అందించే నిధులను నిలిపివేసింది.బంధనలను అమలు చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామంటూ మరో 60 విశ్వవిద్యాలయాలకు గత నెల విద్యా శాఖ లేఖలు రాసింది కూడా. తాజాగా జాతి వివక్ష ఘటనలు జరుగుతున్నాయన్న కారణంపై హార్వర్డ్‌కు ఇచ్చే గ్రాంట్లులో మరో 450 మిలియన్ డాలర్లు కోత విధిస్తున్నట్లు కూడా ట్రంప్ సర్కార్ ప్రకటించింది. ఇంతకీ హార్వర్డ్ వర్శిటీపై ట్రంప్‌కు ఎందుకింత ఆగ్రహం? 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి నేపథ్యం ఇందుకు కారణమని చెప్పాలి. ఈ దాడి తర్వాత ఇజ్రాయెల్ పాలస్తీనాపై దాడులు తీవ్రం చేయడం గాజా ప్రాంతంలో వందలాది మంది పాలస్తీనియన్లు మృతి చేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలో అమెరికాలోని పలు విశ్వవిద్యాలయాల్లో ఇజ్రాయెల్ వ్యతిరేక ఆందోళనలు చెలరేగాయి. హార్వర్డ విశ్వవిద్యాలయంలోని సంస్థ ప్రధాన పోషకుడు జాన్ హార్వర్డ్ విగ్రహంపై కొందరు పాలస్తీనా అనుకూల విద్యార్థులు పాలస్తీనా జెండా ఎగరేశారు. వాస్తవానికి ఆ విగ్రహంపై అమెరికా జెండా ఉంటుంది.లేదంటే విదేశీ ప్రముఖులు వచ్చినప్పుడు వారి దేశ జెండాలను ఉంచుతారు. ఇదంతా జో బైడెన్ హయాంలో జరిగినప్పటికీ అ తర[illegible]అధికార పగ్గాలు చేపట్టిన ట్రంప్ మాత్రం ఈ ఘటనలను మర్చిపోలేదు. స్వతంత్ర వ్యవస్థలుగా వ్యవహరిస్తున్న యూనివర్శిటీలను కట్టడిచేయాలని తీర్మానించుకొన్నారు. అమెరికాలోని విశ్వ విద్యాలయాల్లో నియామకాలకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు చేయాలంటూ ట్రంప్ సర్కార్ పట్టుబడుతోంది. అయితే ఇందులో యూనివర్శిటీలు మాత్రం ససేమిరా అంటున్నాయి. న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాయి. హార్వర్డ్ విశ్వవిద్యాలయంపై ట్రంప్ సర్కార్ ప్రకటించిన యుద్ధం ప్రపంచ ప్రఖ్యాత వర్శిటీల్లో ఒకటైన దానిలో చదువుతున్న వేలాది మంది విద్యార్థులు, వందలాది మంది అధ్యాపకులపై ప్రభావం చూపించనుంది.1636 లో స్థాపించిన ఈ విశ్వవిద్యాలయంలో సుమారు 6,800 మంది అండర్ గ్రాడ్యుయేట్లు, 14 వేల మంది పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులు అంటే దాదాపు 20 వేల మంది ప్రపంచం నలుమూలల నుంచి వచ్చి విద్యనభ్యసిస్తుంటారు. ఇన్ని వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ విద్యా సంస్థకు ఘనమైన చరిత్ర ఉంది. వర్శిటీ పూర్వ విద్యార్థుల్లో 8 మంది అమెరికా అధ్యక్షులు, 30 మందికిపైగా విదేశీ దేశాధినేతలు, నోబెల్ లాంటి అంతర్జాతీయ అవార్డులు అందుకున్న పలువురు ఉన్నారు. అంతేకాకుండా వివిధ రంగాల్లో నిష్ణాతులైన అనేక మంది ఈ వర్శిటీలో ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రసంగాలు చేశారు. ఈ విధంగా అన్ని దేశాలకు చెందినవారికి ఈ వర్శిటీతో అనుబంధం ఉంది. ఇన్ని వందల సంవత్సరాలు ఓ వెలుగు వెలిగిన విశ్వవిద్యాలయం ఇప్పటి ట్రంప్ సర్కార్ నిర్ణయంలో వివాదాల్లో చిక్కుకోవడం విచారకరం. ఇది విద్యా రంగానికి చెందిన నిపుణులందరికీ బాధాకరమే. విద్యా సంస్థలకు రాజకీయాల మురికి అంటడం ఎంతమాత్రం మంచిదికాదు.

# ట్రంప్ ఎవరికీ అర్థంకారు

డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష పదవి అంతర్జాతీయ సంబంధాల్లో వివాదాస్పద ప్రవర్తనలో ఇమిడి ఉంది. ట్రంప్ దౌత్య అతిక్రమణలు, అవమానకరమైన భాష, భారత్‌పాకిస్తాన్ వివాదంలో అనవసర జోక్యం, ధనిక దేశంగా లేదా సైనికశక్తి బలంగా ఉన్న దేశానికి ప్రపంచ పోలీసుగా వ్యవహరించే హక్కు ఉంటుందా? అనే ప్రశ్నలను లేవనెత్తుతుంది. ట్రంప్ బహిరంగ వ్యాఖ్యలు తరచుగా అసభ్యత, అవమానం దిశగా దిగిజారుతుంటాయి.స్నేహితులు, శత్రువులు అనే విచక్షణ లేకుండా నిర్లక్ష్యంగా మాటలు మీరుతుంటారు. వాణిజ్య చర్చల్లో కెనడా, మెక్సికోలను అమెరికాను వాడుకునే దేశాలుగా పేర్కొన్నారు. సుంకాలతో బెదిరించి సన్నిహిత స్నేహ దేశాలతో సంబంధాలను దెబ్బతీశారు. యూరోపియన్ మిత్రదేశాలను అమెరికా సైనిక రక్షణపై ఆధారపడే ఉచిత సవారీదారులు అంటూ ఎగతాళి చేసి, నాటో దేశాలలో విశ్వాసాన్ని క్షీణింప జేశారు. ఆసియాలో ఉత్తర కొరియా నాయకుడు కిమ్ జోంగ్- ఉన్‌ను లిటిల్ రాకెట్ మాన్ అని హేళన చేసి, తర్వాత పొగడ్తలకు దిగడం దక్షిణ కొరియా, జపాన్‌ను గందరగోళానికి గురిచేసింది.ఇటువంటి పరుషమైన భాష వారి సహకారాన్ని పెంపొందించకపోగా మిత్రదేశాలను దూరం చేసింది. ట్రంప్ వ్యక్తి గత అహంకారం అమెరికా నైతిక ప్రతిష్టను గౌరవాన్ని తగ్గిస్తుంది. ఎక్స్‌లోని పోస్టులు ట్రంప్‌ను హిందీ సినిమాలో విలన్‌తో పోల్చాయి. ఆయన భాష ప్రపంచ నాయకుడి హోదాకి తగని విధంగా ఉందని అనేక దేశాల విజ్ఞులు విమర్శించారు.ఒక్క మాటలో చెప్పాలంటే 'అమెరికా గొప్పతనం' ట్రంప్ (పిచ్చోడి చేతిలో రాయిలా) తయారయింది. ఆయన నిలకడలేని మాటలు, ప్రవర్తన విదూషకుడిని తలపిస్తాయి. కశ్మీర్ విషయంలో ట్రంప్ అసంబద్ధ దౌత్యం స్పష్టంగా కనిపిస్తుంది. మొన్న ఆయన కశ్మీర్ వివాదంలో మధ్యవర్తిత్వం చేయగలనని, భారత ప్రధాని నరేంద్ర మోడీ తన సహాయం కోరారని పేర్కొన్నారు. భారత్ ప్రభుత్వం ఈ వాదనను ఖండించింది. ఇటీవల 2025 మేలో భారత్ ఆపరేషన్ సిందూర్, పాకిస్తాన్ ప్రతిస్పందనలతో ఉద్రిక్తతలు పెరిగినప్పుడు, ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' లో రెండు దేశాలు తన జోక్యంతో కాల్పుల విరమణకు అంగీకరించాయని ప్రకటించారు. ఈ వాదన ఆయన పాత్రను అతిశయోక్తిగా ప్రజలు అనుకుంటున్నారు. ఆయన మాటలు ద్వైపాక్షిక చర్చల గతిశీలతను పట్టించుకోలేదు. కశ్మీర్ భారత్‌లో అంతర్భాగం అనే విషయం మరచి అసందర్భంగా మాట్లాడటం హద్దు మీరటమే. మూడోపక్ష మధ్యవర్తిత్వాన్ని తిరస్కరిస్తున్నట్లు భారత్ స్థిరంగా ఏనాడో చెప్పింది. ఇప్పటికీ చెబుతోంది. ట్రంప్ కశ్మీర్ సమస్యను పరిష్కరిస్తాను అనే అనవసర ప్రతిపాదన భారత్ సార్వభౌమాధికారాన్ని అగౌరవ పరిచినట్టే. ఆయన మాటలు పాకిస్తాన్‌కు ఊతం ఇచ్చినట్లు



అవుతుంది. 'ఎక్స్'లో నెటిజన్లు ట్రంప్ అతిగా జోక్యం చేసుకోవడాన్ని ఘాటుగా దుయ్యబట్టారు. కశ్మీర్ చరిత్రను సరిగ్గా అర్థం చేసుకోకుండా ఏదిపడితే అది మాట్లాడటం వదురుబోతు లక్షణంగా విమర్శించారు.ట్రంప్ జోక్యం అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించటమే. భారత సార్వభౌమాధికారాన్ని ధిక్కరించటమే అవుతుంది. అమెరికా ఆర్థికంగా బలమైన దేశం కావచ్చు. అలాగే సైనికశక్తి కూడా గొప్పగా ఉండవచ్చు. అంతమాత్రం చేత ఇతర దేశాల అంతర్గత లేదా ద్వైపాక్షిక వ్యవహారాల్లో జోక్యం చేసుకునే హక్కు, అధికారం ఆయనకు లేదు. అమెరికాకు ధనం, ఆయుధాలు, అణుబాంబులు ఉన్నంత మాత్రాన ట్రంప్‌కు ప్రపంచపై పోలీసు అధికారాన్ని ఇవ్వవు. ఐక్యరాజ్యసమితి చార్టర్‌లో సార్వభౌమాధికారం గల దేశాల స్వయం పరిపాలనను గౌరవించమని చెబుతుంది. అన్ని సార్వభౌమత్వం గల దేశాలు సమానమే. చిన్నదేశం అయినా, పెద్దదేశం అయినా సమానం హోదాను కలిగి ఉంటాయి. కాల్పుల విరమణకు ఒప్పుకోకపోతే భారత్, పాకిస్తాన్‌తో వాణిజ్యాన్ని నిలిపివేస్తానని ట్రంప్ బెదిరించటం చెల్లదు. అమెరికా బలవంతపు వ్యూహాలు, చర్యలు ఉద్రిక్తతలను పరిష్కరించకపోగా మరింత పెంచుతాయి.దేశాల మధ్య గల స్నేహ, సహకార సంబంధాలను దూరం చేస్తాయి. అమెరికా పెద్దన్న నాయకత్వ హోదాపై విశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. ట్రంప్ సుంకాల విధానాలు దౌత్య నిబంధనలను లెక్కచేయని వైఖరిని చూపిస్తాయి. భారత్, చైనా, యూరోపియన్ యూనియన్‌లపై సుంకాలు విధించడం లేదా బెదిరించడం ద్వారా ప్రపంచ వాణిజ్య యుద్ధ భయాలను రేకెత్తించారు. ఇతర దేశాలు అమెరికా మార్కెట్‌ను దోపిడీ చేస్తున్నాయని ఆయన అర్థం లేని ఆరోపణలు వర్తక, వాణిజ్యం పరస్పర ప్రయోజనాలను విస్మరిస్తుంది. మిత్ర దేశాలను శత్రువులుగా చిత్రీకరిస్తుంది. ఇది ఆర్థిక స్థిరత్వాన్ని భంగం చేస్తుంది, అమెరికా నమ్మకమైన భాగస్వామిగా ఉన్న ఖ్యాతిని దెబ్బతీస్తుంది. ట్రంప్ అమెరికా ఫస్ట్ విధానం అమెరికా యువతకు ఆకర్షణీయ నినాదంగా ఉన్నప్పటికీ, ఇతర దేశాలను అమెరికాకు దూరం చేస్తుంది. పర్యావరణం సమతుల్యత, భద్రత వంటి అంశాల్లో నిధులు రద్దు చేసి, సభ్యత్వం, సహకారాన్ని అందించని ఆయన నిర్ణయాలు ప్రపంచ దేశాలను ఇబ్బందిపెడుతున్నాయి.

అమెరికాను మళ్లీ గొప్పగా చేస్తానని ట్రంప్ చెప్పడం మంచిదే. గొప్ప ఆదర్శమే అందరూ ఆ లక్ష్యాన్ని గౌరవిస్తారు. అయితే అందుకు అనుసరించే పద్ధతులు కూడా ఆదర్శంగా ఉండాలి. అంతేగానీ విడ్డూరంగా ఉండకూడదు. ఆయన చర్యలు మిత్ర దేశాలను దూరం చేసుకొనే విధంగా ఉన్నాయి. ఆయన ప్రవర్తనతో అమెరికా కు శత్రువులను పెంచుతుంది. మిత్రదేశాలు మధ్య విభజన జరుగుతుంది. ట్రంప్ దౌత్యవైఫల్యాలు ఆయన ఆక్షేపణీయ మాటల నుండి వస్తున్నాయి. భారత్-పాకిస్తాన్ ద్వైపాక్షిక వివాదాల్లో అనవసర జోక్యం తగదు. ప్రపంచ నాయకత్వంపట్ల లోతైన అవగాహనను ఆయన పెంచుకోవాలి. కశ్మీర్ విషయంలో పూర్వచరిత్ర తెలియని ఆయన మాటలు అర్థం లేనివి.అమెరికా ఆర్థికశక్తి, ఆయుధ శక్తితోనే పెద్దరికం రాదు. ఆయన మాటలు అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు అనుగుణంగా లేవు. ఆయన బలప్రదర్శన, ఒత్తిళ్లు సమర్థనీయం కావు. ఆయన మాటలు దేశాల సార్వభౌమాధికారాన్ని అగౌరవపరిచాయి. సున్నితమైన భౌగోళిక సమస్యలను సంక్లిష్టం చేశాయి. ప్రపంచాన్ని శాసించే అధికారం కేవలం ధనం లేదా ఆయుధాలతో రాదు, పరస్పర గౌరవం, సహకారం, మర్యాద ద్వారా లభిస్తుంది.

# పాక్ రాజకీయాల్లో మరోసారి సంచలనం..

ఒకవైపు, జైలు శిక్ష అనుభవిస్తున్న పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ భారతదేశం పేరును ఉపయోగించి పాకిస్తాన్‌ను ఇరుకున పెట్టడానికి ప్రయత్నించారు. మరోవైపు, లండన్ నుండి అంతర్జాతీయ మద్దతు సేకరించమని ఆయన తన కుమారులను కోరారు. ఇమ్రాన్ ఖాన్ ఈ రెండు చర్యలు విజయవంతమైతే, షాబాజ్ ప్రభుత్వంతో పాటు అసిం మునీర్ ఇరుకునపడే అవకాశం ఉందని చెబుతున్నారు.%జైలు శిక్ష అనుభవిస్తున్న పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్, మరోసారి పాక్ రాజకీయాల్లో చక్రం తిప్పేందుకు సిద్ధమయ్యారు. ప్రధానమంత్రి షాబాజ్ షరీఫ్ తోపాటు ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌పై పెద్ద ఎత్తుగడ వేశారు. భారతదేశం పేరుతో ఇమ్రాన్ ఈ ట్రిక్ ప్లే చేశాడు. ఇమ్రాన్ ఖాన్ ఈ చర్య విజయవంతమైతే పాకిస్తాన్ రాజకీయాల్లో ఇది పెద్ద ఆట అవుతుందని చెబుతున్నారు రాజకీయ విశ్లేషకులు.పాకిస్తాన్ వార్తాపత్రిక ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్ ప్రకారం, ఇమ్రాన్ ఖాన్ అడియాలా జైలు నుండి ఒకేసారి రెండు సందేశాలను పంపారు. అతను మొదటి సందేశాన్ని ప్రస్తుతం లండన్‌లో ఉన్న తన ఇద్దరు కుమారులకు పంపాడు. రెండవ సందేశం ఇమ్రాన్ ప్రకటనలపై వార్తలు రాసే పాకిస్తాన్ జర్నలిస్టులకు పంపారు.

1. పాకిస్తాన్ ప్రభుత్వం కాల్పుల విరమణను సంబరాలు జరుపుకుంటోందని, కానీ ఉద్రిక్తతలో మానసిక యుద్ధం చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఇమ్రాన్ ఖాన్ ఆరోపించారు. యుద్ధ పరిస్థితిలో 60 శాతం యుద్ధం మానసికంగా జరుగుతుందని ఇమ్రాన్ ఖాన్ గుర్తు చేశారు. ఇందులో భారతదేశం ముందంజలో ఉందని మాజీ ప్రధాని అంటున్నారు. భారతదేశం మళ్ళీ దాడికి సిద్ధమవుతోంది. ఈ విషయం తెలిసినా, పాకిస్తాన్ పాలకులు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు బలంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఇమ్రాన్ పేర్కొన్నారు.2. ఇమ్రాన్ ఖాన్ తన రెండవ సందేశాన్ని లండన్‌కు పంపారు. ఇందులో, తన విడుదల కోసం తన ఇద్దరు కుమారులు తమ స్వరాన్ని పెంచాలని ఆయన కోరారు. ఇమ్రాన్ సందేశం అందిన తరువాత, లండన్‌లో కూర్చున్న అతని ఇద్దరు కుమారులు చురుగ్గా మారారు. ఇమ్రాన్ కుమారులు ఇద్దరూ ఇంటర్వ్యూలు ఇచ్చి, పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యం విషయంలో జోక్యం చేసుకోవాలని ప్రపంచ దేశాలను కోరారు.

ఇమ్రాన్ ఖాన్ జైలుకు వెళ్ళిన తర్వాత మొదటిసారిగా, అతని ఇద్దరు కుమారులు చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ఇమ్రాన్ కుమారులు ఇద్దరూ తమ తండ్రి కోసం సుదీర్ఘ పోరాటం చేస్తామని చెప్పారు. పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యం లేదని ఇమ్రాన్ కుమారులు ఇద్దరూ ఇంటర్వ్యూలో అన్నారు. తన తండ్రిని జైలు నుండి బయటకు తీసుకురావాలనుకుంటున్నానని, మేము అన్ని దేశాల నుండి సహాయం కోరుతున్నామన్నారు. ప్రపంచం నుండి పాకిస్తాన్ ముసుగును తొలగించడానికి మేము



కృషి చేస్తామన్నారు.రాబోయే కాలంలో, ఇమ్రాన్ కుమారులు ఒక ప్రచారాన్ని నిర్వహిస్తారని,తన మద్దతుదారులను సోషల్ మీడియాలో కనెక్ట్ చేస్తారని, తద్వారా ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు తలెత్తుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. జైలులో ఉన్నప్పటికీ, ఇమ్రాన్ మద్దతుదారుల సంఖ్యలో ఏమాత్రం తగ్గుదల లేదు. ఖైబర్, సింధ్, గిల్గిట్ వంటి ప్రాంతాలలో ఇమ్రాన్ పార్టీ చాలా ప్రభావవంతంగా పని చేస్తోంది. పాక్‌పై భారత్ దాడి తర్వాత వీధుల్లోకి వచ్చిన నిరసన ర్యాలీలు సైతం నిర్వహించారు.

# కామెడీ సీన్‌గా మారిన పాక్ ప్రధాని టూర్..

# మరోసారి ప్రపంచం ముందు పాకిస్థాన్





పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నంత మాత్రాన నక్క పులి అయిపోతుందా..? నక్క ఎన్ని జిత్తులమారి వేషాలేసినా.. పులి పంజాను తట్టుకోగలుగుతుందా..? ప్రపంచం తలకిందులైనా జరగనీ పనులివి. ఇప్పుడు పాకిస్థాన్ ఇదే పనిచేస్తోంది. దుర్భేద్యమైన ఆయుధ సంపత్తి ఉన్న భారత్‌ను చూసి.. సైన్యానికి కనీసం బూట్లు కొనివ్వలేని పాక్ వాతలు పెట్టుకోవడం హాస్యాస్పదంగా మారింది.%పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నంత మాత్రాన నక్క పులి అయిపోతుందా..? నక్క ఎన్ని జిత్తులమారి వేషాలేసినా.. పులి పంజాను తట్టుకోగలుగుతుందా..? ప్రపంచం తలకిందులైనా జరగనీ పనులివి. ఇప్పుడు పాకిస్థాన్ ఇదే పనిచేస్తోంది. దుర్భేద్యమైన ఆయుధ సంపత్తి ఉన్న భారత్‌ను చూసి.. సైన్యానికి కనీసం బూట్లు కొనివ్వలేని పాక్ వాతలు పెట్టుకోవడం హాస్యాస్పదంగా మారింది. భారత్ ప్రధానిని.. పాక్ ప్రధాని కాపీ కొట్టిన విధానం కామెడీగా తాయారైంది. పాక్ పైరసీ వ్యవహారం మరోమారు ప్రపంచదేశాలకు తెలిసిపోయింది..!ప్రపంచదేశాలు సైతం భారత్‌ను టచ్ చేయాలంటే వణికిపోయేలా మోదీ చూట్టూ అలంకరణలా మిగ్-29 యుద్ధవిమానాలతో పాటు శత్రువుల మిస్సైళ్లను క్షణాల్లోనే గాల్లో ధ్వంసం చేసే %ఎా%-400. ఇక మోదీ ఆరేంజ్ సీన్లు, స్పీచ్‌లు చూసి నిద్రపట్టని పాకిస్తాన్ ప్రధానమంత్రి.. పైరసీ కాపీలా మారిపోయారు. మోదీ సైనికులను కలిసి ఉత్సాహాన్ని నింపినట్లే.. ఈయన కూడా పాక్ సైన్యాన్ని కలిశారు. అదంపూర్‌లో మోదీ ఏం చేశారో.. షహబాజ్ షరీఫ్ అదే రిపీట్ చేయబోయి కాపీ మాస్టర్‌లా తయారయ్యారు.ఎయిర్‌బేస్‌లో మోదీ ల్యాండైతే%ఔ% షరీఫ్ మాత్రం చూట్టూ ఎడారిలా ఉన్న ప్రాంతంలో హడావుడి చేశారు. ఓవైపు మిగ్-29, మరోవైపు %ఎా%-400తో మోదీ కనిపిస్తే.. పాక్ ప్రధాని మాత్రం కూలిపోయిన శకలాలు, పిల్లల ఎగ్జిబిషన్‌కి పెట్టిన డమ్మీ ఆయుధాల్లాంటి వాటితో ఓవరాక్షన్ చేశారు. మోదీ సైనికుల్లో ఒకడిలా కలిపోయిన షేక్ హ్యాండిస్తే, షరీష్ సైతం ఈ సీన్‌ని కూడా కాపీ కొట్టి కామెడీ పండించారు. సెల్యూట్ సైనికా%ఔ% మీ సేవలను దేశం ఎన్నటికీ మరవదికా.. అంటూ మోదీ అదిరిపోయే స్పీచ్ ఇచ్చారు. వందేమాతరం, వందేమాతరం అంటూ సైనికుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఇక్కడ షరీఫ్ సైతం ఏదో మాట్లాడుతూ%ఔ% పాక్ సైన్యంతో నినాదాలు చేయించడం హాస్యాస్పదంగా మారింది.మొత్తంగా.. పైన చెప్పుకున్నట్లు పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లుగా తయారైంది పాక్ ప్రధాని పరిస్థితి. భారత్ జోలికొస్తే ఊచకోతే.. ఇక బోర్డర్‌లో ఉన్న సామాన్యుడిని సైతం టచ్ చేయలేరంటూ ప్రపంచదేశాలకు తెలిసేలా మోదీ వ్యహరిస్తే.. సిల్లీగా ఆయనను కాపీ కొట్టి అట్టర్ ఫ్లాఫ్ అయ్యారు పాక్ ప్రధాని. మోదీ టూర్‌లో దేశభక్తి ఉట్టిపడితే.. షరీఫ్ పర్యటనలో మాత్రం ఏం లేకపోయినా హడావుడి చేసినట్లుగా కనిపించింది. టచ్ చేసి చూడు అనేలా మోదీ బ్యాక్‌గ్రౌండ్‌లో మిస్సైల్స్ ఉంటే.. పాక్ ప్రధాని ఆకులు చుట్టిన ఫిరంగి ముందు హల్‌చల్ చేయడం కామెడీగా తయారైంది

# టర్కీ లేకపోతే ఇండియా.. బ్రిటిష్ వారికి బానిస అయ్యేది కాదు..! పచ్చి నిజాలు..

టర్కీ లేకపోతే ఇండియా.. బ్రిటిష్ వారికి బానిస అయ్యేది కాదు..! పచ్చి నిజాలు..

1453లో కాన్స్టాంటినోపుల్ పతనం తో ఒట్టోమన్ సామ్రాజ్యం ఏర్పడింది. ఇది యూరోప్, ఆసియా మధ్య వాణిజ్య మార్గాలను మూసివేసింది. దీంతో యూరోపియన్ దేశాలు కొత్త వాణిజ్య మార్గాల కోసం గాలించాయి. కొలంబస్ అమెరికాను కనుగొనడానికి ఇదే కారణం. ఈ సంఘటన భారతదేశంపై బ్రిటిష్ వారి ఆధిపత్యానికి దారితీసింది. తుర్కియే చరిత్ర ప్రపంచ ఆర్థిక, రాజకీయాలను ప్రభావితం చేసింది.%టర్కీ(తుర్కియే).. ఇండియాలో వ్యతిరేకత మూటగట్టుకున్న దేశం. భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతల సమయంలో తుర్కియే పాకిస్తాన్‌కు మద్దతు ఇవ్వడం, పాకిస్తాన్‌కు ఆయుధాలను సరఫరా చేయడమే దీనికి కారణం. ఆ విషయం పక్కనపెడితే.. అసలు టర్కీ లేకుంటే బ్రిటిష్ వారు భారతదేశాన్ని ఆక్రమించి ఉండేవారు కాదని మీకు తెలుసా? ఈ ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, రాజకీయాలను మార్చడంలో టర్కీ ప్రధాన పాత్ర పోషించింది. టర్కీ ప్రపంచాన్ని మార్చిన ఈ కథ దాదాపు 600 సంవత్సరాల నాటిది. 1453 సంవత్సరంలో నేటి ఇస్తాంబుల్(టర్కీ రాజధాని) ఒట్టోమన్ సామ్రాజ్యం ఆధీనంలోకి వచ్చింది. అంతకు ముందు ఆసియా, యూరప్ ఖండాల మధ్య వ్యాపించిన ఈ నగరాన్ని కాన్స్టాంటినోపుల్ అని పిలిచేవారు. దీనిని రోమన్ సామ్రాజ్యం 1500 సంవత్సరాలు పరిపాలించింది. అధికార మార్పుతో మొత్తం ప్రపంచం ఆర్థిక, రాజకీయ ధోరణి మారిపోయింది.కాన్స్టాంటినోపుల్ సింహాసనంపై కూర్చున్న కొత్త సామ్రాజ్యం చేసిన మొదటి పని యూరప్, ఆసియా మధ్య వాణిజ్యం జరిగే భూ మార్గాన్ని మూసివేయడం. ఆ సమయంలో ఐరోపాలో భారతీయ సుగంధ ద్రవ్యాలు, ముఖ్యంగా నల్ల మిరియాలు, వస్త్రాలు, ముఖ్యంగా మస్లిన్ (ఢాకా మస్లిన్) కు చాలా డిమాండ్ ఉండేది. వీటిని అక్కడ విలాస వస్తువులుగా అమ్మేవారు. కాన్స్టాంటినోపుల్‌కు వెళ్లే మార్గం మూసివేయడంతో ఈ వస్తువుల వ్యాపారం ఆగిపోయింది. అదే సమయంలో చైనా సిల్క్ రూట్ ద్వారా వాణిజ్యం కూడా ప్రభావితమైంది. ఈ ఒక్క సంఘటన తర్వాత యూరప్‌లో కొత్త వాణిజ్య మార్గాలను కనుగొనే పోటీ మొదలైంది. స్పెయిన్, ఫ్రాన్స్, బ్రిటన్, పోర్చుగల్ వంటి దేశాల నుండి చాలా మంది నావికులు తమ నౌకాదళాలతో భారతదేశానికి చేరుకోవడానికి సముద్ర మార్గాలను అన్వేషించడం ప్రారంభించారు. క్రిస్టోఫర్ కొలంబస్ కూడా భారతదేశానికి మార్గం వెతుక్కుంటూ బయలుదేరి అనుకోకుండా అమెరికా చేరుకున్నాడు. 1492 లో అమెరికా ఈ విధంగా కనుగొనబడింది. అయితే వాస్కో డి గామా పోర్చుగల్ నుండి వచ్చి ఆఫ్రికా తీరం వెంబడి సముద్రం ద్వారా ప్రయాణించి 'కేప్ ఆఫ్ గుడ్ హోప్' దాటి భారతదేశంలోని కాలికట్ చేరుకున్నాడు.వాస్కో డి గామా కనుగొన్న మార్గం చాలా సురక్షితమైనది. దీని తరువాత దాదాపు 100 సంవత్సరాల పాటు పోర్చుగీస్, డచ్ వారు భారతదేశం నుండి యూరప్‌కు బట్టలు, సుగంధ ద్రవ్యాలను వ్యాపారం చేశారు. ఈ వ్యాపారం ద్వారా అతను చాలా డబ్బు సంపాదించారు. భారతదేశంపై కూడా బంగారు వర్షం కురిసింది. నల్ల మిరియాలు, మస్లిన్ వంటి వస్తువులకు ఐరోపాలో డిమాండ్ పెరుగుతూనే ఉంది, అయితే భారతదేశం నుండి ఈ వస్తువులను తీసుకురావడంలో పోర్చుగీసు వారికి గుత్తాధిపత్యం ఉంది. ఆ సమయంలో బంగారం, వెండి నాణేలు కరెన్సీగా చెలామణిలో ఉండేవి. భారతీయులు మిరియాలు, మస్లిన్ వంటి దుస్తులకు బదులుగా యూరప్ నుండి చాలా బంగారాన్ని పొందారు. ఈ విధంగా భారతదేశంలో బంగారు నిల్వలు భారీగా పెరిగాయి.దాదాపు 100 సంవత్సరాల తరువాత 1600వ సంవత్సరంలో బ్రిటిష్ వారు భారత్‌కు వచ్చారు. ఆ తరువాత ఫ్రెంచ్, డానిష్ ప్రజలు కూడా ఈ వ్యాపారం నుండి లాభాలు సంపాదించడానికి భారతదేశానికి వచ్చారు. భారతదేశ వాణిజ్యాన్ని స్వాధీనం చేసుకోవడానికి ఈ దేశాలన్నింటి మధ్య అనేక యుద్ధాలు కూడా జరిగాయి. బ్రిటిష్ వారు తమ తుపాకుల సహాయంతో చాలా చోట్ల గెలిచారు. ఈ చరిత్రలో ప్రధాన ఘట్టం 1757 నాటి 'ప్లాసీ యుద్ధం'. బెంగాల్ గడ్డపై జరిగిన ఈ యుద్ధం బ్రిటిష్ వారికి భారతదేశంలో తమ పట్టును స్థాపించుకునే అవకాశాన్ని కల్పించింది. ఆ తర్వాత కొన్ని సంవత్సరాలకు, 1764లో జరిగిన బక్సర్ యుద్ధం భారతదేశ చరిత్రను మార్చివేసింది, క్రమంగా దేశం బ్రిటిష్ వారికి బానిసగా మారింది.

# భారత్ జరిపిన దాడుల్లో అణ్వాయుధాలు ధ్వంసం అయ్యాయా..? రేడియోషన్ లీక్

%కిరానా హిల్స్.. రెండేళ్లుగా భారత రాడార్లో ఉన్న ప్రాంతం ఇది. పాకిస్తాన్‌లోని హయ్యెస్ట్ సెక్యూర్డ్ ఏరియా అయిన ఈ కొండల్లో అణ్వాయుధాలున్నాయా? ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా భారత్ జరిపిన దాడుల తర్వాత అక్కడి అణ్వాయుధాలు ధ్వంసం అయ్యాయా? అమెరికా దీనిపై ఏమంటోంది? తెలుసుకుందాం.కిరానా హిల్స్‌లో అణు సంబంధిత సామాగ్రి ఉందని చెప్పినందుకు ధన్యవాదాలు, మాకైతే దాని గురించి తెలియదు. అక్కడ ఏముందో దానిపై మేం దాడి చేయలేదు. చాలా చమత్కారంగా సమాధానం చెప్పిన మన ఎయిర్ మార్షల్ అవధేష్ కుమార్ అంతరార్థం మాత్రం చాలా మంది పసిగట్టారు. తాము తల్చుకుంటే పాకిస్తాన్‌లో ఎక్కడైనా దాడులు చేయగలమని చెప్పకనే చెప్పారు అవధేష్ కుమార్ భారతి.కిరానా హిల్స్%ొ% పాకిస్తాన్‌కు అది 'ఏరియా 51' లాంటిది. ప్రజలు ఎవవరిని అక్కడకు అనుమతించరు. హై సెక్యూర్డ్ జోన్‌లో ఉండే ప్రాంతం. అక్కడ ఏమున్నాయో ఆ దేశస్థులకే తెలియదు. సర్గోదా ఎయిర్ బేస్‌కు చాలా దగ్గరిలో ఉన్న ఈ కిరానా హిల్స్‌లో పాకిస్తాన్ అణ్వాయుధాలు ఉన్నట్లు చాలా రోజుల నుంచి ఉన్న టాక్. అయితే ఈ కిరానా హిల్స్‌పై భారత్ దాడి చేసింది అనేది సెన్సేషనల్ న్యూస్. భారత %ఐ+ూా% ఎయిర్ మార్షనల్ అవధేష్ కుమార్ భారతి మాటల్లోనే తెలుస్తోంది. అక్కడ అణ్వాయుధాలున్నాయా? చెప్పినందుకు థ్యాంక్స్ అనడంతో ఆ హాల్‌లో కూర్చున్నవారంతా ఒక్కసారిగా నవ్వారు. అంటే కిరానా హిల్స్‌లో ఏముందో ఆయనకు కూడా తెలుసు. కాకపోతే అలాంటి విషయాలు బయటకు చెప్పరు.ఇప్పుడు ఈ కిరానా హిల్స్ నుంచి రేడియో ధార్మిక ఉద్గారాలు వెలువడుతున్నాయన్నది మరో బిగ్ న్యూస్. న్యూక్లియర్ రేడియోషన్ లీక్ అవడం అనేది ప్రపంచ దేశాలనే కలవరం పెడుతోంది. అమెరికా ప్రభుత్వం కూడా దీనిపై స్పందించింది. ఆపరేషన్ సింధూర్ లో భాగంగా జరిగిన దాడిలో కిరానా హిల్స్‌లో నిల్వ ఉంచిన అణ్వాయుధాల నుంచి ఈ ధార్మికత వెలువడుతుందని అంతా భావిస్తున్నారు. అమెరికా కూడా దీనిపై దర్యాప్తు చేయడానికి ఓ స్పెషలిస్ట్ టీమ్‌ను పాకిస్తాన్‌కు పంపినట్లు తెలుస్తోంది. అమెరికా ప్రభుత్వ అధికార ప్రతినిధి దీనిపై స్పందించడానికి ఇష్టపడలేదు. అయితే ఆయన కూడా పరోక్షంగా న్యూక్లియర్ లీకేజీ జరుగుతున్నట్లు ఒప్పుకున్నారు. సర్గోదా, నూర్ ఖాన్ ఎయిర్ బేస్‌లపై దాడి చేసినట్లు భారత్ ప్రకటించింది. అదే సమయంలో సర్గోదా ఎయిర్‌బేస్‌కు దగ్గరగా ఉన్న కిరానా హిల్స్‌పైనా బాంబు దాడులు చేసి పాక్‌ను హెచ్చరించింది భారత్.

సర్గోదా, నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌లతోపాటు.. పాకిస్తాన్ రాడార్, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు ఉన్న రఫీఖీ, మురిద్కే, చక్లాలా, రహీం యార్ ఖాన్, సక్కర్, చునియాన్, పస్రూర్, సియాల్‌కోట్‌లపై దాడులు చేసి వారి విపణులను నాశనం చేసింది భారత్. అయితే 2023లో వెలువడిన ఓ కథనం ప్రకారం కిరానా హిల్స్‌లో భారీగా ఆయుధాలు,



ట్రాన్స్‌పోర్టర్ ఎరెక్టర్ లాంచర్, గ్యారేజీలు, పది అండర్‌గ్రౌండ్ స్టోరేజీ ఫెసిలిటీలు ఉన్నట్లు బయటకు వచ్చింది. అప్పటి నుంచి ఈ కిరానా హిల్స్‌పై ఓ కన్నేసి ఉంచింది భారత్. ఇప్పుడు టైమ్ దొరకగానే దానిపై బాంబు దాడులు చేసి.. మీ దేశంలో ఏ మూలనైనా దాడులు చేయగలం, అవసరం అయితే వారి న్యూక్లియర్ బాంబులు అక్కడే పేల్చేయగలమంటూ సందేశాన్ని పంపింది.

# పాకిస్తాన్ నుంచి చేజారుతున్న బెలూచిస్తాన్.. స్వతంత్ర దేశంగా అవతరించబోతుందా..?

పాకిస్తాన్ నుంచి చేజారుతున్న బెలూచిస్తాన్.. స్వతంత్ర దేశంగా అవతరించబోతుందా..? ముందు భారత్.. వెనుక బలూచ్. పాకిస్తాన్‌కు రెండువైపులా వాయింపుడు షురూ అయింది. బలూచ్ ముందు పాక్ తూచ్ అవుతోంది. %దీూా% ఫైటర్స్.. మొన్న పాక్ ఆర్మీ జవాన్ల దుస్తులు విప్పేశారు. ఇప్పుడు మరింత ఉధృతంగా దాడులు చేస్తున్నారు. పాక్ ఆర్మీని తరిమికొడుతున్నారు. బలూచిస్తాన్‌లో విజయకేతనం ఎగురవేస్తున్నారు.ముందు భారత్.. వెనుక బలూచ్. పాకిస్తాన్‌కు రెండువైపులా వాయింపుడు షురూ అయింది. బలూచ్ ముందు పాక్ తూచ్ అవుతోంది. %దీూా% ఫైటర్స్.. మొన్న పాక్ ఆర్మీ జవాన్ల దుస్తులు విప్పేశారు. ఇప్పుడు మరింత ఉధృతంగా దాడులు చేస్తున్నారు. పాక్ ఆర్మీని తరిమికొడుతున్నారు. బలూచిస్తాన్‌లో విజయకేతనం ఎగురవేస్తున్నారు.

పాక్‌కు బలూచ్ ఆర్మీ మరింత తలనొప్పులు తెస్తోంది. పాకిస్తాన్ చేతుల్లో నుంచి బలూచిస్తాన్ జారిపోతోంది. %దీూా% వరుస దాడులతో పాక్ ఆర్మీ బెంబేలెత్తిపోతోంది. గత కొన్ని రోజులుగా బలూచిస్తాన్‌లో నాన్‌స్టాప్ వార్ జరుగుతోంది. పాక్ సైన్యాన్ని బలూచ్ లిబరేషన్ ఆర్మీ తరుముతోంది. బలూచిస్తాన్‌లో పలు చోట్ల పాక్ ఆర్మీపై %దీూా% దాడులు చేస్తోంది. పాక్ పోలీస్ స్టేషన్లను స్వాధీనం చేసుకుని, హైవేలను నిర్బంధించింది. పాకిస్తాన్ పోలీసులను ఖైదు చేసింది. పాక్ ఆర్మీ ఇన్‌ఫార్మర్లను %దీూా% ఫైటర్లు అదుపులోకి తీసుకుంటున్నారు. పాక్ బలగాలపై ఎక్కడికక్కడ దాడులు చేస్తున్నారు. బాంబులతో పాక్ ఆర్మీ వాహనాలను పేల్చివేస్తున్నారు.కోటిన్నర జనాభా ఉన్న బెలూచిస్తాన్.. పాకిస్తాన్‌లోని అతిపెద్ద ప్రాంతం. బొగ్గు. బంగారం లాంటి ఖరీదైన ఖనిజ నిక్షేపాలతో పాటు సహజవాయు నిల్వలు అపారంగా ఉన్నా.. తమకు ప్రయోజనాలు దక్కడం లేదనేది స్థానికుల వాదన. పైగా.. పాకిస్తాన్ ప్రభుత్వం తమపై రాజకీయంగా కక్ష తీర్చుకుంటోందన్న ఆవేదన. వీళ్ల కడుపుమంట నుంచి పుట్టిందే బలూచ్ లిబరేషన్ ఆర్మీ.. బీఎల్ఏ. పాకిస్తాన్ నుంచి విడదీసి బలూచిస్తాన్‌ను స్వతంత్ర దేశంగా ప్రకటించాలన్న డిమాండ్‌తో పాతికేళ్ల కింద ఏర్పాటైన వేర్పాటువాద సంస్థ. పాకిస్తాన్-ఇరాన్ మధ్య విభజించిన ఇరానియన్ జాతి సమూహం. బలూచ్-నివాస ప్రావిన్సులు కేంద్ర ప్రభుత్వాలకు నిరంతరం ఇబ్బందులకు కారణమవుతున్నాయి. సాయుధ స్వాతంత్ర్య ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.

పుట్టింది ఆఫ్ఘన్ నగరం కాందహార్‌లో.. నలుగురితో మొదలై ఇప్పుడు 600 మంది సాయుధులతో మిలిటెంట్ ఆర్గనైజేషన్‌గా ఎదిగింది. మొదట్లో ఆఫ్ఘన్ నుంచే ఎటాకింగ్ షురూచేసేది. తర్వాత పాకిస్తాన్ లోపలికి జొరబడి బెలూచ్ నడిగడ్డ మీద నుంచే సవాల్ విసురుతోంది. ఇప్పుడు పాకిస్తాన్ మిలిటరీకి సమఉజ్జీగా మారి.. ఆ దేశ పాలకుల కంట్లో నలుసుగా మారింది. పాకిస్తాన్ ఎదుర్కొంటున్న అంతర్గత సమస్యల్లో అత్యంత కీలకమైంది బెలూచ్ తిరుగుబాటు బెడద. "పాకిస్తాన్ ఒక వికృతమైన భావజాలమున్న న్యూక్లియర్ కంట్రీ.. ఐసిస్ లాంటి గ్లోబల్ టెర్రరిస్ట్ నెట్‌వర్క్‌కు పాలు పోసి పెంచుతోంది.. ఈ మొత్తం ప్రోగ్రామ్ ఐఎస్ఐ కనుసన్నల్లోనే డిజైనౌతోంది.. మేమైతే సైలెంట్‌గా చూస్తూ కూర్చునేవాళ్లం కాదు%ొ% 51 చోట్ల 71 సార్లు దాడులు చేశాం.. ఇప్పుడే సినిమా ఐపోలేదు.." అని పాకిస్తాన్ ఒరిజినల్ షేప్‌ను ప్రపంచానికి చాటి చెబుతోంది బెలూచ్ లిబరేషన్ ఆర్మీ.అది 1540 సంవత్సరం, భారతదేశపు మొట్టమొదటి మొఘల్ పాలకుడు బాబర్ కుమారుడు హుమాయున్, బీహార్‌కు చెందిన షేర్ షా సూరి చేతిలో ఓడిపోయాడు. హుమాయున్ భారతదేశం నుండి పారిపోయాడు. అతను పర్షియాలో అంటే ఇరాన్‌లో ఆశ్రయం పొందాడు. షేర్ షా సూరి 1545లో మరణించాడు. అవకాశాన్ని గ్రహించి, హుమాయున్ భారతదేశానికి తిరిగి రావాలని ప్రణాళిక వేయడం ప్రారంభించాడు. అప్పుడు బలూచిస్తాన్ గిరిజన నాయకులు ఈ ప్రణాళికలో అతనికి సహాయం చేశారు. బలూచ్‌ల మద్దతుతో, హుమాయున్ 1555లో ఢిల్లీపై తిరిగి నియంత్రణ సాధించాడు.

1659 సంవత్సరం. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ఢిల్లీ పాలకుడు అయ్యాడు. అతని అధికారం పశ్చిమాన ఇరానియన్ సరిహద్దు వరకు విస్తరించింది. కానీ దక్షిణాన అతను నిరంతరం మరాఠాల నుండి సవాళ్లను ఎదుర్కోవలసి వచ్చింది. మరోవైపు బలూచి అధిపతులు మొఘల్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. బలూచి నాయకుడు



మీర్ అహ్మద్ 1666లో ఔరంగజేబు నుండి బలూచిస్తాన్‌లోని రెండు ప్రాంతాలు %-% కలాట్, క్వెట్టాను స్వాధీనం చేసుకున్నాడు. నేడు బలూచిస్తాన్ ఉన్న ప్రదేశం చరిత్ర దాదాపు 9 వేల సంవత్సరాల నాటిది. ఆ సమయంలో ఇక్కడ మెహర్‌గఢ్ ఉండేది. ఇది సింధు లోయ నాగరికతలో ఒక ప్రధాన నగరం. దాదాపు 3 వేల సంవత్సరాల క్రితం సింధు లోయ నాగరికత ముగిసినప్పుడు, ఇక్కడి ప్రజలు సింధ్, పంజాబ్ ప్రాంతాలలో స్థిరపడ్డారు. దీని తరువాత ఈ నగరం వేద నాగరికత ప్రభావానికి లోనైంది.

ఇక్కడ హిందువుల ప్రధాన శక్తి పీఠాలలో ఒకటి హింగ్లాజ్ మాతా ఆలయం, దీనిని పాకిస్తాన్‌లో నాని కా హజ్ అని కూడా పిలుస్తారు. కాలక్రమేణా ఈ నగరం బౌద్ధమతానికి ప్రధాన కేంద్రంగా కూడా మారింది. ఏడవ శతాబ్దంలో అరబ్ ఆక్రమణదారులు ఈ ప్రాంతంపై దాడి చేసినప్పుడు, ఇక్కడ ఇస్లాం ప్రభావం పెరిగింది. బలూచిస్తాన్ పాకిస్తాన్‌లో అతిపెద్ద రాష్ట్రం, దాని భూభాగంలో 44 శాతం ఆక్రమించింది. జర్మనీ పరిమాణంలో ఉన్నప్పటికీ, దాని జనాభా కేవలం 15 మిలియన్లు, ఇది జర్మనీ కంటే 70 మిలియన్లు తక్కువ. బలూచిస్తాన్ చమురు, బంగారం, రాగి మరియు ఇతర గనులతో సమృద్ధిగా ఉంది. ఈ వనరులను ఉపయోగించడం ద్వారా పాకిస్తాన్ తన అవసరాలను తీర్చుకుంటుంది. అయినప్పటికీ, ఈ ప్రాంతం అత్యంత వెనుకబడింది. బలూచిస్తాన్‌లో పాకిస్తాన్‌పై ద్వేషం పెరగడానికి ఇదే కారణం. పాకిస్తాన్ ఆక్రమణ తర్వాత బలూచిస్తాన్‌లో ఐదు ప్రధాన తిరుగుబాట్లు జరిగాయి. ఇటీవలి తిరుగుబాటు 2005లో ప్రారంభమై నేటికీ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే భారత్ సహా మిగతా దేశాల మద్దతును కూడదీసుకుని.. పాకిస్తాన్ పాలకుల్ని కార్నర్ చేయాలన్నది బీఎల్ఏ స్కెచ్చులా కనిపిస్తోంది. ఈ పాచిక కనుక పారితే.. ఆసియా ఖండంలో కొత్త దేశంగా బెలూచిస్తాన్ జెండా ఎగరడం ఖాయం. ఇది మాత్రం పక్కా..!